అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 29-2-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 59 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



జార్ఖండ్‌లో ఘోర రైలు ప్రమాదం

● 12మంది మృతి.. ● రైల్వేట్రాక్ దాటుతున్న వ్యక్తులను ఢీకొనడంతో... 13లో

నేడే డీఎస్సీ నోటిఫికేషన్

ఉపాధ్యాయ పోస్టులు 11,062

● పాత డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు ● అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు : పాఠశాల విద్యాశాఖ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దయ్యింది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గురువారం కొత్తగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. 1,77,502 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ దరఖాస్తులను కొత్త నోటిఫికేషన్‌లో పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. వారు మళ్లీ దరఖాస్తు చేయొద్దని కోరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో డీఎస్సీ నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుంది. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం 5,089 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీని నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో ఉపాధ్యాయ పోస్టులను పెంచాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. దీంతో గత నోటిఫికేషన్‌లో ఉన్న 5,089 ఉపాధ్యాయ పోస్టులకు అదనంగా 5,973 పోస్టులను కలిపి 11,062 పోస్టులను ...13లో





ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణ

నివేదిక వచ్చాక సీబీఐ, లేదా మరో సంస్థతో దర్యాప్తు

● రీజినల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధి విస్తరణ ● లే అవుట్లలోని ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు

● హుస్సేన్ సాగర్ చుట్టూ దుబాయ్ మోడల్ టూరిజం స్పాట్లు : హెచ్ఎండీఏ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండి పడేలా తక్కువ రేటుకు టెండర్లు కట్టబెట్టిన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస ధర నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారంటూ అధికారులను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి ప్రమేయముంది? ఏయే సంస్థలున్నాయి? అనే విషయాలపై దర్యాప్తు జరపాలని ఆదేశించారు. టెండర్లలో జరిగిన అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశిస్తూ హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలీకి ఆ బాధ్యతలు అప్పగించారు. టెడర్లలో ఫైళ్లు ఏవైనా మిస్సయినట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. టెండర్ల కేటాయింపుపై పూర్తి నివేదిక అందిన తర్వాత కేబినేట్లో చర్చించి సీబీఐ లేదా అదే స్థాయి మరో దర్యాప్తు సంస్థకు విచారణ బాధ్యతలు అప్పగిస్తామని సీఎం చెప్పారు. టెండర్లకు ముందు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రతి నెలా గరిష్ఠంగా ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం వచ్చేదని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. 30 ఏండ్ల లీజు గడువులో రూ.18 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ.7,380 కోట్లకు ఐఆర్‌బీ కంపెనీకి ఎలా అప్పగించారంటూ ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెచ్ఎండీఏ అనుసరించిన టెండర్ విధానంతోనే ప్రభుత్వం రూ.15 వేల కోట్లకుపైగా నష్టపోయిందని సమావేశంలో ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ చేయిస్తేనే, నిజాలు బయటకు వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. టెండర్ దక్కించుకున్న కంపెనీ ప్రభుత్వంతో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్‌ను చూపించి 49 శాతం వాటాను విదేశీ కంపెనీలకు అప్పగించిందనీ, ...3 లో..

దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా మైనార్టీలు

● మోడీ హయాంలో భయానక పరిస్థితులు

● పాలకులే ఘర్షణలకు కారణమవుతున్నారు

● మణిపూర్, గుజరాత్ అల్లర్లే సాక్ష్యం

● కేసీఆర్‌కు ఓటేస్తే...మోడీకే ప్రయోజనం

● కేంద్రంలో లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించండి : క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 3లో

2029లో జమిలి ఎన్నికలు..!

లా కమిషన్ ప్యానెల్ ప్రతిపాదన.. ● శాసన సభల నిబంధనలు మూడు దశల్లో మార్పు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


రాజ్యాంగంలో 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే అంశంపై కొత్త అధ్యాయాన్ని జోడించి, 2029 నాటికి దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని లా కమిషన్ సిఫారసు చేసే ...13లో

ఐదుగురు ఐఏఎస్‌ల బదిలీ

● 8 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీల పర్వం కొనసాగుతూనే ఉంది. బుధవారం మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మెదక్‌కు బదిలీ చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా ఉన్న బీహెచ్ సహదేవ్‌రావును జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా, నల్గొండ అదనపు కలెక్టర్ హేమంత కేశవ పాటిల్‌ను హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న రాజర్షిషాను ఆదిలాబాద్ కలెక్టర్‌గా,స్నేహ శబరీశ్‌ను కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా నియమించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాల మేరకే ఈ బదిలీలు జరిగినట్టు సమాచారం.



ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

● మొదటిరోజు 4,88,113 మంది హాజరు ● 19,641 మంది గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు 5,07,754 మంది దరఖాస్తు చేయగా, 4,88,113 (96.14 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 19,641 (3.86 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. కరీంనగర్‌లో ఒకరు, నిజామాబాద్‌లో ఒకరు, జనగామలో ఒకరు చొప్పున ముగ్గురు విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని పేర్కొన్నారు. సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు సెట్ ఏ ప్రశ్నాపత్రాన్ని ...13లో





రోడ్డున పడిన నేతన్న

ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వస్త్ర పరిశ్రమ సంక్షోభం

● 70శాతానికి పైగా మరమగ్గాలు ఆగిపోయాయి

● సీఎంను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరతాం : నేతన్నల మహాధర్నాలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ - సిరిసిల్ల

గత ప్రభుత్వ నిర్వాకం.. ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిందని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యను పరిష్కరించాలని కోరతామని చెప్పారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన నేతన్నల మహాధర్నాలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎంపీగా పనిచేస్తున్న బండి సంజయ్ దేవుడి పేరిట రాజకీయాలు తప్ప.. ఏ ఒక్కరోజు నేత కార్మికుల సమస్యలపై మాట్లాడలేదని విమర్శించారు. నేత కార్మికులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బండికి తగిన బుద్ధి చెబుతారన్నారు. మత రాజకీయాలు చేస్తూ దేవుడి పేరిట మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీకి ఈసారి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్టు ప్రచారం చేసుకుందే తప్ప కనీసం బతుకమ్మ చీరల బకాయిలు కూడా చెల్లించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్‌ను గెలిపిస్తే.. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో నేత కార్మికుల సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం నేతన్నల పట్ల ఆయనకు ఉన్న శ్రద్ధ కనిపిస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలు ఇవ్వకపోవడమే కాకుండా కార్మికులకు వచ్చే నూలు రాయితీ రూ.18కోట్లు కూడా మంజూరు చేయలేదని చెప్పారు. ఇప్పటికే బతుకమ్మ చీరలకు సంబంధించిన ఆర్డర్ ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ఇవ్వకపోవడంతో ...13లో

శాంతిభద్రతలపై కేంద్రం పెత్తనమేంది?

వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్‌పై కేసులెత్తేయాలి

● ఎన్ఐఏ జోక్యాన్ని తెలంగాణ సర్కార్ అడ్డుకోవాలి

● అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలి : రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీనియర్ జర్నలిస్టు, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్‌పై ఎన్ఐఏ పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల అంశం రాష్ట్రాల పరిధిలోనిదనీ, దానిపై కేంద్ర ప్రభుత్వ పెత్తనమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్ఐఏ జోక్యాన్ని అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ...13లో

అఖిలేశ్ యాదవ్‌కి సీబీఐ సమన్లు

లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలపై కేంద్రం దాడులు



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ సమీపిస్తున్న తరుణంలో..ప్రతిపక్షాలపై కేంద్రం దాడులకు దిగుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎనిమిది సార్లు సమన్లు జారీ చేసింది. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ని కూడా అవినీతి ఆరోపణలపై అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అక్రమ మైనింగ్ కేసులో సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) బుధవారం సమన్లు జారీ చేసింది. సాక్షిగా విచారణకు హాజరుకావాలని సమన్లలో పేర్కొంది. గురువారం దర్యాప్తు సంస్థ ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. అఖిలేశ్ యాదవ్ 2012 నుంచి జూన్, 2013 మధ్య మైనింగ్ శాఖను నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఏడు జిల్లాలు, షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్‌పూర్, హమీర్‌పూర్ , సిద్ధార్థనగర్ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012 నుంచి 2016 మధ్య కాలంలో నిబంధనలను పాటించకుండా ప్రభుత్వ అధికారులు కొన్ని అక్రమ మైనింగ్ స్థలాలను కేటాయించారని ఆరోపణలు ఉన్నాయి. ఎన్‌జీటీ ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు కూడా ఇచ్చారని సీబీఐ పేర్కొంది.

అంతా మాయ..

పైన బ్రాండెడ్.. లోన కల్తీ

● అసలుకు నకిలీకి తేడా తెలియకుండా లేబుల్స్

● బ్రాండెడ్ కంపెనీల పేరుతో దందా

● తిన్నా తాగినా ప్రమాదమే..

● ఎక్స్‌పైరీ వస్తువులు.. అందంగా ప్యాకింగ్

● అధికారుల తనిఖీలు అంతంతే..

● ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు



కాదేదీ కల్తీకనర్హం అన్నట్టుగా తయారైంది పరిస్థితి. పాలపొడి, వంటనూనె, కొబ్బరినూనె, నెయ్యి, తేనె, అల్లంపేస్ట్ ఇలా తినే వస్తువుల నుంచి తాగే శీతల పానీయాలు, సబ్బులు, మసాలాలు ఏదైనా కల్తీ చేసేస్తున్నారు. డేట్ అయిపోయిన వస్తువులను అందంగా ప్యాకింగ్ చేసి లేబుల్స్ వేసి అమ్ముతున్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజల ఆరోగ్యంతో తమకేం పని.. వ్యాపారమే పరమావధిగా అక్రమాలకు పాల్పడుతున్నారు. వినియోగదారులకు.. ఆ వస్తువులు నకిలీవా.. మంచివా తెలియకుండా బ్రాండెడ్ కంపెనీల పేరుతో అమ్ముతున్నారు. పైన స్టిక్కర్ చూస్తే బ్రాండెడ్.. లోన వస్తువులు కల్తీ ఉంటున్నాయి.

తాజాగా హైదరాబాద్ నగరంలో నకిలీ అల్లం పేస్ట్ తయారీ బయటపడింది. ఇలా తరచూ నకిలీ వస్తువులు, ప్యాకింగ్‌లో పురుగులు బయటపడుతున్నా అధికారుల తనిఖీలు.. చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయని ఆరోపణలు పెద్దఎత్తున వస్తున్నాయి. చూస్తూ వూరుకుంటే మేస్తూ పోయిన చందంగా హైదరాబాద్ నగరంలో పోనుపోను ...13లో

మేడిగడ్డ బ్యారేజీనా?బొందల గడ్డనా?

- కేసీఆరే సమాధానం చెప్పాలి :

టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ఎద్దేవా



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'మేడిగడ్డనా? బొందలగడ్డనా? ఏం పీకడానికి మేడిగడ్డకు పోతున్నారు' అంటూ మాజీ సీఎం కేసీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డనో, బొందలగడ్డనో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎంగా పని చేసిన ఓ వ్యక్తి అలాంటి మాటలు మాట్లాడటం సమంజసమేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 70 ఏండ్ల కేసీఆర్‌కే అంత కోసం వస్తే...యంగ్ డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆవేశం రాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని బయటపెట్టడానికే తాము మేడిగడ్డకు వెళ్లామని తెలిపారు. కేటీఆర్, మీ నాన్నకు అలా మాట్లాడకూడదని బుద్ధి చెప్పాలి' అని సూచించారు. అది బొందల గడ్డ కాదని, మేడిగడ్డ ప్రాజెక్టు అని వివరంగా కేసీఆర్‌కు చెప్పాలంటూ హరీశ్‌రావుకు సూచించారు. ఈ విషయాన్ని బొందలగడ్డతో పోల్చిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేడిగడ్డకు రమ్మన్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇప్పుడు బీఆర్ఎస్‌మీరు రమ్మంటే తామెందుకు వస్తాం? అని కౌంటర్ ఇచ్చారు. కడియం శ్రీహరి గురించి మాట్లాడటం సమయం వృథా అని, బాల్క సుమన్ ఒక బచ్చా అని ఎద్దేవా చేశారు. శ్రీరాముడు బీజేపీలో కొంతమందికే దేవుడా? అని ప్రశ్నించారు. శ్రీరాముడు తన తల్లిని గౌరవించే మహానుభావుడని, తల్లి మాటలు కాదనకుండా వనవాసానికి పోయిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కానీ బండి సంజయ్‌లో రాముడి విలువలు ఏమాత్రం లేవని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాముడికున్న చరిత్రను దిగజారుస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మేడిగడ్డ పర్యటన ఎందుకోసం?
బీఆర్ఎస్ నేతలకు నిరంజన్ ప్రశ్న

మేడిగడ్డ ప్రాజెక్టు పర్యటన ఎందుకోసం చేయబోతున్నారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. ఆ పార్టీ ఈ పేరుతో మరో కొత్త డ్రామాను ప్రారంభించిందని ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు రుసుం తీసుకోవద్దంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సలహాలు ప్రభుత్వం ఇవ్వడం హాస్యస్పదమని విమర్శించారు. అందుకోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రుసుం తీసుకున్నదని ప్రశ్నించారు. మేడిగడ్డకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలను తీసుకెళ్లినప్పుడు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు.

జయశ్రీకి మహేష్‌కుమార్‌గౌడ్ అండ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మేడ్చల్ జిల్లా చెందిన వికలాంగురాలు జయశ్రీకి ఎమ్మెల్సీ, టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్ అండగా నిలిచారు. తమ సమస్యను చెప్పుకునేందుకు బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వచ్చిన ఆమె మెట్ల మీద కూర్చున్నారు. అటుగా వెళ్తున్న మహేష్‌కుమార్‌గౌడ్ జయశ్రీని చూసి పలకరించి సమస్యను తెలుసుకున్నారు. గత ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్నప్పటికీ తనకు రేషన్‌కార్డు, పింఛన్ ఇవ్వలేదని వివరించారు. వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు తప్పదు

- మాజీ మంత్రి కేటీఆర్‌కు బండ్రు శోభారాణి హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మాజీ మంత్ర కేటీఆర్ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. లేకపోతే క్రిమినల్ కేసు తప్పదని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్‌కు చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు డాక్టర్లకు చూపించుకోవాలని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసేలా చేశారని విమర్శించారు. ఆయన తన ఆస్తుల చిట్టాను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

బెంగాలీ నామశూద్రులకు ఎస్సీ హెూదా ఇవ్వండి

జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బెంగాల్ నుంచి వలస వచ్చి రాష్ట్రంలో స్థిరపడ్డ నామ శూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పదవి కాంగ్రెస్ కైవసం

- చైర్మెన్‌గా పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మెన్‌గా మాయ దశరథ
- అసంతృప్తితో కౌన్సిలర్ పచ్చర్ల హేమలత రాజీనామా

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పదవి కాంగ్రెస్ వశమైంది. చైర్మెన్‌గా కాంగ్రెస్‌కు చెందిన పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మెన్‌గా మాయ దశరథ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక కోసం ఆథీకృత అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.జయశ్రీ సమక్షంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులతో కలుపుకొని మొత్తం 36 మంది సభ్యులకు.. 30 మంది హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన వెంటనే బీజేపీ నుంచి నల్లమాస సుమ.. చైర్మెన్ అభ్యర్థిగా బొర్ర రాకేష్ పేరును ప్రతిపాదించగా, ఉదయగిరి విజయ్ కుమార్ బలపర్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మెన్ అభ్యర్థిగా పోతంశెట్టి వెంకటేశ్వర్లు పేరును జిట్టా వేణుగోపాల్ రెడ్డి ప్రతిపాదించగా.. కైరంకొండ వెంకటేశ్వర్లు బలపర్చారు. బొర్ర రాకేష్‌కి 5 ఓట్లు, పోతంశెట్టి వెంకటేశ్వర్లుకి 17 ఓట్లు వచ్చాయి. అనంతరం పోతంశెట్టి వెంకటేశ్వర్లుని చైర్మెన్‌గా అధికారి ప్రకటించారు. తదుపరి వైస్ చైర్మెన్ ఎన్నికలో కాంగ్రెస్ నుంచి మాయ దశరథ పేరును రత్నపురం బలరామ్ ప్రతిపాదించారు. జనగాం కవిత బలపర్చారు. పోటీ ఎవరూ లేకపోవడంతో వైస్ చైర్మెన్‌గా మాయ దశరథ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.

అసంతృప్తిలో కాంగ్రెస్ వాదులు..

వైస్ చైర్మెన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్‌లో కొందరు కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సిలర్ పచ్చర్ల హేమలత వెంటనే రాజీనామా పత్రాలను కమిషనర్‌కు అందజేశారు. సీనియర్ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్, ఆర్‌బినగర్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు.

దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా మైనార్టీలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మైనార్టీలు దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా బ్రతికే పరిస్థితులు దాపురించాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మత సామరస్యాన్ని ప్రోత్సహించాల్సిన పాలకులే ఘర్షణలకు కారకులు అవడం దురదృష్టకరమని అన్నారు. బుధవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా దేశంలో మైనార్టీల అభద్రతాభావ జీవనంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత భయానక పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్ల తర్వాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మైనార్టీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా బతికే పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణిచివేసేవారని, కానీ ఇప్పుడు పాలకులుగా ఉన్నవారే ఘర్షణలకు కారణమవుతున్నారని చెప్పారు. దీనికి మణిపూర్, గుజరాత్ ఘటనలే ప్రత్యక్ష ఉదాహరణలనీ, ఈ స్థితి దేశ శ్రేయస్సుకు మంచిది కాదనీ, పరమత సహనం పాటించాలని అభిప్రాయపడ్డారు. యూపీఏ పదేండ్ల కాలంలో రాహుల్‌గాంధీ కావాలనుకుంటే ప్రధానమంత్రి అయ్యేవారనీ, కానీ ఆయన ఏనాడూ పదవిని ప్రేమించలేదన్నారు. ప్రజలను ప్రేమించడం, వారందర్నీ కలిపి ఉంచడమే ఆయన లక్ష్యమని వివరించారు. దానికోసమే రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టారనీ, ఇప్పుడు రెండో విడతలో మణిపూర్ నుంచి గుజరాత్ వరకు యాత్ర చేస్తున్నారని తెలిపారు. ఘర్షణలు చోటుచేసుకుంటున్న మణిపూర్‌కు ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి వెళ్లలేదనీ, రాహుల్ గాంధీ వెళ్లడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి ఘర్షణలను నిరోధించాయని గుర్తుచేశారు. తెలంగాణలో లౌకిక ప్రభుత్వం ఏర్పడిందనీ, కేంద్రంలోనూ లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ఔచిత్యం లేదనీ, ప్రాంతీయ పార్టీలు గెలుచుకునే సీట్లన్నీ నరేంద్ర మోడీకి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ 2014లో 11, 2019లో 9 ఎంపీ సీట్లు గెలిచారనీ, ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు, జీఎస్టీ, నోట్ల ఉపసంహరణ, రైతు వ్యతిరేక బిల్లులకు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి దశలోనూ కేసీఆర్ కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కారుకు మద్దతుగా నిలిచారని అన్నారు. ఈ నేపథ్యంలో ఓట్ల చీలికకు అవకాశం ఇవ్వవద్దనీ, జాతీయస్థాయిలో లౌకిక ప్రభుత్వ ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రైస్తవ మైనార్టీలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మెదక్ డయాసిస్ బిషప్ పద్మారావు, రెవరెండ్ జాన్ జార్జ్, డాక్టర్ ఏఎమ్‌జే కుమార్, శ్యామ్ అబ్రహం, అనిల్ థామస్‌తో పాటు వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఇండిపెండెంట్ చర్చిల ప్రతినిధులు ఉన్నారు. చర్చిల ఆస్తుల ఆక్రమణ సహా పలు సమస్యలను వారు ముఖ్యమంత్రికి వివరించారు. వీటి పరిష్కారంపై సీఎం సానుకూలంగా స్పందించారు.



బండి ప్రజాహిత యాత్రపై కోడిగుడ్ల దాడి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజాహిత యాత్రపై గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడికి పాల్పడ్డారు. నాలుగు రోజులుగా బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య పోటాపోటీగా అడ్డగింతలు, పరస్పర ఆరోపణలు చోటుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. మంగళవారం రాత్రి హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం, రసూల్‌పల్లి మీదుగా యాత్ర చేపట్టి కొత్తకొండ హరిత హోటల్‌లో బండి సంజయ్ బస చేశారు. ఈ సందర్భంగా 350 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. బుధవారం ఉదయం యాత్రలో భాగంగా కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు చేశారు. ముస్తఫాపూర్ గట్ల నర్సింగాపూర్ గ్రామాల మీదుగా యాత్ర చేసి మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పీవీ నరసింహారావు ఇంటికి చేరుకుని పీవీ కుటుంబ సభ్యులను సన్మానించారు. అనంతరం ఆయన కాన్వాయి ముల్కనూరు వైపు బయలుదేరగా.. బస్టాండ్ సమీపంలోని సందులో నుంచి కోడిగుడ్లు కాన్వాయ్‌పై విసిరారు. కోడిగుడ్లు కాన్వాయ్ కెమెరామెన్ పై పడ్డాయి. పోలీసులు అప్రమత్తమై వెతకగా ఎవరూ దొరకలేదు. దాంతో బండి సంజయ్ ముమ్మాటికి పోలీసుల నిఘా వైఫల్యమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ యాత్ర ఎల్కతుర్తి వైపు వెళ్ళగానే ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య పోటాపోటీ ప్రసంగాలు, పోలీసులు భారీగా మోహరించడం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

పసుపునకు రికార్డు ధర

క్వింటాకు రూ.14,255

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌లో ఈ సీజన్‌లో పసుపు ధర అధికంగా రూ.14,255 పలికిందని మార్కెట్ యార్డ్ సెక్రెటరీ వెంకటేశం బుధవారం తెలిపారు. వన్నెల్(బి) గ్రామానికి చెందిన రైతు పన్నాల మహిత తండ్రి రాజేందర్‌కు చెందిన పసుపు పంట 17 క్వింటాళ్ల విక్రయానికి మార్కెట్ యార్డుకు తీసుకురాగా.. రికార్డు ధర రూ.14,255 పలికినట్టు తెలిపారు. ఈ సీజన్‌లో ఎక్కువ ధర అని తెలిపారు.

పసుపునకు రూ.14 వేల ధర దక్కడం సంతోషకరం
ఎక్స్ (ట్విట్టర్)లో స్పందించిన సీఎం రేవంత్

నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపునకు రూ.14 వేల మద్దతు ధర దక్కడం సంతోషకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎక్స్ (ట్విట్టర్)లో ఆయన స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పసుపు బోర్డు ఏర్పాటు చేస్తే రైతులకు శాశ్వత మేలు జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. తక్షణం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

బాలికల సాఫ్ట్ బాల్ జట్టును అభినందించిన సీఎం

బంగారు పతకం సాధించిన తెలంగాణ సాఫ్ట్ బాల్ బాలికల జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.ఈ నెల 21నుంచి 25 వరకు, బీహార్‌లోని పాట్నాలో జరిగిన 41వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాలికల జట్టు బంగారు పతకం సాధించింది. బుధవారం సచివాలయంలో సీఎంను కలిసిన సందర్భంగా వారికి ఆయన అభినందనలు తెలిపారు.

ఓఆర్‌ఆర్ టోల్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఆ కంపెనీతో ఆ సంస్థ చేసుకున్న లావాదేవీలపై కూడా దర్యాప్తు చేయాలని రేవంత్ అధికారులను ఆదేశించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్ గా తీసుకుని హైదరాబాద్ అభివద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఓఆర్‌ఆర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు రేడియల్ రోడ్లు నిర్మించాలని చెప్పారు. ఇప్పటికే అభివద్ధి చెందిన సిటీతో పాటు కొత్తగా విస్తరిస్తున్న శివారు మున్సిపాల్టిల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా ప్రత్యేక కన్సల్టెన్సీతో సిటీ అభివద్ధికి విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాలని సీఎం సూచించారు.

హెచ్‌ఎండీఏ ఆస్తుల రక్షణకు చర్యలు

హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, భూములు అన్యాక్రాంతం కాకుండా డిజిటల్, జీపీఎస్ విధానాలతో మ్యాపింగ్ చేసి పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. సంస్థ ఆస్తులు ఆక్రమణకు గురి కాకుండా డీఐజీ స్థాయి ఐపీఎస్ అధికారినీ, ఇద్దరు ఎస్పీ ర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్పగించాలనిసూచించారు. ల్యాండ్ పూలింగ్ స్థలాల అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకుని సమన్వయంతో పని చేయాలని సూచించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న 8,374 ఎకరాల ల్యాండ్ పార్శిళ్లలో 2,031 పార్శిళ్లు వివిధ స్థాయిల్లో కోర్టు కేసుల్లో ఉన్నవాటిపై దృష్టి పెట్టాలన్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాలన్నింటా లే అవుట్లలో కమ్యూనిటీ అవసరాలకు ఇచ్చిన స్థలాలు తమ అధీనంలో ఉన్నాయా? లేదా ఆక్రమణకు గురయ్యాయా? అనే అంశంపై వెంటనే సర్వే చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పాఠశాలల ఏర్పాటుకు ముందుకొచ్చే కార్పొరేట్ కంపెనీలు, పేరొందిన పాఠశాలల యాజమాన్యాలకు వీటిని అప్పగించాలని సీఎం సూచించారు. ఆ ప్రాంతంలోని పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు కనీసం 25 శాతం కోటా అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

టూరిస్టు స్పాట్ల అభివృద్ధికి చర్యలు

హుస్సేన్‌సాగర్‌తో అంబేద్కర్ విగ్రహం, ఎన్టీఆర్ పార్కు, తెలంగాణ అమరుల జ్యోతి, అటు నెక్లెస్ రోడ్డు నుంచి ఇందిరా పార్కు, సంజీవయ్య పార్కు వరకు మొత్తాన్ని ప్రపంచ స్థాయి సందర్శ నీయ ప్రాంగణంగా తయారు చేయాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. హుస్సేన్ సాగర్ చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణ లను తొలిగించి, పర్యాటకులు, సిటీ ప్రజలు తీరికవేళలో ఆనందంగా గడిపేలా ఈ ప్రాంతాన్ని రూపొందించాలని సీఎం అధికారులకు వివరించా రు. దుబాయ్ తరహాలో స్కై వాక్ వే, ఫుడ్ స్టాళ్లు, చిల్డ్రన్ అమ్యూజ్మెంట్ జోన్, అభివద్ధి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ముఖ్యకార్య దర్శి దాన కిషోర్, ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎమ్‌డీఏలో విజిలెన్స్ సోదాలు

విలువైన ఫైల్స్‌పై విచారణ 50 మంది బృందంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

- చెరువులు, ప్రభుత్వ భూముల, హైరైజ్ పర్మిషన్లపై పరిశీలన
- పలు ఫైల్స్‌పై అనుమానాలు వ్యక్తం
- కొంత మంది అధికారులపై కేసులు నమోదయ్యే అవకాశం

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

hmda Growing Global

HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ

హెచ్‌ఎమ్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. పలు కీలకమైన ఫైల్స్‌ను పరిశీలించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు బయ టపెట్టేందుకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు హెచ్‌ఎమ్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేపట్టడంతో అధికారులు బెంబేలెత్తిపోతున్నారు. సచివాలయంలో హెచ్‌ఎమ్‌డీఏ, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష జరుపుతున్న సమయంలోనే విజిలెన్స్ అధికా రులు హెచ్‌ఎమ్‌డీఏలో సోదాలు నిర్వహిం చడం చర్చనీయంశంగా మారింది. మరో రెండు రోజుల పాటు జీహెచ్‌ఎమ్‌సీ, జిల్లా టౌన్ ప్లానింగ్ కార్యాలయాల్లో సైతం సోదాలు నిర్వహించే అవకాశం ఉన్నట్టు సమాచారం. గత పదేండ్లలో ఇచ్చిన పర్మిషన్లలో ముఖ్యమైన వాటిపై విచారణ జరుగుతున్నట్టు తెలుస్తోంది. హెచ్‌ఎమ్‌డీఏ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం సమారు 3500 చెరువులు ఆన్‌లైన్ డేటా నుంచి మాయమైనట్టు గుర్తించారు. అలాగే, హెచ్‌ఎమ్‌డీఏ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా పెట్టిన వాటికి.. ప్రభుత్వ అధికారులు పర్మిషన్లు ఎలా ఇచ్చారన్నదానిపై ప్రభుత్వం పలు కీలకమైన ఫైల్స్‌పై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టినట్టు సమాచారం. ఈ విచారణలో విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు మాయం చేసి లేఅవుట్, అపార్ట్‌మెంట్స్ నిర్మించడానికి పర్మిషన్లు ఎట్లా ఇచ్చారన్నదానిపై ఆర తీసినట్టు తెలుస్తోంది. ఏ నిబంధనాల ప్రకారం ఇచ్చారన్నదానిపై హెచ్‌ఎమ్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు ఒక్కో ఫైల్‌పై అధికారులను ప్రశ్నించారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన హెచ్‌ఎమ్‌డీఏ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఎంత మంది అధికారులు పని చేశారు. ఏయే ఫైల్స్ క్లియర్ చేశారన్నదానిపై ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ హెచ్‌ఎమ్‌డీఏ కార్యాయంలో సుమారు 50 మంది విజిలెన్స్ అధికారుల బృందంతో ప్రభుత్వం తనిఖీలు చేపట్టింది. హెచ్‌ఎమ్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్స్ కార్యాలయాల్లో, ప్లానింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్స్‌ను విచారించినట్టు సమాచారం. ఇందులో పలు కీలకమైన ఫైల్స్‌లో తప్పులు దొర్లినట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. అయితే తప్పుడు పర్మిషన్లు, ఆన్‌లైన్ పర్మిషన్లు కాకుండా, చేతి రాతలతో ఇచ్చిన పర్మిషన్లు సైతం ఉన్నట్టు సమాచారం. అక్రమ పర్మిషన్ల విషయంలో పలువురు అధికారులపై కేసులు నమోదయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరో రెండు రోజులు పాటు జీహెచ్‌ఎమ్‌సీ, జిల్లా టౌన్ ప్లానింగ్ కార్యాలయాలపై సైతం విజిలెన్స్ సోదాలు నిర్వహించనున్నట్టు సమాచారం.



అండగా ఉండి ఆదుకుంటాం

- దుబాయ్ జైలు నుంచి విడుదలై వచ్చిన వారికి ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శ
- ఉపాధి కల్పిస్తామని భరోసా

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

ఉన్న ఊరిలో ఉపాధి కరువై పొట్టచేత పట్టుకొని దుబాయ్ వలస వెళ్లి ఓ హత్య కేసులో 18ఏండ్లు అక్కడ జైలు శిక్ష అనుభవించి ఇటీవల విడుదలై స్వగ్రామం చేరుకున్న సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరుకు చెందిన బాధితులను బుధవారం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. ఎమ్మెల్యే కేటీఆర్‌ను చూడగానే బాధిత కుటుంబీకులు బోరున విలపించగా.. ఆయన వారిని ఓదార్చారు. వారి ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీశారు. అధైర్య పడొద్దని, ఉపాధి కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భాష తెలియక తెలియని తప్పుకు 18ఏండ్లుగా జైలు శిక్ష అనుభవించిన వారిని విడిపించి స్వదేశానికి తీసుకొచ్చామన్నారు. ఇంకా ఒకరు దుబాయిలోనే శిక్ష అనుభవిస్తున్నారని, అతడిని కూడా విడిపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయవాదులు, విలేకరులు, కేంద్ర ప్రభుత్వం ఇలా ఎంతోమంది కృషి వల్ల ఏడు సంవత్సరాల జైలు శిక్ష కాలం మిగిలి ఉండగానే నలుగురు బాధితులు స్వదేశానికి తిరిగి వచ్చారని తెలిపారు. సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితులను స్వదేశానికి తీసుకురాకడమే కాకుండా.. ఉపాధి కల్పించే బాధ్యత తనపై ఉందన్నారు. ప్రభుత్వం కూడా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయని, నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోయి గల్ఫ్ దేశాలకు వెళ్లి ఇబ్బందులు పడొద్దని సూచించారు. కేటీఆర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ బాడీ ఏర్పాటు చేయాలి

- పేదలకు కొత్త జాబు కార్డులివ్వాలి
- 'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధానం చేయొద్దు : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు వ్యకాస వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టాన్ని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు రాష్ట్ర కౌన్సిల్ బాడీని ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, రాష్ట్ర నాయకులు కొత్త నర్సింహులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అందులో వ్యవసాయ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయొద్దని నొక్కి చెప్పారు. పేదలకు లబ్ది చేరేలా కొత్త జాబుకా ర్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితారామచ ంద్రన్‌కు వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధి హామీ పనుల సందర్భంగా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ..ఉపాధి పనులను డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలనే నిబంధనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేంద్రం నిర్ణయాలు ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి నష్టం చేకూర్చేలా ఉన్నాయన్నారు. పనిప్రదేశంలో మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. మేట్లను పర్మినెంట్ చేయాలనీ, ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈజీఎస్ పనులను 150 రోజులకు పెంచి వేతనం రూ.350 పెంచుతామనే నిర్ణయం మంచిదైనప్పటికీ పనిదినా లను 200కు పెంచి కనీస వేతనం రూ.600 ఇచ్చేలా చూడాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి పనులు చేపట్టాలనీ, దానికి బడ్జెట్‌లో పదిశాతం నిధులు కేటాయించాలని విన్నవించారు. చట్టాన్ని పటిష్టంగా అమలు జరపడంతో పాటు మెడికల్ కిట్లు, పనిముట్లు, రవాణాచార్జీలివ్వాలనీ, పనిప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీల ద్వారా కూలీలకు నీళ్ల అందిస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామనీ, ఒక్కొక్కరికి కనీసం 5 లీటర్ల నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్యాస్ సిలిండర్ పథకం బోగస్ : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్యాస్ సిలిండర్ స్కీమ్ అనేది ఒక బోగస్ పథకంగా మారిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. రూ.500 గ్యాస్ సబ్సిడీ కేవలం 40 లక్షల మందికి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులున్న నేపథ్యంలో మిగతా కార్డుదారులకు వర్తింపజేయరా అని ప్రశ్నించారు. అది కూడా మహిళల పేరు మీద గ్యాస్ ఉంటేనే సబ్సిడీ వస్తుందంటూ ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. పురుషుల పేరు మీద ఉన్న గ్యాస్ కనెక్షన్లకు కూడా సబ్సిడీ వర్తింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ డబ్బులు మొత్తం కట్టించుకుని సబ్సిడీ డబ్బులు బ్యాంకు ఖాతాలో వేస్తామనడం సరికాదని ఆమె హితవు పలికారు.

మహిళలను కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి భాష ఉందని ఆమె విమర్శించారు. తన సీటును టచ్ చేసే వారు పక్కనే ఉన్నారనే ఫ్రస్ట్రేషన్‌లో రేవంత్ ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలకు సరిపడినన్ని ఆర్టీసీ బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. వారికి రూ.2,500 ఆర్థిక సాయం హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ 600 కొర్రీలు పెడుతున్నదని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఇస్తే, రేవంత్ తన నియోజకవర్గానికి మాత్రమే ఇచ్చారని తెలిపారు. రైతులకు బోనస్, ఇందిరమ్మ ఇండ్లపై స్పష్టత ఇవ్వాలని సత్యవతి డిమాండ్ చేశారు.

మంత్రుల ఖాతాల్లోకి రైతు బంధు డబ్బులు

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుబంధు డబ్బులు మంత్రుల ఖాతాల్లోకి వెళు తున్నాయని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏయే కంపెనీలకు డబ్బులు చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేస్తారా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో నీళ్ల కోసం రైతులు రోడ్లు ఎక్కుతున్నారని తెలిపారు.

చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషను సుమన్ ఈ సందర్భంగా ఖండించారు. 90 లక్షల రేషన్ కార్డుదారులందరికీ గ్యాస్ సబ్సిడీ, కోటి ఐదు లక్షల ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ. 4000 పింఛన్,రైతు రుణమాఫీ ఏమయ్యాయి? అని ఆయన ప్రశ్నించారు. హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని తప్పు పట్టారు. రేవంత్ రెడ్డి ఎంత ఎక్కువగా బెదిరిస్తే అంతటి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

మేడిగడ్డకు కేసీఆరూ వెళ్లాలి

- ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు ప్రకారం చర్యలు
- కేటీఆర్‌వి సెన్స్‌లేని మాటలు :మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రతివిమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్‌ఎస్ నేతల మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ఆ పార్టీ అధినేత కేసీఆరూ వెళ్లాలని రాష్ట్ర సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యాని ంచారు.భారీ అవినీతి చేసి కూడా మేడిగడ్డకు వెళ్తామంటున్నారని విమర్శించారు. మేడిగడ్డకు రావాలని మేము ఎమ్మెల్యేలను పిలిచాం, అప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు గమనిస్తున్నారనీ, చలో మేడిగడ్డ పేర రాజకీయాలు తగవని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ మేడిగడ్డ పర్యటన ఉల్టాచోర్..సామెతను గుర్తుచేస్తున్నద ని మంత్రి తచెప్పారు. కుంగిన బ్యారేజీ సాక్షిగా రాష్ట్ర ప్రజలకు పాత బీఆర్‌ఎస్ సర్కారు, కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించొద్దని నిపుణుల కమిటీ సూచించినా, కేసీఆర్ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతంలో ఇంత భారీ అవినీతి గతంలో ఎన్నడూ జరగలేదనీ, ప్రాజెక్టుల విషయంలో బీఆర్‌ఎస్ సర్కారు అవినీతిని కాగ్ తప్పుపట్టిందని గుర్తు చేశారు. కేటీఆర్ డిప్రెషన్‌తో మాట్లాడుతున్నారని చెప్పారు. అన్నారంలో లిఫ్ట్ చేసే నీళ్లే లేవన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా మూడు బ్యారేజీలకు మరమ్మతు చేసి ఉపయోగంలోకి తెస్తామని ప్రకటించారు. సాగునీటి శాఖపై విజిలెన్స్ రిపోర్టు అందిందని అన్నారు. దానిపై న్యాయనిపుణులతో చర్చిస్తామని తెలిపారు. ఆతర్వాతే చట్టపరమైన చర్యలకు దిగుతామని ప్రకటించారు. బీఆర్‌ఎస్ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మాత్రమే జిమ్మిక్కులు చేస్తున్నారని వివరించా రు. రూ.94 వేల కోట్లు ఖర్చుపెట్టి ఐదేండ్లల్లో 160 టీఎంసీల నీళ్లను మాత్రమే లిఫ్ట్ చేశారని చెప్పారు. కాళేశ్వరంలో రూ. 25 వేల కోట్ల పనులు ఎలాంటి డీపీఆర్ లేకుండానే చేశారని విమర్శించారు. ఇంకా ప్రాజెక్టులు పూర్తికావడ దానికి రూ. లక్షా 47 వేల కోట్లు కావాలని చెప్పారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులు కట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌లా నిషేధిత ప్రాంతంగా కాళేశ్వరంను కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టలేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం చూపించాలని అధికారులను ఆదేశించామన్నారు.

సంపాదకీయం

రోడ్లు మింగేస్తున్నాయ్..

రెక్కాడితేగాని డొక్కాడని లక్షలాది మందిని పనుల్లేక ఆకలి కబళించడమే కాదు, ఆ కూలి పనులకెళ్లేటపుడో, వచ్చేటపుడో నల్లతాచులాంటి రోడ్లు, రోడ్లపై వాహనాలు కూడా మింగేయడం నేటి వాస్తవం. పది పదిహేను మంది నెక్కించుకుంటే గాని పెరిగిన పెట్రోల్ చార్జీలతో తమ జీవిత బండిని నెట్టుకుపోలేని ఆటోలు, పశువుల్లాగా మందే సుకుని నడిచే ట్రాక్టర్ ట్రాలీల్లో గ్రామాల మధ్య, రాష్ట్రాల మధ్య ఆకలే కందెనగా నడిచే లక్షలాది కూలీల జీవితాలు ఏ విధంగా అర్థాంతరంగా ముగిసిపోతున్నాయో నిన్న మొతే దగ్గర జరిగిన ప్రమాదమే సాక్ష్యం.

ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ఏటా 13 లక్షల మంది ఉసురుతీస్తున్నాయి. మరో రెండు కోట్లకుపైగా క్షతగాత్రులవుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి గంటకు 53 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారని 2022 నాటి కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీరిలో 18 ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారే 69 శాతం.

మన రాష్ట్రంలో ఎక్కువ ప్రమాదాలు సా॥ 6 నుండి రాత్రి 9 గంటల మధ్యనే జరుగుతున్నాయి. గతేడాది మొత్తం 94వేలకు పై ప్రమాదాలు జరిగినట్టు గణాంకాలు చెప్తున్నాయి. ఇది మొత్తం దేశంలో జరిగిన ప్రమాదాల్లో 20 శాతానికి పైగానే ఉన్నాయి. ప్రమాదాల్లో పాదచారులే ఎక్కువగా మరణిస్తున్నారు. ప్రమాదాల నుంచి పాదచారులను కాపాడేందుకు 31 చోట్ల పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినా... గతేడాదికంటే ఈ ఏడాది మృతుల సంఖ్య అధికంగా ఉంది.

రహదారుల్లో ఈ మధ్య చోటుచేసుకున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న ఏపీలో మిర్చి యార్డులో మిరప పంట అమ్మగా వచ్చిన రూ.10 లక్షల నగదుతో ఇంటికి బయల్దేరిన ముగ్గురు రైతులు ఆటో ప్రమాదంలో నగదుతోపాటు బుగ్గి కావడంతో ఆ కుటుంబాల వేదన వర్ణనాతీతం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత సైతం ఈ వారంలోనే కారు ప్రమాదానికి బలయ్యారు. ఇలా ఎన్నో ప్రమాదాలు.

ఏడెనిమిది సెకన్లలోనే వంద కిలోమీటర్లకుపైగా వేగాన్నందుకునే బైకులు, కారులు, ఇతర వాహనాలు ఒక వైపు.. రాష్ట్రంలో గుంతలు, ఎగుడుదిగుళ్లతో నరకానికి నకళ్లుగా మారిన రహదారులు మరోవైపు.. ఉన్నాయి. కొన్ని దేశాల్లో వాహనాల ఉత్పత్తి దశలోనే స్పీడ్ కంట్రోల్‌కు అవసరమైన చర్యలు చేపట్టి అద్భుత ఫలితాలు సాధిస్తుండగా, మన దేశంలో అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది. కార్పొరేట్ల ఒత్తిడికి తలొగ్గి అభివృద్ధి చెందిన దేశాల రహదారులకు అనువైన మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలకు ఇక్కడ అనుమతిస్తున్నారు. వీటికి అనుమతించడంలో ఉన్న శ్రద్ధ, రహదారుల అభివృద్ధిపైనా, సరైన భద్రతా ప్రమాణాలను



నెలకొల్పడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడం.. సామాన్యుల ఉసురుతీస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ఏటా 13 లక్షల మంది ఉసురుతీస్తున్నాయి. మరో రెండు కోట్లకు పైగా క్షతగాత్రులవుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి గంటకు 53 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారని 2022 నాటి కేంద్రప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీరిలో 18 ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారే 69 శాతం.

ఉపాధి మార్గాలు కుంచించుకుపోతున్నాయి. మోడీ సర్కారు ఏలుబడిలో... గత మూడేళ్లలో ఉపాధి హామీ పని దినాలు కోటి తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల్లో పనులు వెతుక్కుంటూ దూర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. పని కోసం నిత్యం ఆటోలు, లారీలు, వ్యాన్లు తదితర వాహనాల్లో వెళ్లే... వీరు ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రోడ్ సెస్ వసూలు చేయడంపైనున్న శ్రద్ధలో కొంతయినా రోడ్ల నిర్వహణపై పెట్టాలి. వసూలైన సెస్ సొమ్ము కొత్త రోడ్ల నిర్మాణానికి, ఉన్నవాటి నిర్వహణకు మాత్రమే ఉపయోగించాలి. అలాగాకుండా ప్రభుత్వాలు 'తమ' ప్రాధాన్యతలను బట్టి మళ్లించకుండా కట్టుదిట్టమైన నిబంధనలుండాలి. రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకునేందుకు సకల చర్యలు చేపట్టాలి.

ఈ ఏడాది మృతుల సంఖ్య అధికంగానే ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ ఇత్యాది కారణాలతో 2023లో వేర్వేరు ప్రమాదాల్లో 121 మంది పాదచారులు మృతిచెందారు. వీరిలో అత్యధికులు వృద్ధులు, యాచకులే.

ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే సంఘాలు ఎప్పట్నించో మొత్తుకుంటున్న విషయమేమంటే రోడ్ ఇంజనీరింగ్ సిస్టమే మన దేశంలో, రాష్ట్రంలో అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. మన తెలంగాణలో ఏడు వందలకు పైగా 'బ్లాక్ హోల్స్' ఉన్నట్టు గుర్తించినా ఈ పదేండ్లలో ఇంకా 300కి పైగా చోట్ల రిపేర్లు జరగలేదు. అదే చేసుంటే మహబూబ్‌నగర్ జిల్లా 'పాలెం' వద్ద బస్సు తగలబడి పదుల సంఖ్యలో ప్రయాణికులు మంటలకాహుతి అయ్యుండే వారే కాదని ప్రభుత్వ నివేదిక చూస్తే అర్థమవుతుంది.

నిదానంగా వెళ్లే వాహనాలు, అత్యంత వేగంగా వెళ్లే ఎస్.యు.వి. లాంటి వాహనాలు ఒకే రోడ్డుపై వెళ్లడం, అక్కడే సైకిల్స్ కూడా వెళ్లడం, టర్నింగుల వద్ద సరైన సిగ్నల్స్ లేకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని సరి చేయడం ప్రభుత్వాల బాధ్యత.

ఎన్నికల బాండ్లు- మోడీ అవినీతి, వంచన



నీలోత్పల్ బసు

మోడీ ప్రభుత్వం తీరుతెన్నులను స్పష్టంగా తెలిపే వ్యవహారం ఎలొక్టరల్ బాండ్లు. "చట్టబద్ధమైన" బ్యాంకింగ్ లావాదేవీగా ఎలొక్టరల్ బాండ్లను ప్రవేశపెట్టడం ద్వారా తాము మరింత పారదర్శకతను ప్రవేశపెడుతున్నామని, కార్పొరేట్ల విరాళాలను అందరికీ తెలిసేలా చేయనున్నామని, దాని వలన ఎన్నికల్లో నల్ల డబ్బు ప్రవహించడం నిలిచిపోతుందని చాలా గొప్ప కబుర్లు చెప్పారు. అంతవరకూ ఎవరు ఎవరికి ఎంత విరాళం ఇస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని, ఇకముందు ఆ విధంగా ఉండబోదని ప్రకటించారు. కాని, సుప్రీం కోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు ఈ ప్రభుత్వం అసలు ఉద్దేశ్యాలను బయట పెట్టింది. "రాజుగారు- దేవతా వస్త్రాలు" కథలోని రాజు మాదిరిగా ఈ ప్రభుత్వం బండారం ఇప్పుడు నగ్నంగా బయటపడింది.

సుప్రీం తీర్పు సారాంశం

సుప్రీం కోర్టు తీర్పు ఎలక్టొరల్ బాండ్ల స్కీమును సంపూర్ణంగా కొట్టివేసింది. ఆ స్కీమును, దానితోబాటు ఆదాయపన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి, రిజర్వు బ్యాంక్ చట్టానికి చేసిన సవరణలను సైతం చెల్లనివిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. ఈ మొత్తం ఎలొక్టరల్ బాండ్లకు సంబంధించిన వ్యవహారమంతా రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసేలా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఉంది. ఈ దేశంలో కార్పొరేట్లు ఏ యే రాజకీయ పార్టీలకు నిధులు అందిస్తున్నాయో తెలుసుకునే ప్రాథమిక సమాచార హక్కు దేశ పౌరులందరికీ ఉందన్న మౌలిక ప్రాతిపదిక మీద ఈ తీర్పు ఆధారపడింది.

అసోసియేషన్ ఆఫ్ డెమాక్రటిక్ రైట్స్ (ఎడిఆర్) అనే హక్కుల సంస్థ, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) ఈ ఎలొక్టరల్ బాండ్ల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ కేసు దాఖలు చేశాయి. ప్రతివాదిగా కేంద్ర ప్రభుత్వం వాదించింది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి, వారి వారి రాజకీయ పార్టీల గురించి పూర్తి సమాచారం తెలుసుకునే హక్కు వోటర్ల కు ఉందని, అటువంటి పూర్తి సమాచారం ప్రాతిపదికనే వారి వోటు హక్కు పూర్తిగా సద్వినియోగం అవుతుందని కేసు దాఖలు చేసినవారు వాదిస్తే, విరాళాలిచ్చే కార్పొరేట్ దాతల వివరాలను గోప్యంగా ఉంచుకునే హక్కు వారికి ఉందని ప్రభుత్వం తరఫున వాదించారు. ఐదుగురు న్యాయమూర్తులతో ఏర్పడిన ధర్మాసనం ఈ కేసులో ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. వారిలో నలుగురి తరఫున ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీర్పు ఉత్తర్వులు రాయగా ఇంకొక న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా వేరే తీర్పు ఉత్తర్వులు రాశారు. ఐతే నిర్ధారణ విషయంలో తక్కిన నలుగురితోనూ ఆయన ఏకీభవించారు. అందరూ ఎలొక్టరల్ బాండ్లకు ఏ మాత్రమూ రాజ్యాంగబద్ధత లేదని నిర్ధారించారు. తమ వివరణలో న్యాయమూర్తులు ఇందుకు సంబంధించి చట్టాలకు చేసిన సవరణలు రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణం కల్పించిన సమాచారహక్కుకు భంగకరంగా ఉన్నాయని తెలిపారు. స్వేచ్ఛగా, న్యాయంగా జరగవలసిన ఎన్నికలను ఈ సవరణలు దెబ్బ తీస్తాయని అన్నారు. ఎలొక్టరల్ బాండ్ల ద్వారా ఎవరెవరు విరాళాలు ఇచ్చినదీ వెల్లడించాల్సిందేనన్నారు. తమ విరాళాలకు ప్రతిఫలాన్ని పొందడానికే రాజకీయ పార్టీలకు కార్పొరేట్లు విరాళాలు ఇస్తాయి గనుక ఆ సమాచారం ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండాలని అన్నారు. ఒకానొక కంపెనీ నష్టాల్లో నడుస్తున్నప్పటికీ ఆ కంపెనీ ఇచ్చే విరాళాలకు పరిమితులు లేకుండా చేస్తూ కంపెనీల చట్టానికి చేసిన సవరణ ఏకపక్షంగాను, రాజ్యాంగ విరుద్ధంగాను ఉన్నదని న్యామూర్తులు తమ తీర్పులో తెలిపారు. భారతీయ కంపెనీల విదేశీ అనుబంధ సంస్థల నుండి ఎన్నికల విరాళాలను అనుమతించడం వలన సర్వసత్తాకమైన మన వ్యవస్థలో ఎన్నికల ప్రజాస్వామ్యానికి, దేశ స్వావలంబనకు హాని జరుగుతుందని, భారతీయ పౌరులు చట్టబద్ధంగా తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే హక్కును ఇది దెబ్బ తీస్తుందని వారు తీర్పులో తెలిపారు.

మొత్తం 232 పేజీల తీర్పులో నలుగురు న్యాయమూర్తుల తరఫున ప్రధాన న్యాయమూర్తి వెలువరించిన తీర్పు 158 పేజీలు ఉండగా, జస్టిస్ ఖన్నా 75 పేజీల తీర్పులో తక్కినవారితో ఏకీభవించారు. "చట్టసభలకు, అధికార యంత్రాంగానికి ఉన్న అధికారాల రీత్యా ప్రాధాన్యతరీత్యా" ఈ మాదిరి కేసుల విషయంలో న్యాయస్థానాలు తగు విధంగా లోతుగా ఆలోచించి నిగ్రహంతో వ్యవహరించాలంటూ ఈ కేసులో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోకుండా ఉండేలా ఒత్తిడి చేయడానికి ప్రభుత్వం చాలా ప్రయత్నించింది. కాని సుప్రీంకోర్టు ఆ ప్రయత్నాలను తిప్పికొట్టింది. "మన దేశ న్యాయ సూత్రాల అసలైన స్వభావం ప్రకారం" చూసినా ఈ ఎలొక్టరల్ బాండ్ల స్కీము ఆర్థిక విధానం కిందకు రాదని స్పష్టం చేసింది. రిజర్వు బ్యాంకు చట్టంలోని 31వ సెక్షన్ కు సవరణ చేయడం అనేది ఆర్థిక పరమైన అంశం కావొచ్చు కాని ఈ స్కీములో అది ప్రధానం కాదని, దాతల పేర్లను గోప్యంగా ఉంచడం, కార్పొరేట్ల విరాళాలపై పరిమితులు లేకపోవడం-ఈ రెండూ అసలు కీలకమైనవి అని, అవి ఎన్నికల ప్రక్రియకు సంబంధించినవి అని అభిప్రాయపడింది. ఆ కారణంగా ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానానికి జోక్యం చేసుకునే హక్కు ఉందని స్పష్టం చేసింది.

ఎలక్టొరల్ బాండ్ల లావాదేవీల సమాచారాన్ని వెల్లడించవలసిన అవసరం లేదంటూ ఫైనాన్సు చట్టానికి సవరణలు చేసింది మోడీ ప్రభుత్వం. తమకు ఎలక్టొరల్ బాండ్ల ద్వారా అందిన విరాళాల వివరాలను రాజకీయ పార్టీలు బహిరంగ పరచనవసరం లేదంటూ ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేసింది. రాజకీయ పార్టీలు ఆ విరాళాల వివరాల రికార్డును నిర్వహించవలసిన అవసరం లేదంటూ మినహాయింపు కల్పించే విధంగా ఆదాయ పన్ను చట్టాన్ని సవరించింది. రాజకీయ పార్టీలకు ఎలక్టొరల్ బాండ్ల ద్వారా చెల్లించిన విరాళాల వివరాలను గాని, తాము ఏ రాజకీయ పార్టీకి లనుబంధంగా వ్యవహరిస్తున్నామన్న వివరాలను గాని కంపెనీలు వెల్లడి చేయనవసరం లేకుండా కంపెనీల చట్టాన్ని సవరించింది.

అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు చరిత్రాత్మకమైనది. భారతదేశంలో రాజకీయంగా పెద్ద స్థాయిలో అసమానతలు నెలకొన్నాయని ఆ తీర్పు గుర్తించింది. ఈ అసమానతలను పెంచి పోషించడంలో డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తున్నదని పేర్కొంది. దాని పర్యవసానంగా భారీగా విరాళాలు



ఇవ్వగలిగిన కొద్దిమంది వ్యక్తులు రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేయగలుగుతున్నారని భావించింది. "ఎప్పుడైతే ఆర్థిక అసమానతలు పెరుగుతాయో, డబ్బుకు, రాజకీయాలకు సంబంధం ఎప్పుడైతే బలపడుతుందో అప్పుడు వివిధ తరగతుల ప్రజలు రాజకీయల్లో పోషించే పాత్ర వేరువేరుగా ఉంటుందని" తీర్పు ప్రకటించింది. భారీగా విరాళాలవ్వగల కార్పొరేట్ దాతలకు రాజకీయాల్లో పెద్ద పీట వేసి ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేసే అవకాశం వారికి ఈ స్కీము కల్పిస్తుందని తీర్పులో న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ కారణాల చేత, "విధానాల రూపకల్పనకు, ఆర్థిక విరాళాలకు మధ్య పరస్పర సంబంధం" ఉన్నదీ లేనిదీ అంచనాకు రావడానికి వీలుగా వోటరుకు పూర్తి సమాచారం ఉండాలని తెలిపారు. పూర్తి గోప్యత ఉండాల్సిందేనన్న వాదనను న్యామూర్తులు తిరస్కరించారు. ఎన్నికల బాండ్ల ద్వారా పొందిన విరాళాలలో అత్యధిక భాగం రూ. ఒక కోటి, అంతకు పైబడిన మొత్తాల రూపంలోనే ఉన్నాయని, విరాళాలు పొందిన రాజకీయ పార్టీలలో అత్యధిక భాగం కేంద్రం లోనో, రాష్ట్రాలలోనో అధికారంలో ఉన్న పార్టీలేనని జస్టిస్ ఖన్నా తన తీర్పులో వివరంగా తెలిపారు.

అవినీతి, మోసంతో నిండిన దుర్మార్గ చర్య

పెద్ద నోట్ల రద్దుతో దేశంలోని నల్లధనాన్ని బైటకు రప్పిస్తానని మోడీ చేసి ప్రకటన, ఆ నోట్ల రద్దు ఎంత మోస పూరితమో, ఎలక్టొరల్ బాండ్ల స్కీము విషయంలో ప్రభుత్వం చేసిన ప్రకటన, దాని వెనుక ఉద్దేశ్యాలు అంతే మోసపూరితమైవి. ఈ సంగతి ఇప్పుడు తేటతెల్లమైంది. నగదు ఉపయోగం మీద సాగించిన యుద్ధం చివరికి అంతులేని కార్పొరేట్ నల్ల ధనానికి చట్టబద్ధత కల్పించింది. అదే మాదిరిగా ఎలక్టొరల్ బాండ్ల స్కీము దొడ్డిదారిన అవధులు లేని కార్పొరేట్ విరాళాలకు చట్టబద్ధత కల్పించింది. ఎలక్టొరల్ బాండ్లను కొనుగోలు చేసే కార్పొరేట్లకు ఆ సొమ్ము ఏ విధంగా వచ్చినదీ వెల్లడి చేయాలన్న నిబంధన ఏదీ లేదు. అంటే "నల్ల ధనానికి దొడ్డితోవన చట్టబద్ధత కల్పించడానికి ఎలక్టొరల్ బాండ్ల స్కీము ఉపయోగపడుతుంది, పైగా అందుకు బ్యాంకింగ్ రంగం తోడ్పడుతుంది" అని తీర్పులో పేర్కొన్నారు.

ఎన్నికల బాండ్లను బ్యాంకులు విక్రయించే విధానం కూడా అర్థం లేనిది. ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందే విరాళాలను ఆ పార్టీలు ఏ విధంగా ఖర్చు చేయాలో నియంత్రించే విధానం ఏదీ లేదు. అంటే, ఇది కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగంగా మాత్రమే లేదు. దానిని దాటి ముందుకు పోయింది. ఆ సొమ్మును ఆ రాజకీయ పార్టీలు ఏ విధంగానైనా ఖర్చు చేయవచ్చు. ఎన్నికలలో మొత్తం పోటీ చేసిన అభ్యర్థులందరికీ కలిపి ఎంత ఎన్నికల ఖర్చు పరిమితిని ఎన్నికల కమిషన్ నిర్దేశించిందో, ఆ మొత్తాన్ని మించి అదనంగా ఎలక్టొరల్ బాండ్ల ద్వారా పార్టీలకు విరాళాలు ముట్టాయి. ఈ లెక్కలన్నింటినీ సుప్రీం కోర్టు పరిశీలించింది. ఎలక్టొరల్ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్లు ఇచ్చిన ఎన్నికల విరాళాలతో పోల్చితే ఈ స్కీమును తెచ్చాక వాళ్లు ఇచ్చిన విరాళాలు అమాంతం పెరిగిపోయాయి. దీనిని బట్టి ఈ స్కీము కార్పొరేట్లు, రాజకీయ పార్టీలు "ఇచ్చి పుచ్చుకునే"ందుకు రూపొందిందని సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్య ఎంత సహేతుకమో తేలింది.

సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు కార్పొరేట్లకు, పాలకపార్టీలకు మధ్య ఒక అపవిత్ర కలయిక కొనసాగుతోందన్న సత్యాన్ని నిర్ధారించింది. ఈ స్కీము అందుకోసమే రూపొందిందని కోర్టు భావించింది. బీజేపీ ఇప్పుడు తన మోసాన్ని కప్పిపుచ్చుకోడానికి నానా పాట్లూ పడుతోంది. ఈ మోసపూరితమైన స్కీము వలన తామొక్కరే కాకుండా ప్రయోజనాలు పొందిన రాజకీయ పార్టీలు ఇంకా కూడా ఉన్నాయి. అయినప్పటికీ, దీనిని ముందుకు తెచ్చిన పార్టీగా బీజేపీదే ప్రధాన పాపమౌతుంది. ఈ స్కీమును ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా కబ్జా చేసిందీ, ఎవరెవరికి ఆర్థిక లబ్ధి కలిగించడం కోసం ఆ విధంగా బీజేపీ వ్యవహరించిందీ ఈ దేశం విస్మరించడానికి వీలు లేదు. తన ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం అయినప్పటికీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అందుకున్న విరాళాలలో 95 శాతం కేవలం ఎలక్టొరల్ బాండ్ల ద్వారా వచ్చినవేనన్న వాస్తవం చాలా ప్రశ్నలను రేపుతోంది.

"మన దేశ న్యాయ సూత్రాల అసలైన స్వభావం ప్రకారం" చూసినా ఈ ఎలొక్టరల్ బాండ్ల స్కీము ఆర్థిక విధానం కిందకు రాదని స్పష్టం చేసింది. రిజర్వు బ్యాంకు చట్టంలోని 31వ సెక్షన్ కు సవరణ చేయడం అనేది ఆర్థిక పరమైన అంశం కావొచ్చు కాని ఈ స్కీములో అది ప్రధానం కాదని, దాతల పేర్లను గోప్యంగా ఉంచడం, కార్పొరేట్ల విరాళాలపై పరిమితులు లేకపోవడం-ఈ రెండూ అసలు కీలకమైనవి అని, అవి ఎన్నికల ప్రక్రియకు సంబంధించినవి అని అభిప్రాయపడింది. ఆ కారణంగా ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానానికి జోక్యం చేసుకునే హక్కు ఉందని స్పష్టం చేసింది.

పోటీలో ఉండేవారికందరికీ ఒకేలా నిబంధనలు

ఎన్నికల బరిలో ఉండేవారందరికీ ఒకే విధమైన నియమాలు వర్తించేలా చేయడానికి, ఎన్నికల ప్రక్రియ కు ఎలక్టొరల్ బాండ్ల స్కీము ద్వారా కలిగిన విఘాతాన్ని నిలవరించి సరి చేయడానికి వీలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు నిర్దిష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. ఐతే ఈ మార్గదర్శకాలు ఈ స్కీమును ప్రారంభించినప్పటినుంచీ వర్తించవు. ఎలక్టొరల్ బాండ్లు రాజ్యాంగవిరుద్ధం అని సుప్రీం కోర్టు ప్రకటించినప్పటికీ, ఈ తీర్పును వెలువరించడంలో జరిగిన విపరీతమైన జాప్యం ఫలితంగా వివిధ రాజకీయ పార్టీల మధ్య ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. అదే విధంగా రాజ్యాంగ విరుద్ధంగా స్వీకరించిన ఆ విరాళాలను రాజకీయ పార్టీలు తమవద్ద భద్రపరుచుకోవచ్చునా అన్న ప్రశ్న ఇంకా ఉంది.

సీపీఐ(ఎం) ఈతీర్పును స్వాగతించింది. ఈ ఎలక్టొరల్ బాండ్లను చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించాలంటూ మొదటి నుంచీ మా పార్టీ వివిధ చట్టాలకు పార్లమెంటులో సవరణలు ప్రతిపాదించిన దశ నుండీ పోరుతూనే వుంది. అన్ని వేదికల లోనూ పోరాడిన తర్వాత చివరికి సుప్రీంకోర్టు గుమ్మం తొక్కింది. మా పార్టీ తరపున ఎన్నికల బాండ్లను పొందడం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎటువంటి ఖాతాను తెరవకుండా, కార్పొరేట్ల విరాళాలను తిరస్కరించడం ద్వారాఈ విషయంలో మా నిబద్ధతను ముందు నుంచీ నిలబెట్టుకుంటూనే వున్నాం. ఈ కేసు విచారణ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి సైతం ఈ విషయాన్ని గుర్తించారు.

సీపీఐ(ఎం) ఈతీర్పును స్వాగతించింది. ఈ ఎలక్టొరల్ బాండ్లను చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించాలంటూ మొదటి నుంచీ మా పార్టీ వివిధ చట్టాలకు పార్లమెంటులో సవరణలు ప్రతిపాదించిన దశ నుండీ పోరుతూనే వుంది. అన్ని వేదికల లోనూ పోరాడిన తర్వాత చివరికి సుప్రీంకోర్టు గుమ్మం తొక్కింది. మా పార్టీ తరపున ఎన్నికల బాండ్లను పొందడం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎటువంటి ఖాతాను తెరవకుండా, కార్పొరేట్ల విరాళాలను తిరస్కరించడం ద్వారాఈ విషయంలో మా నిబద్ధతను ముందు నుంచీ నిలబెట్టుకుంటూనే వున్నాం. ఈ కేసు విచారణ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి సైతం ఈ విషయాన్ని గుర్తించారు.

సమూలమైన ఎన్నికల సంస్కరణలకోసం పోరాడుతున్న మా పార్టీకి ఈ తీర్పు అదనపు శక్తినిచ్చిందని భావిస్తున్నాం. ఈ పోరాటంలో మాతో పాటు కృషి చేసే ఇతర రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు సాగుతాం. ఎన్నికల నిధుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండేలా చేయగలిగితే అది ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్య స్వభావాన్ని పరిరక్షించడంలో ప్రధానం ఔతుంది. కార్పొరేట్లకు, రాజకీయాలకు నడుమ నెలకొన్న అపవిత్ర కలయికను బద్దలు చేయడం ఇప్పుడు చాలా ముఖ్యమైన కర్తవ్యం.

(స్వేచ్ఛానుసరణ)

ధిక్కారపు పతాకనైత



నడినెత్తికి ఎండొచ్చిన
కన్నీరును ఆవిరిచెయ్యలే
కారుచీకట్లను నమ్ముకొని
శూన్యంలో చిక్కుకుపోతి

దెప్పిపొడుపులు కూడబెట్టిన
ధైర్యాన్ని ముక్కలు చేస్తున్నె
అవమానాలు గొంతునున్న
అన్నం ముద్దను దిగనియట్లేవు

సూటిపోటి మాటలు గునపాలై
గుండె లోతుల్లో గాయం చేస్తుంటే
మానవత్వం అనే మలాము
ఎక్కడ బందీఅయిందో కనిపిస్తలేదు

స్వార్థాల ఊయలలో ఊగలేదు
వ్యసనాల మత్తులో తూగలేదు

సాయం అడిగినోల్లకి
అరచేతిని అందించిన
దు:ఖంలో ఉన్నోల్లతో
కన్నీళ్లను పంచుకున్న

చివరకి కష్టం నా తలుపు తట్టితే
తొంగి చూసేటోల్లు లేకపోతిరి
బాధల్లో కంట నీరు
తుడిచేటోల్లు కూడా కరువైతిరి

పర్వాలే మినుగురులా
చీకటిని కాల్చే నిప్పు రవ్వనైత
వీచే గాలికి
ఎదురు ఈది సవాలు చేసే
ధిక్కారపు పతాకానైత

- ఆకాష్ మునిగాల, 8106390647

దాడులు ఆపండి - సమస్య పరిష్కరించండి



ఎస్. వీరయ్య

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సుమారు మూడేండ్లుగా పోరాడుతున్న పేదలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్ల ఆశగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర మాసాలు దాటింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహబూబాబాద్‌లో గుడిసెల కేంద్రం ధ్వంసం చేసారు. మరో వారం రోజుల్లోనే హన్మకొండలో ఒక కేంద్రం ధ్వంసం చేసి నాయకులను అరెస్టు చేసారు. ఇండ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న గుడిసెవాసులకు ఈ ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించాయి. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేసింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో మోసపోయిన పేదలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలతో ఇండ్ల స్థలాలకు పట్టాలు వస్తాయని, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తారని ఎదురుచూస్తున్నారు. నిజానికి బీఆర్‌ఎస్ పాలనా కాలంలో ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్న గుడిసెవాసులకు రాష్ట్రంలో అనేకచోట్ల కాంగ్రెస్ నాయకులు మద్దతునిచ్చారు. అదే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి రావడంతో పేదల ఆశలు బలపడ్డాయి. రాష్ట్రంలో ఇండ్లు, ఇండ్లస్థలాలు లేని పేదలు 30లక్షల మంది ఉన్నారని గత ప్రభుత్వం 'సమగ్ర కుటుంబ సర్వే' ద్వారా తేల్చింది. దీని తీవ్రతను గమనించిన కాంగ్రెస్, ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది.

మహబూబాబాద్, హన్మకొండ ఘటనల తర్వాత సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వ బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని, గృహనిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి సమస్యను పరిష్కరించాలని కోరింది. అక్రమ కేసులన్నీ రద్దు చేయాలని, గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలివ్వాలని, ఇండ్లు కట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు సహాయం చేయాలని సీపీఐ(ఎం) కోరింది. కేసులు రద్దు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చారు. ఇండ్ల స్థలాలు కూడా తప్పకుండా ఇస్తామని చెప్పారు. మరోవైపు జగిత్యాలలోను, కోరుట్లలోను మరింత పకడ్బందీగా పోలీసులు దాడులు చేసారు. అర్ధరాత్రి నాయకులను, కార్యకర్తలను ఇండ్లలో నిద్రలేపి అరెస్టులు చేసారు. అదే సమయంలో గుడిసెల కేంద్రాలను జెసిబిలతో నేలమట్టం చేసారు. పేదల డబ్బులు, సామాన్లు ఏమైనాయో తెలియటంలేదు. అరెస్టు చేసిన నాయకుల మీద మాత్రం హత్యాయత్నం వంటి నేరాలను కూడా మోపారు. పలుకుబడి కలిగిన భూకబ్జాదారులు, రియలెస్టేట్ బ్రోకర్లతో కుమ్మక్కైన పోలీసులు, రెవిన్యూ అధికారులు ఈ దాడులకు పాల్పడ్డారు. అంతటితో ఆగలేదు. తరువాత పెద్దపల్లిలో కూడా నాలుగు గుడిసెల కేంద్రాలను ధ్వంసం చేసేందుకు పథక రచన చేసారు. జగిత్యాల, కోరుట్లలో 21మంది మీద హత్యాయత్నం నేరం మోపారు. ఆరుగురిని 22 రోజులపాటు, మరో ముగ్గురిని 38 రోజుల పాటు జైలుకు పంపారు. బెయిల్ మీద బయటికి రాకుండా కేసు తర్వాత కేసు మోపేందుకు ప్రయత్నించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లెల బాలకృష్ణ, మరో నలుగురు మహిళలతో పాటు 9మందిని జైలుపాలు చేసారు. పరిస్థితి తీవ్రతను పదేపదే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సీపీఐ(ఎం) తెచ్చింది. ముఖ్యమంత్రితో మూడుసార్లు, గృహనిర్మాణ శాఖ మంత్రితో రెండుసార్లు చర్చించింది. మూడేండ్ల పోరాటంలో బీఆర్‌ఎస్ నాయకత్వం పెట్టిన కేసులు ఎత్తివేయవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనలో కూడా కేసులు పెట్టడం సరైంది కాదని చెప్పింది. ఈ అన్ని సందర్భాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ ఆచరణలో కేసులు ఇంకా రద్దు కాకపోగా కొత్తగా కేసులు పెట్టారు. భూ పోరాట సందర్భంగా ఈ మూడేండ్లలో మొత్తం 717మంది మీద 79 కేసులు బనాయించారు. పేదల ఇండ్ల కోసం పోరాడుతున్న నాయకుల మీద హత్యాయత్నం నేరం మోపటం అధికారుల దుర్బుద్ధిని సూచిస్తున్నది. ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వం ఈ కేసులను తక్షణం రద్దు చేయటం సమంజసం.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బస్తీలు, గ్రామాలలో వారం రోజులపాటు అధికారులు ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఒకే అప్లికేషన్‌లో అనేక సమస్యల ప్రస్తావనకు అవ కాశం ఇచ్చారు. కానీ ఇండ్ల స్థలాల సమస్య ఆ లిస్టులో లేదు. సహజంగానే గుడిసెవాసులకు ఆందోళన కలిగించే విష యం. అందుకే తహశీల్దార్ కార్యాలయంలో ఇండ్ల స్థలాల కోసం పేదలు పెట్టుకున్న దరఖాస్తులన్నీ పరిగణనలోకి తీసుకోవాలి.

మూడేండ్లుగా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం అనేక నిర్బంధాలను చవిచూసింది. జక్కలొద్ది తదితర కేంద్రాలలో రౌడీమూకల దాడులను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. ఒకవైపు ఎన్నికల క్యాంపెయిన్ జరుగుతుండగానే మహబూబాబాద్‌లో 18వ సారి గుడిసెల కేంద్రాన్ని ధ్వంసం చేసారు. 10మంది మహిళలను పోలీస్‌స్టేషన్‌లో చిత్రహింసలు పెట్టి జైలుపాలు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 19వసారి కూడా ధ్వంసం చేసారు. వరంగల్‌లోని జక్కలొద్ది (ప్రగతినగర్) కేంద్రం మీద కూడా ఎన్నికల క్యాంపెయిన్ సమయంలోనే బీఆర్‌ఎస్‌కు చెందిన శాసనసభ్యుడు రౌడీమూకలను ఎగదోసి దాడులు చేయించాడు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కొండా సురేఖ పేదలకు మద్దతు ప్రకటించారు. ఇప్పుడు మంత్రి కూడా అయ్యారు. సహజంగానే పేదలకు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నారు.


భూపోరాట కేంద్రాల గురించి అధికారులు, రియలెస్టేట్ బ్రోకర్లతో కుమ్మక్కై అనేకచోట్ల దుష్ప్రచారం చేస్తున్నారు. ఇండ్ల స్థలాల పేరుతో కొందరు డబ్బు వసూళ్లు చేసుకుంటున్నారని, ప్లాట్లు అమ్ముకుంటున్నారని నిందలు మోపుతున్నారు. ఇండ్లు ఉన్న పేదలు కూడా మళ్లీ గుడిసెలు వేస్తున్నారనీ, అమ్ముకోవడం కోసమే ఈపని చేస్తున్నారనీ, ఇతర జిల్లాల నుంచి కూడా వచ్చి గుడిసెలు వేస్తున్నారనీ ఆరోపిస్తున్నారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తేల్చాలని సీపీఐ(ఎం) సవాల్ చేసింది. ఇల్లు లేని పేదలు ఇతర జిల్లాల నుంచి కూడా వచ్చి ఆశపడి గుడిసెలు వేసుకోవచ్చు. ఎవరి జిల్లాలో వారికి ఇండ్ల స్థలాలకు పట్టాలు లేదా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే ఈ సమస్య రాదు కదా! పైగా అర్హులకే ఇవ్వాలని సీపీఐ(ఎం) స్పష్టంగా కోరింది. ఇక అనర్హుల సమస్య ఎందుకొస్తుంది? కొన్నిచోట్ల అధికారులు మరికొన్ని వాదనలు చేస్తున్నారు. జిల్లాలో కూడా ఆ పట్టణం వారికే లేదా ఆ మండలం వారికే పట్టాలు ఇస్తామని అంటున్నారు. ఇది అర్థరహితం. వ్యవసాయేతర పనుల కోసం గ్రామీణ పేదలు పట్టణాలకు వలసలు పోతున్నారు. సహజంగానే అక్కడ స్థిరపడుతున్నారు. వారికి ఇండ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వ బాధ్యత. చెట్లు, పొదలు, చెత్తాచెదారం తొలగించి ఊరవతల గుడిసెలు వేసుకున్న పేదలు పాములు, తేళ్ళతో సహజీవనం చేస్తున్నారు. మంచి నీరు, కరెంటు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక సతమతమవుతున్నారు. పసిపిల్లలు, వృద్ధులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు ఈ గుడిసెవాసుల ఓట్ల కోసం వచ్చారు. ఈ పేదలను ఓటర్లుగా చూసిన నాయకులు వీరిని మనుషులుగా కూడా చూడాలి. వారికి మునిసిపల్, గ్రామపంచాయతీ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించాలి.



ఒకవైపు ఎన్నికల క్యాంపెయిన్ జరుగుతుండగానే మహబూబాబాద్‌లో 18వ సారి గుడిసెల కేంద్రాన్ని ధ్వంసం చేసారు. 10మంది మహిళలను పోలీస్‌స్టేషన్‌లో చిత్రహింసలు పెట్టి జైలుపాలు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 19వసారి కూడా ధ్వంసం చేసారు. వరంగల్‌లోని జక్కలొద్ది (ప్రగతినగర్) కేంద్రం మీద కూడా ఎన్నికల క్యాంపెయిన్ సమయంలోనే బీఆర్‌ఎస్‌కు చెందిన శాసనసభ్యుడు రౌడీమూకలను ఎగదోసి దాడులు చేయించాడు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కొండా సురేఖ పేదలకు మద్దతు ప్రకటించారు. ఇప్పుడు మంత్రి కూడా అయ్యారు. సహజంగానే పేదలకు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నారు.

ఇప్పటికే ఓటమిని ఊహించని బీఆర్‌ఎస్ నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినరోజు నుంచే శాపనార్థాలు పెట్టడం మొదలుపెట్టింది. ఆరు గ్యారంటీల అమలు కోసం వంద రోజులు కూడా ఓపిక పట్టకుండా అసహనం ప్రదర్శించింది. ప్రజలు దీనిని అంగీకరించలేదు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా మాట నిలబెట్టుకోవాలి. గృహ నిర్మాణ శాఖమంత్రిని సీపీఐ(ఎం) నాయకత్వం కలిసినప్పుడు సంక్రాంతి దాటగానే ఇండ్లస్థలాలు కేటాయిస్తామని చెప్పారు. తక్షణం గుడిసెలు వేసుకున్న పేదలకు అక్కడే స్థలం కేటాయించి పట్టాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. పౌరులందరికీ ఇంటి వసతి జీవించే హక్కులో భాగమని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. అందుకే ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్లు, ఇండ్లస్థలాల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి.

రూ.33 వేలా 660 కోట్లు
కేంద్రం ముద్రించిన ఎన్నికల బాండ్లు..
ఆరేండ్లలో బీజేపీకి అందిన విరాళం రూ.6,565 కోట్లు



కాంగ్రెస్‌కు వచ్చింది రూ.1,123 కోట్లే

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల (ఈబీ) పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి...అంటే 2018 నుండి కేంద్ర ప్రభుత్వం రూ.33,660 కోట్ల విలువైన బాండ్లను ముద్రించింది. వీటిలో ఒక్కోటి కోటి రూపాయల విలువ కలిగిన 33 వేల బాండ్లు, ఒక్కోటి పది లక్షల రూపాయల విలువ కలిగిన 26,600 బాండ్లు ఉన్నాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని ఈ నెల 15న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గత సంవత్సరం డిసెంబర్ 29వ తేదీ నుంచి సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకూ ప్రభుత్వం ఒక్కోటి కోటి రూపాయల విలువైన 6,350 బాండ్లను ముద్రించింది. సమాచార హక్కు చట్టం కింద రిటైర్డ్ సైనికోద్యోగి లోకేష్ కే బత్రా అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక వ్యవహారాల విభాగం ఈ మేరకు సమాధానం ఇచ్చింది.

ఎన్నికల బాండ్ల ముద్రణ, కమిషన్ నిమిత్తం ప్రభుత్వానికి రూ.13.94 కోట్లు ఖర్చయ్యాయి. ఎన్నికల బాండ్లను విక్రయించినందుకు కమిషన్ రూపంలో ఎస్‌బీఐకి జీఎస్టీ సహా రూ.12.04 కోట్లు చెల్లించారు. పథకం ప్రారంభమైనప్పటి నుంచి 30 విడతలుగా ఈ బాండ్లను ఎస్‌బీఐ విక్రయించింది. దాతలు లేదా రాజకీయ పార్టీల నుండి ఎలాంటి కమిషన్ తీసుకోలేదు.

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాజకీయ పార్టీల వార్షిక నివేదికలను ఎన్నికల కమిషన్ ఇంకా ప్రచురించనప్పటికీ 2018 మార్చి, ఈ సంవత్సరం జనవరి మధ్య కాలంలో ఈబీల విక్రయం ద్వారా రాజకీయ పార్టీలకు రూ.16,518 కోట్ల నిధులు సమకూరాయి. వీటిలో సగానికి పైగా నిధులు అధికార బీజేపీ ఖాతాకే చేరాయి. 2017-2023 మధ్య కాలంలో బాండ్ల ద్వారా విరాళాల రూపంలో రూ.6,565 కోట్లు అందాయని ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన డిక్లరేషన్‌లో బీజేపీ తెలిపింది. అదే కాలంలో రూ.1,123 కోట్ల విరాళాలతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది.

2019 ఏప్రిల్ 12 నుండి వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేసిన బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ఎస్‌బీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల కమిషన్ ఆ వివరాలను మార్చి 13 లోగా తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రదర్శించాల్సి ఉంటుంది. అయితే ఎస్‌బీఐ తన వద్ద ఉన్న సమాచారాన్ని నిర్దిష్ట నమూనాలో అందజేస్తుందా లేదా అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఫార్మెట్ రూపంలో వివరాలు ఉంటే బాండ్లను కొనుగోలు చేసిన వ్యక్తులు లేదా కంపెనీలు వాటినే రాజకీయ పార్టీలకు అందజేసిందీ లేనిదీ తెలిసిపోతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కార్పొరేట్ సంస్థలు, సంపన్న వర్గాల వారు మాత్రమే రాజకీయ పార్టీలకు బాండ్ల రూపంలో విరాళాలు అందజేశారు. ఎన్నికల సంఘం రికార్డులు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఎందుకంటే దాతలు కొనుగోలు చేసిన బాండ్లలో 94 శాతం వరకూ కోటి రూపాయల విలువ కలిగినవే. అంత పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత కార్పొరేట్ సంస్థలు, సంపన్నులకు కాకుండా ఎవరికి ఉంటుంది?

బిజినెస్

ఏడాదిలో 6 శాతం పెరిగిన సంపన్నులు

- వచ్చే ఐదేండ్లలో 50 శాతం పైకి..
- నైట్‌ఫ్రాంక్ ఇండియా వెల్త్ రిపోర్ట్



ముంబయి: భారత్‌లో పేదలు, మధ్య తరగతి వర్గాలు అధిక ధరలతో ఉన్న ఆదాయాలు కోల్పోతుంటే.. మరోవైపు ధనవంతులు మాత్రం మరింత సంపదను పోగేసుకుంటూ పెరిగిపోతున్నారు. ఇందుకు నైట్ ఫ్రాంక్ ఇండియా సంపద 2024 రిపోర్ట్ నిదర్శనం. దీని ప్రకారం.. గడిచిన 2023 లో దేశంలో అత్యధిక ఆదాయం కలిగిన సంపన్నులు (యూహెచ్‌ఎన్‌డబ్ల్యూ ఐ) 6.1 శాతం పెరిగి 13,262 మందికి చేరారు. వచ్చే ఐదేండ్లలో 2028 నాటికి ఈ సంఖ్య 50.1 శాతం ఎగిసి 19,908కి చేరనుందని అంచనా. కాగా.. ఇదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా సంపన్నుల శాఖ 28.1 శాతం పెరిగి 8,02,891కి చేరొచ్చు. 2023లో 4.2 శాతం పెరిగి 6,01,300 నుంచి 6,26,619కు చేరింది. ప్రపంచ సగటుతో పోల్చితే భారత్‌లో అత్యధిక సంపన్నుల పెరుగుదల శాతం చాలా ఎక్కువగా నమోదవుతోంది.

నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్ ప్రకారం.. ప్రస్తుత ఏడాది 2024లో 90 శాతం మంది భారత సంపన్నులు వారి ఆదాయాల్లో పెరుగుదలను ఆశిస్తున్నారు. వీరిలో 63 శాతం మంది వారి సంపదలో 10 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను కోరుకుంటున్నారు. "ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే భారత్‌లో సంపన్నుల పెరుగుదలకు ఎక్కువ అవకాశాలున్నాయి. దేశంలో రానున్న ఐదేండ్లలో సంపన్నుల సంఖ్యలో 50.1 శాతం పెరుగుదల ఉండొచ్చు. ప్రస్తుత ఏడాదిలో 90 శాతం భారత సంపన్నులు తమ సంపదలో పెరుగుదలను ఊహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్‌లో ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని తగ్గించడం, వడ్డీ రేట్లలో తగ్గింపులు వృద్ధికి దోహదం చేయవచ్చు." అని నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండి శిశిర్ బైజల్ పేర్కొన్నారు.

గడియారాలపైనే మోజు..

భారత సంపన్నుల్లో 12 శాతం మంది ఈ ఏడాది కొత్త నివాసాన్ని కొనుగోలు చేయాలనే ప్రణాళికలో ఉన్నారు. 2023లోనూ అంతే శాతం మంది కొత్త ఇళ్లను కొనుగోలు చేశారు. దేశంలో 13వేల పైగా ఉన్న అత్యంత సంపన్నులు 2.57 గృహాలను కలిగి ఉన్నారని నైట్ ఫ్రాంక్ సర్వేలో తేలింది. లగ్జరీ ఉత్పత్తుల కొనుగోళ్లలో గడియారాలకు ఎక్కువ మంది ప్రాధాన్యత ఇచ్చారు. ఆ తర్వాత కళారూపాలు, ఆభరణాలు, క్లాసిక్ కార్ల కొనుగోలుకు ఎక్కువ ఆసక్తి చూపారు.

రూ.6 లక్షల కోట్ల సంపద ఆవిరి

- రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్ల డీలా
- సెన్సెక్స్ 790 పాయింట్ల పతనం



ముంబయి : దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ సూచీల్లో అమ్మకాల ఒత్తిడి స్టాక్ మార్కెట్లను పడేశాయి. మరోవైపు అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు మరింత ఒత్తిడి ని పెంచాయి. ఈ పరిణామాలతో బుధవారం తుదకు బీఎస్ఈ సెన్సెక్స్ 790 పాయింట్లు లేదా 1.08 శాతం పతనమై 72,304కు పడిపోయింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ నిఫ్టీ 247 పాయింట్లు కోల్పోయి.. 21,951 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 72,222, నిఫ్టీ 21,916 కనిష్టాలను చవి చూశాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. దీంతో ఆ మొత్తం ఇన్వెస్టర్ల సంపద ఆవిరయినట్లయ్యింది. బీఎస్ఈ మార్కెట్ విలువ రూ.386 లక్షల కోట్లకు తగ్గింది.

బీఎస్ఈలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 1.8 శాతం, 1.9 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. నిఫ్టీలో మీడియా, రియాల్టీ, లోహ, పీఎస్‌యూ బ్యాంకింగ్ స్టాక్స్ 2 శాతం నుంచి 3.5 శాతం మేర క్షీణించాయి. ఇతర రంగాల సూచీలన్నీ 1.5 శాతం మేర పతనమయ్యాయి. సెన్సెక్స్‌లో హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ క్షీణతను చవి చూశాయి. ఆసియా, పసిఫిక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపారు.

జాగల్‌తో ఈజీమైట్రిప్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : ఫిన్‌టెక్ సేవల సంస్థ జాగల్ ప్రీపెయిడ్ ఓసియన్ సర్వీసెస్‌తో ఈజీమైట్రిప్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. దీంతో తమ సంస్థకు ట్రావెల్, వ్యయాల నిర్వహణ పరిష్కారాలను జాగల్ అందించనుందని పేర్కొంది. ప్రయాణ సమయంలో వాస్తవ ఖర్చులను అంచనా వేయడానికి వీలుంటుందని పేర్కొంది. వ్యయాల పొదుపు, ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదం చేయనుందని ఈజీమైట్రిప్ పేర్కొంది.

శ్రీలంక శీతల పానియాల కంపెనీతో రిలయన్స్ జట్టు



న్యూఢిల్లీ : శ్రీలంకకు చెందిన ఎలిఫ్యాంట్ హౌస్ శీతలపానయాల కంపెనీతో రిలయన్స్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రకటిం చింది. దీంతో మరిన్ని కూల్ డ్రింక్స్‌ను తీసుకురావాలని నిర్దేశించుకున్నట్లు తెలిపింది. ఇప్పటికే కాంపా కోలా, సోస్యో తదితర బ్రాండ్లతో రిలయన్స్ శీతల పానియాలను విక్రయిస్తోంది. ఎలిఫ్యాంట్‌తో జట్టు కట్టడం ద్వారా రిలయన్స్ బేవరేజ్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను విస్తరించడమే కాకుండా.. కొత్త ఉత్పత్తులను భారతీయ వినియోగదారులకు అందించాలని నిర్దేశించుకున్నట్లు తెలిపింది. ఎలిఫ్యాంట్ హౌస్ తన పోర్టుఫోలియోలో నెక్టో, క్రీమ్ సోడా, ఇజిబి, ఆరెంజ్ బార్లీ, లెమనేడ్ తదితర శీతల పానియాలను కలిగి ఉంది.

సునీల్ మిట్టల్‌కు బ్రిటన్ నైట్‌హుడ్ అవార్డ్



న్యూఢిల్లీ: భారతీ ఎంటర్ ప్రైజెస్ అధినేత సునీల్ భారతీ మిట్టల్‌కు బ్రిటన్ ప్రభుత్వం అత్యున్నత పురస్కారం ప్రకటించింది. ఆ దేశ ప్రతిష్టాత్మక పురస్కారమైన నైట్‌హుడ్‌తో సత్కరిం చింది. కింగ్ ఛార్లెస్ 3 చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న తొలి భారతీయుడుగా సునీల్ మిట్టల్ నిలిచారు. తనకు ఈ అవార్డు దక్కడం గౌరవంగా భావిస్తున్నానని మిట్టల్ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.

కొత్త ఆవిష్కరణల వైపు విద్యార్థులు అడుగులేయాలి

- దక్షిణ మధ్య రైల్వే సీఈ ప్రదీప్ గుప్త

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే కొత్త ఆవిష్కరణల వైపు అడుగులేయాలని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ బ్రిడ్జ్ ఇంజినీర్ ప్రదీప్ గుప్త అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లోని సర్వే ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గుప్త మాట్లాడుతూ అభివద్ధి చెందిన దేశాలపై ఆధారపడకుండా స్వదేశీ సాంకేతికతను మరింత వేగంగా అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు తమదైన పాత్ర కృషి చేయాలని సూచించారు. సైన్స్ ఎన్నో సవాళ్లతో కూడుకున్నదైనప్పటికి నిబద్ధతతో అధ్యయనం చేసి తమ లక్ష్యాలను అందుకోవాలని కోరారు. సాంకేతిక కార్యకలాపాలు, జియో-స్పేషియల్ పరిశ్రమల్లో అభివద్ధి పరికరాలు, తాజా సర్వేయింగ్ మ్యాపింగ్ సాధనాలను ఎగ్జిబిషన్లో ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేఆఫ్ ఇండియా అధికారులు డాక్టర్ ఎంకె. స్టాలిన్, ఎస్‌వి.సింగ్, జి.వరుణ్‌కుమార్, పంకజ్ మిశ్రా, టిపి. మాలిక్, నగరంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక దృష్టితో విద్యా విధానం మారాలి

తెలుగు అత్యంత లలితమైన భాష

రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్

- ఘనంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం



నవతెలంగాణ-కల్చరల్

మారుతున్న కాలానికి అనుగుణంగా తరగతి గది నుంచి సాంకేతిక ప్రపంచ దృష్టితో విద్యా విధానం మారాలని రాష్ట్ర గవర్నర్ డా.తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఇందుకు అనుగుణంగానే నూతన విద్యావిధానం -2020ను కేంద్రం ప్రభుత్వం తెచ్చిందన్నారు. విద్యావంతులు కావటానికి సులువు దారులు ఉండవని లక్ష్య శుద్ధిగా కృషి చేయటమే ఏకైక మార్గం అని చెప్పారు. హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన వేదికపై బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రనాట్య గురువు కళా కృష్ణకు గౌరవ డాక్టరేట్, విశ్వవిద్యాలయం పట్టభద్రులకు ఎంఫిల్, పీహెచ్‌డీలు, స్వర్ణ పతకాలను బహూకరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. మాతృ భాష ఆత్మగౌరవం పెంచుతుందని చెప్పారు. దేశ భాషల్లో తెలుగు అత్యంత లలితమైన భాష అని, మాట్లాడటం, వినడంలో ఆసక్తి కలిగిస్తుందని అన్నారు. ఇతర భాషల వారికి తెలుగు భాషా పరిమళం చేరాలన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా చిన్న చిన్న పుస్తకాలు విశ్వవిద్యాలయం ద్వారా ముద్రిస్తామని గవర్నర్ తెలిపారు. విశ్వ విద్యాలయం నుంచి పట్టా పొందిన వారు వారి రంగాల్లో అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్‌రావు మాట్లాడుతూ.. బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణ.. సేవ ద్వారా తెలుగు భాష సంస్కృతి, సాహిత్యం, చరిత్రల పరిరక్షణ, అభివృద్ధికి విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని చెప్పారు. విశ్వవిద్యాలయంలో 30 బోధన అంశాలు, 52 సర్టిఫికేట్ డిప్లొమా, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పరిశోధన విభాగాలు రెగ్యులర్‌గానే కాక కొన్ని సాయంకాలపు కోర్సుల బోధన జరుగుతుందని తెలిపారు. గ్రంథ ప్రచురణ చేయడంలో అంబేద్కర్ ప్రసంగాలు, రచనలు కూడా ఉన్నా యని వివరించారు. విశ్వవిద్యాలయం ప్రధాన బ్రాంచ్‌ని బాచుపల్లికి తరలించినా నాంపల్లి ప్రాంగణంలో డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులు ఉప కేంద్రంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న కళా కృష్ణ స్నాతకోపన్యాసం చేస్తూ.. గురుముఖంగా గురుకులాలలో నేర్చుకునే లలితకళలు ఆశ్రమాలు దాటి విద్యాలయాలు, విశ్వవిద్యాలయ లకు చేరటం గొప్ప మార్పు అన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరి జ్ఞానంతో నృత్య కళా రంగాలలో అధ్యయనం సులువు అవుతుందన్నారు. సంప్రదాయ కళలను డిజిటల్ రూపంలో సంరక్షించి భావితరాలకు అందజేయాలని కోరారు.

1189 మందికి డిగ్రీలు, 78 మందికి ఎంఫిల్, పీహెచ్‌డీలు, 30 మందికి ఎంఫిల్ పీహెచ్‌డీలకు స్వర్ణ పతకాలను, వివిధ విభాగాలలో మరో 31 మందికి కూడా స్వర్ణ పతకాలు బహుకరించారు. రిజిస్టర్ ఆచార్య భట్టు రమేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయంలో విఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు పేరిట వంశీ ఆర్ట్స్ అధినేత రామరాజు ఏర్పాటు చేసిన తొలి స్వర్ణ పతకం ఎంఏ సంగీతంలో అత్యధిక మార్కులు పొందిన మొహమ్మద్ లాయక్ అహ్మద్ అందుకున్నారు.

గవర్నర్‌కు అయోధ్య స్టాంపులు అందజేత



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అయోధ్య రామజన్మభూమి ఆలయంపై తపాలాశాఖ ముద్రించిన ప్రత్యేక స్టాంపుల్ని గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌కు తెలంగాణ శాఖ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి అందచేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తరఫున బుధవారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన గవర్నర్‌కు వీటిని అందచేశారు. గతనెల 18వ తేదీ ప్రధానమంత్రి మోడీ అయోధ్యలో విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా దీనిపై తపాలాశాఖ ప్రత్యేకంగా ఆరు స్టాంపుల్ని ముద్రించిన విషయం తెలిసిందే. వీటిని ఆరోజు ప్రధాని ఆవిష్కరించారు. సరయూనది నుంచి తీసిన నీరు, ఆయోధ్య మట్టితో పాటు బంగారు రేకు, గంధపు చెక్క సువాసన వంటి ప్రత్యేక లక్షణాలతో ఆరు స్టాంపుల మినియేచర్ షీట్‌ను పోస్టల్ శాఖ ముద్రించిన విషయం తెలిసిందే. ఈ షీట్‌తో పాటు రామాయణంపై విడుదల చేసిన ఫిలాటెలిక్ మెటీరియల్ "రామాయణ సాగా ఆఫ్ శ్రీరామ్, ఎ జర్నీ త్రూ స్టాంప్స్" పుస్తకాన్ని కూడా ఆయన గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తపాలాశాఖ సేవల్ని కొనియాడారు.

సోలార్‌పై పోస్టల్‌శాఖ సర్వే

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ప్రధాన మంత్రి సూర్య ఘర్- ముఫ్త్ బిజిలీ యోజన పథకం' అమలు కోసం పోస్టల్‌శాఖ సర్వే నిర్వహిస్తున్నదని తపాలాశాఖ సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ తెలిపారు. ఈ స్కీం ద్వారా ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకునే అర్హులైన కోటి మంది లబ్దిదారులకు 300 యూనిట్ల వరకు ప్రతి నెల ఉచిత విద్యుత్ అందిస్తారని తెలిపారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ఖర్చులో దాదాపు 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందాలనేకునే వారి వివరాలను సేకరించేందుకు పోస్టల్ శాఖ చేస్తున్న సర్వేలో ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సమీపంలోని పోస్ట్ ఆఫీస్ లేదా పోస్ట్ మ్యాన్‌ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

శాస్త్ర ప్రగతే.. దేశ ప్రగతి

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. కోయ వెంకటేశ్వరరావు
- విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ- జూబ్లీహిల్స్/సిటీబ్యూరో

శాస్త్రం ప్రగతే దేశ ప్రగతి అని, దేశంలో శాస్త్రరంగాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యార్థులు శాస్త్రీయ దృకృథాన్ని పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ దిశగా జేవీవీ కృషి చేస్తోందని చెప్పారు. బుధవారం జన విజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. జూబ్లీహిల్స్ కమిటీ అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షత వహించారు. అలాగే, జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ, రాజాబహదూర్ వెంకట్రామ్‌రెడ్డి ఫార్మసీ మహిళా కళాశాల సంయుక్తంగా కళాశాలలో సైన్స్ సంబురాలు నిర్వహించాయి.

విజ్ఞాన జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో ముఖ్య ఉపన్యాసకులుగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సైన్స్ మన జీవన గమనానికి, గమ్యానికి దోహదపడుతుందన్నారు. ప్రకృతి, సమాజాన్ని గురించిన నియమాలను అవగాహన చేసుకోవాలన్నారు. సైన్స్‌కు సంబంధించిన వాస్తవాలను అనుభవాల ద్వారా సృజాత్మకతను పెంపొందించే విధంగా, ప్రయోగాల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నేడు కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు మిడి మిడి జ్ఞానంతో అశాస్త్రీయ ప్రచారాలు చేస్తూ సైన్స్‌ను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి భావవాద అశాస్త్రీయమైన ప్రచారాలు, మూఢ నమ్మకాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కొన్ని గట్టి చట్టాలు అమలు చేయాలని.. అందులో ప్రజలను, విద్యార్థులను భాగస్వాములుగా చేయాలని కోరారు. సీనియర్ నాయకులు మోహన్ మాట్లాడుతూ.. సృష్టి క్రమాన్ని, జీవ పరిణామాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చదివి.. పిల్లలకు వివరిస్తూ సైన్స్‌ను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రశ్నించే స్వభావం ఏర్పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఎస్.జితిన్ ప్రసాద్, విజ్ఞాన్ జ్యోతి పబ్లిక్ స్కూల్ సీనియర్ ప్రిన్సిపాల్ జె.అరుణ కుమారి పాల్గొన్నారు.

ఫార్మసీ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడారు. సూడో సైన్స్ ప్రజలను అంధకారంలోకి నెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల్లో చిన్నప్పటి నుంచే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించాలన్నారు. శాస్త్రీయ ఆలోచనలు సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాయని చెప్పారు. నేటి పాలకులు సైన్స్ ప్రయోగాలను ప్రోత్సహిస్తేనే సైన్స్ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సైన్స్ రంగానికి కేటాయింపులు మరింత పెంచాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సుమకాంత్ మాట్లాడుతూ.. సమాజంలో మూఢనమ్మకాలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులంతా శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర నాయకులు ఎస్పీ లింగస్వామి, వెంకట్, ఆర్‌బీవీఆర్ ఫార్మసీ మహిళా కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ ఎం.విజయ భార్గవి, అధ్యాపకులు అనుశ్రీ, అపర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 19న డాక్ అదాలత్

- వినియోగదారుల సేవలు మాత్రమే...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తపాలాశాఖకు సంబంధించి వినియోగదారుల సమస్యల్ని పరిష్కరించేందుకు మార్చి 19వ తేదీ డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ తెలంగాణ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ రంగారావు తెలిపారు. ఈ అదాలత్‌లో కేవలం వినియోగదారుల సమస్యల్ని మాత్రమే స్వీకరిస్తారనీ, పోస్టల్ ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ మేటర్స్, పెండింగ్ సమస్యలు, కోర్టుల్లో ఉన్న కేసులను స్వీకరించబోరని స్పష్టం చేశారు. వినియోగదారులు తమ సమస్యల్ని మార్చి 8వ తేదీ లోపు హైదరాబాద్‌లోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్, తెలంగాణ సర్కిల్‌కు రాతపూర్వకంగా అందచేయాలని కోరారు. తమ ఫిర్యాదుల్లో తప్పనిసరిగా చిరునామా, ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్‌ను రాయాలనీ, ఆన్‌లైన్‌లో జరిగే సమావేశానికి సంబంధించిన లింక్‌ను దానికి పంపుతామని వివరించారు.

బీఆర్ఎస్‌కు ఒక్కసీటూ రాదు

- పోటీచేసేందుకే ఎవ్వరూ ముందుకు రావట్లేదు
- కాంగ్రెస్ అధిష్టానానికి ఏటీఎంలా తెలంగాణ :

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదనీ, ఆ పార్టీ నుంచి పోటీచేసేందుకు కూడా అభ్యర్థులు ముందుకు రావడం లేదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఆర్థిక వనరులు అందించేందుకు తెలంగాణ ఒక ఏటీఎంలాగా మారిందని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో, పాతబస్తీలో జరిగిన విజయ సంకల్ప యాత్రలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య మార్పులు రాబోతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల గారడీతో గెలిచిందనీ, ఇప్పుడు పథకాల అమలుకు షరతులు పెట్టి కొందరికే ఇచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ గ్యారంటీలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేస్తుందని ఎద్దేవా చేశారు. రెండు నెలలైనా రుణమాఫీ గురించి ఎందుకు మాట్లాడటం లేదని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికార ప్రతినిధికే భంగపాటు ఎదురైందనీ, తెలంగాణలోనూ తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం ఉందని చెప్పారు. రాష్ట్రంలో సీఎం, మంత్రులు నోటికొచ్చినట్టు మాట్లాడటం తగదని హితవు పలికారు. ఎంపీ ఎన్నికల్లో గెలుపు గుర్రాలనే బరిలోకి దింపుతామన్నారు. వ్యాపారులకు, బడాబాబులకు కొమ్ముకాచే ఎంఐఎం పార్టీకి తగిన బుద్ధి చెబుతామనీ, ఎంఐఎం కంచుకోట అయిన హైదరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముస్లింలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగితే తమకు నష్టమనే ఉద్దేశంతోనే పాతబస్తీకి మెట్రో రాకుండా ఎంఐఎం అడ్డుకుంటున్నదని విమర్శించారు.

ప్రజల చూపు ఓటీటీ వైపు

వీటి సేవలను పొందుతున్న వారి సంఖ్య అధికం

- ఇంటర్నెట్ వినియోగంలో గ్రామీణం టాప్
- ఈ సంఖ్య 53 శాతం మందికి పైగానే :తాజా నివేదిక



న్యూఢిల్లీ : కరోనా తర్వాత భారత్‌లో ఓటీటీ(ఓవర్ ది టాప్) ప్రభావం పెరిగిపోయింది. ఓటీటీకి అలవాటైన దేశంలోని ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య అధికంగానే ఉన్నది. భారత్‌లో 86 శాతం మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఓటీటీ ఆడియో, వీడియో సేవలను ఆస్వాదిస్తున్నారు. ఇది దేశంలో ఇంటర్నెట్‌కు అత్యధిక వినియోగ వేదికగా మారిందని ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్, మార్కెటింగ్ డేటా అండ్ అనలిటిక్స్ కంపెనీ కాంటార్ నివేదిక స్పష్టం చేసింది. లక్షద్వీప్ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 90,000 కుటుంబాల నుంచి వచ్చిన ఇన్‌పుట్‌ల ఆధారంగా తయారైన నివేదికను ప్రస్తుతం కొనసాగుతున్న ఇండియా డిజిటల్ సమ్మిట్ 2024లో విడుదల చేశారు.

నివేదిక సమాచారం ప్రకారం.. స్మార్ట్ టీవీ, స్మార్ట్ స్పీకర్లు, ఫైర్‌స్టిక్‌లు, క్రోమ్‌కాస్ట్‌లు పెరగటం ద్వారా డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ సేవల పెరుగుదలకు బలం చేకూరింది. 2021 నుంచి 2023 వరకు 58 శాతం వృద్ధి చెందింది. ఎందుకంటే ఎక్కువ మంది ఇంటర్నెట్-ఓన్లీ పరికరాల ద్వారా (20.8 కోట్లు) వీడియో కంటెంట్‌ను పొందుతున్నారు. గ్రామీణ వినియోగదారులు 50 శాతం మందికి పైగా ఓటీటీ సర్వీసులను వాడుకుంటున్నారు.

ఓటీటీ తర్వాత ఇంటర్నెట్ రెండో, మూడో అత్యంత ప్రజాదరణ పొందిన వినియోగ-కేసులు కమ్యూనికేషన్లు, సోషల్ మీడియాలు ఉన్నాయి. 2023 నాటికి దేశంలో 82.3 కోట్ల మందికి పైగా క్రియాశీల ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు. 44.2 కోట్ల మందితో గ్రామీణ వినియోగదారులు మెజారిటీగా ఉన్నారు. మొత్తం యూజర్ బేస్‌లో 53 శాతానికి పైగా ఉన్నారు.

లింగం ఆధారంగా చూస్తే.. ఇంటర్నెట్ వినియోగదారుల యొక్క స్త్రీ-పురుష నిష్పత్తి 2015లో 71:29 నుంచి 2023లో 54:46కి పెరిగింది. 57 శాతం మంది వినియోగదారులు తమ స్థానిక భాషల్లో కంటెంట్‌ను యాక్సెస్ చేయడానికి ఇష్టపడుతున్నారు. తమిళం, తెలుగు, మలయాళం కంటెంట్‌లకుబలమైన భాషా ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. అత్యల్ప ఇంటర్నెట్ యూజర్ బేస్ ఉన్న రాష్ట్రాలు ఇప్పుడు వేగవంతమైన వృద్ధి రేటును కలిగి ఉన్నాయి.

ఎన్డీయే కూటమి బలహీనపడుతోంది

- సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్డీయే కూటమి బలహీనపడుతోందని, మరోపక్క ఇండియా కూటమి బలపడుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో నితీష్ కుమార్ పోయినా కూటమి బలోపేతం అవుతోందని, బీజేపీకి వ్యతిరేకంగా తమ పోరాటం ఉంటుందని తెలిపారు. కేరళలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే పోటీ చేస్తాయని, అక్కడ ఎవరు గెలిచినా కేంద్రంలో బీజేపీ రాకూడదనే తమ వైఖరి అని అన్నారు. ప్రజా సమస్యలను వదిలేసి ప్రధాని రాజకీయాలు మాట్లాడుతున్నారని, రైతులు ఆందోళనలో ఉంటే జంతువులను వేటాడినట్లు వేటాడుతున్నారని విమర్శించారు. అన్నదాతలపై యుద్ధం సరికాదని హితవు పలికారు. రాముడిని, కృష్ణుడిని అడ్డంపెట్టుకుని ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేవుళ్లను కలిసే మోడీ సమస్యల్లో ఉన్న ప్రజలను ఎందుకు కలవరు అని ప్రశ్నించారు. విగ్రహాలు తెచ్చానని గొప్పలు చెప్పుకునే మోడీ, లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వాళ్లను ఎందుకు వెనక్కి తీసుకురాలేకపోతున్నాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజలకు మేలు చేసి ఉంటే ఇన్ని జిమ్మిక్కులు చేయాల్సిన అవసరం వచ్చేదికాదని అన్నారు. అడ్మినిస్ట్రేషన్‌ను ఉపయోగించుకొని ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

నవతెలంగాణ

సీఎంను కలిసిన మీడియా అకాడమి చైర్మెన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సీఎం ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.

వీసీల నియామకాల్లో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎంఆర్‌పీఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు సంబంధించిన వీసీల నియామకాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, నాయకులు కొమ్ము శేఖర్, బిక్షపతి, డప్పు మల్లికార్జున్, సతీశ్ తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. వీసీల నియామకాలకు ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని తెలిపారు. పదేండ్లలో పాలకులు చూపిన వివక్ష వల్ల పరిపాలన పరమైన అనుభవం ఉన్నా మాదిగ ప్రొఫెసర్లు వీసీ పదవులకు నోచుకోలేదని పేర్కొన్నారు. విద్యారంగ పదవుల నియామకాల్లో వారికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రజాపాలనను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఆ సామాజిక తరగతులకు అన్ని రకాల అర్హతలు, పరిపాలన సామర్థ్యం, విశ్వవిద్యాలయ వ్యవస్థ మీద సంపూర్ణ అవగాహనతోపాటు సాంకేతిక పరిజ్ఞానం, విద్యార్థులతో సంబంధం ఉన్న వారున్నారని వివరించారు. అందువల్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా మాదిగలకు వీసీలుగా అవకాశం కల్పించాలని కోరారు.

ఆస్తిపన్ను బకాయిలుపై వడ్డీ మినహాయింపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆస్తిపన్ను బకాయిలపై 90 శాతం వడ్డీని మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వన్ టైం సెటిల్‌మెంట్ స్కీం పేరుతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)తో పాటు రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలకూ ఈ మినహాయింపు వర్తిస్తుందని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎమ్ దాన కిషోర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఎండలు పెరుగున్నాయ్

- 37 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు
- ఈ వారం మరింత పెరిగే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫిబ్రవరి మాసంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. వచ్చే వారంలో రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని పేర్కొన్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో 37 డిగ్రీలకుపైగా పగటి ఉష్ణోగ్రత నమోదైంది. చాలా జిల్లాల్లో 36 డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న పరిస్థితి నెలకొంది. సాధారణం కంటే ఒకటి, రెండు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. గాలిలో తేమ తగ్గడంతో ఉక్కపోత తీవ్రంగా ఉంటున్నది.

కూలీల ఆటోను ఢీకొన్న బస్సు

- నలుగురు మహిళల మృతి



నవతెలంగాణ-మోతె

మిరప ఏరేందుకు ఆటోలో వెళ్తున్న కూలీలను బస్సు ఢీకొట్టడంతో నలుగురు మృతిచెందారు. ఈ ఘటన బుధవారం సూర్యాపేట జిల్లా మోతె మండలం హుసేనాబాద గ్రామంలో జరిగింది. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మునగాల మండల పరిధిలోని రామసముద్రం గ్రామానికి చెందిన కందుల నాగమ్మ(60), చెవుల నారాయణమ్మ(62), రెమిడాల సౌభాగ్యమ్మ(60), రేపాల గ్రామానికి చెందిన పోగుల అనసూయమ్మ(70) మోతె మండలంలోని హుసేనాబాదలో మిరప ఏరడానికి బయల్దేరారు. కేశవాపురం వెళ్లే మార్గంలో ఉన్న అండర్‌పాస్ వద్ద ఆటోను ఖమ్మం జిల్లా మధిర డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు ఢీకొట్టింది. దాంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరొకరు సూర్యాపేట ఏరియాస్పత్రి లో చికిత్స పొందుతూ చనిపోయారు. మృతదేహాలకు ఏరియాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం పోలీసులు బంధువులకు అప్పగించారు. బాధితురాలు బెల్లంకొండ స్రవంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేడారంలో ఘనంగా తిరుగువారం పండుగ

- ముగిసిన మేడారం మహా జాతర ఘట్టం



నవతెలంగాణ -తాడ్వాయి


ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క - సారలమ్మ పూజారులు బుధవారం తిరుగువారం పండుగను ఘనంగా నిర్వహించారు. దాంతో మేడారం మహాజాతర ఘట్టం పూర్తిగా ముగిసినట్టు పూజారులు ప్రకటించారు. ఆదివాసీ పూజారులు దేవాలయాలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వాటికి తాళాలు వేశారు. కాగా తిరుగువారం సందర్భంగా మేడారంలో భక్తుల రద్దీ నెలకొంది. జాతరలో కీలక ఘట్టమైన సమ్మక్క వన ప్రవేశంతో జాతర శనివారం పరిసమాప్తమైంది. మేడారం గద్దెపై నుంచి చిలకలగుట్టకు సమ్మక్క చేరుకుంది. కన్నెపల్లికి సారలమ్మ, పూనుగొండ్లకు పగిడిద్దరాజు, కొండాయికి గోవిందరాజు పయనమయ్యారు. వన దేవతలు గద్దెలు విడిచే సమయంలో మేడారంలో వర్షం కురవడం విశేషం. వర్షాన్ని శుభ సూచకంగా భావించిన భక్తులు జయజయ ధ్వానాలు చేస్తూ అమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. తిరుగువారం మేడారం జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వనదేవతలకు మొక్కులు చెల్లించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు.

ఎన్నికల కోడ్‌కు ముందే సీఏఏ ?

ఇస్లామిక్ దేశాల నుంచి వలస వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం

మతాన్ని నిరూపించే పత్రాన్ని సమర్పించాలి

- మతపరమైన వేధింపులపై ఆధారాలు అవసరం లేదు
- 15 రోజుల్లో నిబంధనలు నోటిఫై అవుతాయి : హోం శాఖ వర్గాలు



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుకు సంబంధించిన నిబంధనల ను ప్రకటించే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని 2019లోనే పార్లమెంట్ ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై దేశంలోని కొన్ని ప్రాంతాల్లో నిరసనలు వ్యక్తమ య్యాయి. రానున్న పదిహేను రోజుల్లోనే సీఏఏ అమలు నిబంధనలను నోటిఫై చేయవచ్చునని హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. 'నేను కచ్చితమైన తేదీని చెప్పలేను. కానీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందే నిబంధనలను నోటిఫై చేస్తాము' అని హోం శాఖ అధికారి ఒకరు తెలిపారు.

ఎన్నికల తేదీలను ప్రకటించిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుంది. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. సీఏఏను నాలుగు సంవత్సరాల క్రితమే ఆమోదించినప్పటికీ నిబంధనలను నోటిఫై చేయకపోవడంతో అది అమలుకు నోచుకోలేదు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుండి వలస వచ్చిన ముస్లిమేతరులు భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారులు హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, బౌద్ధులు అయి ఉండాలి. పైన తెలిపిన మూడు ఇస్లామిక్ దేశాల్లో ఈ మతాలకు చెందిన వారు వేధింపులకు గురవుతున్నారని అభిప్రాయపడుతున్న ప్రభుత్వం వారికి పౌరసత్వం మంజూరు చేయాలని భావిస్తోంది.

దరఖాస్తుదారులు 2014 డిసెంబర్ 31వ తేదీకి ముందు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుండి భారత్‌కు వలస వచ్చారని ధృవీకరించేందుకు ఏయే పత్రాలు అవసరమవుతాయన్న విషయాన్ని నిబంధనల్లో నోటిఫై చేస్తారు. ఆ పత్రాన్ని భారత ప్రభుత్వం జారీ చేసి ఉండాలి. అది 2014 డిసెంబర్ 31 లోగా పొంది ఉండాలి. 'ఉదాహరణకు ఎవరైనా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని అనుకోండి. అతను తన మతాన్ని ప్రకటించాల్సి ఉంటుంది. ఎవరైనా 2014 డిసెంబర్ 31వ తేదీకి ముందు ఆధార్ పొంది ఉండి, చట్టంలో ప్రభుత్వం నిర్దేశించిన ఆరు మతాలలో ఏదైనా ఒక దానికి తాను చెంది ఉన్నానని ప్రకటించి ఉంటే దానిని కూడా అంగీకరిస్తారు. అదే విధంగా మతాన్ని సూచించే ఏ పత్రమైనా ఆమోదయోగ్యమే' అని హోం శాఖ వర్గాలు వివరించాయి.

సీఏఏ కింద దరఖాస్తులు సమర్పించడానికి కాలపరిమితి నిర్ణయించాలన్న అసోం డిమాండ్‌ను కూడా అంగీకరించవచ్చునని హోం శాఖ వర్గాలు తెలిపాయి. దరఖాస్తు చేసుకునేందుకు మూడు నెలల గడువు ఇస్తే సరిపోతుందని అసోం అభిప్రాయపడుతోంది. మతపరమైన వేధింపులకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని నిబంధనల్లో పొందుపరచకపోవచ్చు. ఎందుకంటే దేశంలోకి వలస వచ్చిన వారందరూ వేధింపులకు గురైన వారేనని లేదా వేధిస్తారేమోనన్న భయంతో వచ్చిన వారేనని ప్రభుత్వం భావిస్తోంది.

లోక్‌సభ ఎన్నికల లోగానే సీఏఏను అమలు చేస్తామని పలువురు కేంద్ర మంత్రులు ఇటీవలి కాలంలో ప్రకటిస్తు న్నారు. పశ్చిమ బెంగాల్‌లో గత సంవత్సరం డిసెంబర్ 26న కేంద్ర హోం మంత్రి అమిత్ షా బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'సీఏఏపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వలసవాదులను తరచుగా తప్పుదోవ పట్టిస్తున్నారు. మీకు స్పష్టం చేస్తున్నాను. సీఏఏను అమలు చేసి తీరతాం. దానిని ఎవరూ ఆపలేరు. ప్రతి వారికీ పౌరసత్వం లభిస్తుంది. అందుకు మా పార్టీ కట్టుబడి ఉంది' అని చెప్పారు.

మానవ జీవన ప్రమాణాల మెరుగుదలకు శాస్త్రం

సైన్స్‌ను కెరీర్‌గా ఎంచుకోండి

- నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ గ్రెగ్ ఎల్.సెమెంజా
- గీతంలో 'భారతదేశ అభివృద్ధి కోసం దేశీయ పరిజ్ఞానం'పై సదస్సు



నవతెలంగాణ-పటాన్‌చెరు

సైన్స్ (శాస్త్రం) ఎన్నో ఆవిష్కరణలకు బాటలు వేసి, మానవ జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతోందని, దానిని కెరీర్‌గా చేసుకోవాలని వర్ధమాన శాస్త్రవేత్తలు, నోబెల్ బహుమతి గ్రహీత, జాన్స్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్లోని జెనెటిక్ మెడియన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగ్ ఎల్.సెమెంచాతో సూచించారు. 'రా' ఆవిష్కరణను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'భారతదేశ అభివృద్ధి కోసం దేశీయ పరిజ్ఞానం'పై నిర్వహించిన సదస్సులో గ్రెగ్ మాట్లాడుతూ.. తన పాఠశాల రోజులు, విద్యా బుద్ధులు నేర్పి ఎదిగేందుకు ఊతమిచ్చిన తన అభ్యసకురాలు డాక్టర్ రోజన్ ఎస్. నెల్సన్‌ను గుర్తు చేసుకున్నారు. ముందుగా ఒక ఆలోచనతో ముందు కొచ్చినప్పుడు దాన్ని పరీక్షించాలని, దానికి తమలోని సృజనాత్మకతతో పాటు శాస్త్రీయ ఆలోచనలు అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. తన పరిశోధన నోబెల్ బహుమతి పొందిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. శరీరంలో ఆక్సిజన్ స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రోటీన్ హెస్టోని ప్రేరేపించగల కారకాన్ని కనుగొనడానికి దారితీసిన సంచలనాత్మక పరిశోధనను విశదీకరించారు. అంతర్ విభాగ జ్ఞానాన్ని మార్పిడి చేసుకునే, సహకార వేదికలుగా తోడ్పడే సెల్ కల్చర్ ల్యాబ్, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంట్ ఫెసిలిటీ ల్యాబ్‌లను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు.

సుస్థిర భవిష్యత్తు కోసం హరిత కార్యక్రమంగా ఒక మొక్కను నాటారు. ఆ తరువాత కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. తొలుత భారత శాస్త్ర, సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌ను పరిచయం చేయడంతో పాటు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిం చారు. గీతం హైదరాబాద్ ఆదనపు ప్రొఫెసర్ డీఎస్. రావు, డాక్టర్ గ్రెగ్‌ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఎపిస్టెమో వికాస్ లీడర్ షిప్ స్కూల్, కానరి గ్లోబల్ స్కూల్, డీపీఎస్-మియా పూర్, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నే షనల్ స్కూల్ - కీసర, జెనెసిస్ ఇంటర్నేషన్ స్కూల్ (మూడు శాఖలు), పయనీర్స్ ఇంటర్నేషన్ స్కూల్, రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి ఎనిమిది విభిన్న పాఠశాలల నుంచి దాదాపు 800 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ గ్రెగ్‌ను అడిగి పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పిటిషన్‌పై విచారణ మార్చి 13కు వాయిదా

- ఇరుపక్షాలు తుది వాదనలకు సిద్ధం కావాలని సుప్రీంకోర్టు ఆదేశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


ఢిల్లీ లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థలు తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. అలాగే ఆనాడు చేపట్టే తుది విచారణకు సిద్ధం కావాలని ఆదేశించింది. లిక్కర్ స్కాంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తనకు జారీ చేసిన సమన్లు రద్దు చేయాలని కోరుతూ గతేడాది మార్చిలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సతీమణి నళిని చిదంబరం, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీల పిటిషన్లతో ట్యాగ్ చేసింది. ఈ పిటిషన్లు బుధవారం జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన ధర్మాసనం ముందు జాబితా అయ్యాయి.

అయితే ఇతర పిటిషన్లపై విచారణతో సమయం లేకపోవడంతో కవిత పిటిషన్ ధర్మాసనం ముందు రీచ్ కాలేదు. కాగా కవిత తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కవిత పిటిషన్ విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే ఈడీ మళ్లీ నోటీసులు ఇచ్చిందని, కావున పిటిషన్ పై త్వరగా విచారణ చేట్టాలని కపిల్ సిబల్ అభ్యర్థించారు. తదుపరి విచారణకు రెండు రావాల టైం కోరారు. ఈ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం... ప్రస్తుతం సమయం లేనందున రెండు వారాల తర్వాత విచారిస్తామని, ఈలోపు ఇరుపక్షాలు తుది వాదనలకు సిద్ధం కావాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను మార్చి 13న చేపడతామని వెల్లడించింది.

వైద్యారోగ్యశాఖలో డూప్లి'కేటుగాళ్ల'పై నిఘా

'నవతెలంగాణ'కు స్పందన

- డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఎంక్వైరీ
- నిందితునిపై విచారణ మార్చి 1వ తేదీకి వాయిదా..



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ఖమ్మం

ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు నిర్వహిస్తున్న సిబ్బందిపై బుధవారం 'నవతెలంగాణ' దినపత్రికలో వెలువడిన కథనంతో ప్రభుత్వం ఆ దిశగా నిఘా చేపట్టింది. ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు ఈ అంశంపై దృష్టి సారించారు. నకిలీ ధ్రువీకరణపత్రాలతో వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలు చేస్తున్న వారెందరు ఉన్నారు? అనే కోణంలో ఇంటెలిజెన్స్ విచారణ కొనసాగుతోంది. దీనిలో భాగంగా బుధవారం సాయంత్రం డీఎంహెచ్‌వో కార్యాలయానికి వెళ్లి ఆరా తీసినట్టు తెలుస్తోంది. నకిలీ ధ్రువీకరణలతో 2018 నుంచి ఉద్యోగం చేస్తున్న వ్యక్తిపైనే ప్రధానంగా ఫోకస్ చేశారని సమాచారం. ఆయనతో పాటు డూప్లికేట్ సర్టిఫికెట్లు ఎవరు పొందారు..? వారిప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారా? చేస్తే ఏ విభాగంలో ఉన్నారు? వైద్యారోగ్యశాఖ విధుల్లోనే ఉన్నారా..? 2014లో వైకల్యం పేరుతో సర్టిఫికెట్లు పొంది.. 2018 జూన్‌లో వైద్యారోగ్యశాఖ ఉద్యోగంలో జాయిన్ అయినవారు ఎవరెవరు ఉన్నారు? అనే కోణంలో ఆరా తీస్తున్నట్టు సమాచారం.

హెల్త్ సూపర్‌వైజర్‌పై విచారణ 1వ తేదీకి వాయిదా..

73 శాతం వైకల్యం ధ్రువీకరణపత్రాల ఆధారంగా హెల్త్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొంది ప్రస్తుతం హెల్త్ సూపర్‌వైజర్‌గా డీఎంహెచ్‌వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై విచారణ మార్చి 1వ తేదీకి వాయిదా పడింది. ఇప్పటి వరకు రెండుసార్లు ఆయనను విచారణకు పిలిచినా హాజరుకాలేదు. చివరిసారిగా బుధవారం (ఫిబ్రవరి 28) విచారణకు రావాల్సిందిగా నోటీసు ఇచ్చారు. ఆయన సర్టిఫికెట్లు పరిశీలన చేయాల్సిన బాధ్యతను గత డీఎంహెచ్‌వో మాలతి ఈ3 సెక్షన్ ఇన్‌చార్జికి అప్పగించారు. అంతే సెక్షన్ ఇన్‌చార్జిని రకరకాల వేధింపులకు గురిచేసి ఆమెపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. తన 'నకిలీ' గుట్టు ఎక్కడ బయపడుతుందోనని విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు వ్యూహాత్మకంగా ఆ ఉద్యోగి తన భార్యతో సెక్షన్ ఇన్‌చార్జిపై ఫిర్యాదు చేయించారు. ఫలితంగా సెక్షన్ ఇన్‌చార్జి, ఆరోపణలు ఎదుర్కొంటున్న హెల్త్ సూపర్‌వైజర్ వివాదానికి సంబంధించి విచారణ చేసి, నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం తేల్చాల్సిన బాధ్యతను గత డీఎంహెచ్‌వో మాలతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సైదులుకు అప్పగించారు. ఇప్పటికీ రెండుసార్లు విచారణకు పిలిచినా హెల్త్ సూపర్‌వైజర్ హాజరుకాలేదు. చివరిగా మూడోసారి విచారణ బుధవారం జరగాల్సి ఉండగా విచారణ అధికారి సైదులు అందుబాటులో లేకపోవడంతో మార్చి 1వ తేదీకి వాయిదా పడింది.

సర్టిఫికెట్లిచ్చిన అధికారులు, 'నకిలీల'లకు పాల్పడుతున్న ఉద్యోగుల్లో వణుకు..

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాల వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం.. 'నవతెలంగాణ' పత్రికలో కథనం రావడంతో 2014లో వైకల్యం సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారుల్లో వణుకు మొదలైంది. అంతేకాక నాడు సర్టిఫికెట్లు పొంది వైద్యారోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకూ భయం పట్టుకుంది. ఈ సర్టిఫికెట్ల ఆధారంగా 2018లో ఉద్యోగాలు ఇచ్చిన అధికారుల్లోనూ.. ఆ తర్వాత వారికి కొమ్ముకాస్తూ వచ్చిన వారినీ ఈ పరిణామం భయాందోళనకు గురిచేస్తోంది. జన్మతా: వైకల్యం మినహా కాలు విరగడం వంటి తాత్కాలిక వైకల్యం బారిన పడిన వారికి 50శాతానికి పైగా శాశ్వత వైకల్యం ఉన్నట్టు సర్టిఫికెట్లు ఇవ్వడానికి వీల్లేదు. అయినా అలా ఎలా సర్టిఫికెట్లు జారీ చేశారు? వాటి ఆధారంగా ఉద్యోగాలు ఎలా ఇచ్చారు? అనేదే ఇప్పుడు సందేహాస్పదంగా ఉంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు, ఉద్యోగులందరిలోనూ ఆందోళన నెలకొంది.

గ్రూప్-1 తర్వాతే డీఎస్సీ పరీక్ష నిర్వహించాలి

- డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాక పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు నాలుగు నెలల సమయం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. జూన్ తొమ్మిదిన గ్రూప్-1 రాతపరీక్షలను నిర్వహించిన తర్వాతే డీఎస్సీ పరీక్షలను జరపాలని సూచించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేనను బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాతపరీక్షలను ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సి వస్తే అందరికీ ఒకే విడతలో ఒకే ప్రశ్నాపత్రంతో జరపాలని కోరారు. విడతల వారీగా నిర్వహిస్తే నార్మలైజేషన్‌తో అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఐదు శాతం ఓపెన్ కోటా ఒకే జిల్లాకు కాకుండా రాష్ట్రమంతా అవకాశం కల్పించాలని సూచించారు. ఇంటర్, డిగ్రీలో 45 శాతం మార్కుల నిబంధనను తొలగించి 40 శాతానికి సవరించాలని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డికి పిచ్చెక్కింది....

-రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసాధ్యమనుకున్న అధికారం ఆయాచితంగా అందడంతో అహంకారం ఆవహించి సీఎం రేవంత్ రెడ్డి సోయిలో లేకుండా పోయారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విమర్శించారు. తాగుబోతులు నిషా ఎక్కువై వాగినట్టు,కుర్చీ ఎక్కిన రేవంత్‌కు పిచ్చెక్కిందని ఎద్దేవా చేశారు. చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తూ బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర సంపద పెంచిన కేసీఆర్, దాన్ని తెలంగాణ ప్రజలకు పెట్టుబడిగా పంచి, పంటల విప్లవం సాకారం చేశారని అన్నారు. తొమ్మిదేండ్లలో రెండేళ్ల కరోనా కష్టాలు, కేంద్ర ఇబ్బందులు తట్టుకొని ఒక్క రైతు బంధు ద్వారానే 85 లక్షల మంది రైతులకు 83 వేల కోట్ల రూపాయలను కేసీఆర్ సర్కార్ పంపిణీ చేసిందని గుర్తుచేశారు.

డీజీపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శుక్రవారం నిర్వహించ తలపెట్టిన చలో మేడిగడ్డ కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర డీజీపీని కలిసి సమాచారం ఇచ్చారు. బుధవారం ఆయనకు రూట్ మ్యాప్‌ను అందజేశారు. ఆ కార్యక్రమానికి తగిన బందోబస్తు కల్పించాలని డీజీపీకి వారు విజ్ఞప్తి చేశారు.

నోరు అదుపులో పెట్టుకోవాలి : వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలనీ, లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వాసుదేవ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటున్న రేవంత్, కేసీఆర్ నిర్మించిన సచివాలయం ఆనవాళ్లు కూడా లేకుండా చేస్తారా? అని ప్రశ్నించారు.

గృహజ్యోతి మార్గదర్శకాలు ఇవీ...

కరపత్రాల రూపంలో విస్తృత ప్రచారం



(ఫైల్)

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెచ్చిన గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం ఈ స్కీంను ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అమల్లోకి తెస్తున్నామనీ, మార్చి 1వ తేదీ నుంచి 200 యూనిట్ల వరకు గృహ వినియోగ విద్యుత్‌కు 'సున్నా' బిల్లు వస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీం మార్గదర్శకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నది. దానికోసం సీఎం రేవంత్‌రెడ్డి పేరుతో కరపత్రాలను ముద్రించారు. వీటిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తున్నారు. ఈ స్కీం పట్ల ప్రజల్లో ఉన్న అనుమానాలకు నివృత్తి లభిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నది.

- ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి ఈ పథకం వర్తిస్తుంది.
- దరఖాస్తుదారులు ఆధార్ అనుసంధానించి తెల్లరేషన్‌కార్డును కలిగి ఉండాలి. దీనికి గృహ విద్యుత్ కనెక్షన్ కూడా అనుసంధానమై ఉండాలి.
- 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించే అర్హత కలిగిన కుటుంబాలన్నీ ఆ నెలలో జీరో బిల్లు అందుకుంటాయి.
- ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 39.9 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతాయి.
- అర్హతలు ఉండీ జీరో బిల్లురాని గృహ వినియోగదారులు తిరిగి దరఖాస్తు చేసుకొనే సదుపాయం ఉంది.
- ఎమ్మార్వో ఆఫీసు, మున్సిపల్ కార్యాలయాల్లో గృహజ్యోతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. తెల్ల రేషన్‌కార్డు, లింక్ చేయబడిన ఆధార్, గృహ విద్యుత్ కనెక్షన్ నెంబర్లు సమర్పించాలి.
- అర్హతలున్న వినియోగదారులు దరఖాస్తుల్ని ధ్రువీకరించుకొనే అవకాశం కల్పించినందున, వారి నుంచి బిల్లు రికవరీ కోసం ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

'వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 400 స్థానాలకు పోటీ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఏకం సనాతన్ భారత్ దళ్ దేశవ్యాప్తంగా 400 స్థానాల్లో పోటీ చేస్తుందని ఇందులో తెలంగాణలో 10 స్థానాలకు పోటీ చేస్తుందని ఏకం సనాతన్ భారత్ దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేంద్ర కుమార్ చతుర్వేది తెలిపారు. బుధవారం హిమాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీకి రాష్ట్రంలో ఒక లక్ష మందికి పైగా సభ్యత్వం కలిగి ఉన్నారని, దేశవ్యాప్తంగా ఒక కోటి మందికి పైగా సభ్యత్వం కలిగి ఉన్నారని చెప్పారు. హిందువులు మత పరమైన హక్కులను కాపాడుకోవాలంటే లౌకిక రాజకీయ పార్టీలను విడిచిపెట్టి శుద్ధ సనాతన్ దళ్ లో భాగమై పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన సనాతన ధర్మియులందరికి అవగాహన కల్పించాలన్నారు.సనాతన సంస్కృతి, నాగరికత సాధికారత కోసం దేశ ప్రజలందరూ తమ పార్టీలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


నవతెలంగాణ-ముషీరాబాద్



విద్యార్థులు అన్ని రంగాల్లో చురుకైన ప్రతిభ కనబరుస్తూ రాణించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సూపర్ టిన్ సీటీస్ హైస్కూల్ ప్లే స్కూల్ 31వ వార్షికోత్సవం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, రాజేంద్రనగర్ సైబర్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ పోలా విజయకుమార్, తెలంగాణ స్టేట్ ఏపీటీపీఏ ప్రెసిడెంట్ మల్లిపెద్ది శంకర్, తెలంగాణ ఏపిటిపిఏ ఫైనాన్షియల్ సెక్రెటరీ కందికొండ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ శశికళ, టీఎస్ఎస్ పీడీసీఎల్ జనరల్ మేనేజర్ మిర్యాల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో ఉత్తమమైన ప్రతిభ కనబరుస్తున్నారని కొనియాడారు. భావి భారత పౌరులు చిన్నారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

రేషన్ ఈ-కేవైసీ కోసం పరుగులు...

- నేడే చివరి తేదీ..
- దుకాణాలు తెరువని రేషన్ డీలర్లు..
- అప్‌డేట్ చేసుకునేందుకు వినియోగదారుల యత్నం..
- పిల్లలవి ఆధార్ అప్ డేట్ చేసిన కానీ వైనం





నవతెలంగాణ-ధూల్‌పేట్

రేషన్ ఈ - కేవైసీ చేస్తేనే ప్రభుత్వ 6 గ్యారంటీ పథకాలు వర్తిస్తాయని సోషల్ మీడియా ప్రచారంతో వినియోగదారులు ఈ-కేవైసీ కొరకు పరుగులు పెడుతున్నారు. ప్రస్తుతం నెల చివరి దినం కావడంతో రేషన్ డీలర్లు దుకాణాలు తీయడం లేదు. ఈ - కేవైసీ ఈ నెల 29 చివరి తేదీ దృష్ట్యా రేషన్ డీలర్లు దుకాణాలు తెరిస్తే ఈ- కేవైసీ చేసుకొని వారు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

రేషన్ దుకాణాలు తెరవడం లేదు..

రేషన్ ఈ - కేవైసీ చేసుకునే వినియోగదారులకు డీలర్లు ఈ - కేవైసీ చేయాలి. లేని యెడల వచ్చే నెల మార్చి నుండి రేషన్ రాదని ప్రచారం జరుగుతోంది. అయితే చాలా కుటుంబాల్లో పెద్ద వారివి ఈ - కేవైసీ పూర్తయ్యాయి కానీ పిల్లలవి కాలేదు. దీంతో కుటుంబీకులు పిల్లల ఈ - కేవైసీ కోసం ఆధార్ సెంటర్లకు వెళ్లి అప్ డేట్ చేయించారు. కొందరిని అయ్యాయి. చాలా మంది చిన్నారులవి కాలేదు. దీంతో మళ్లీ చేయించారు కానీ రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి చెక్ చేద్దామని చూస్తే రేషన్ దుకాణాలు తెరువడం లేదు. పౌర సరఫరాల సర్కిల్ - 2, 3, 4, 5 పరిధిలలో ఇదే పరిస్థితి కావడంతో వినియోగదారులు ఆందోళనకు గురవుతున్నారు.

పిల్లలవి ఆధార్ అప్ డేట్ చేసినా కానీ వైనం..

ఈ-కేవైసీ కోసం ఆధార్ సెంటర్‌లకు ప్రజలు బారులు తీరు తున్నారు. కానీ 3 ఏండ్ల నుండి 10, 15 ఏండ్ల పిల్లలకు అప్ డేట్ చేసిన కొందరివి ఈ-కేవైసీ కావడం లేదని పలువురు వాపోతున్నారు. ఇక్కడ రేషన్ డీలర్లు దుకాణాలు మూయడంతో కొందరు గ్రామాల వారు గ్రామాలకు వెళ్లి చేయిస్తున్నారు. అక్కడ కూడా అప్ డేట్ చూపించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ అప్ డేట్ ప్రభుత్వ పథకాలకు కీలకమని ప్రచారం కావడంతో ఈ - కేవైసీకి సమయం పొడిగించాలని, పిల్లలకు మినయించాలని పలువురు కోరుతున్నారు.

వైజ్ఞానిక స్ఫూర్తితో సీటీ కళాశాల విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు



నవతెలంగాణ-ధూల్ పేట్

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సిటీ కళాశాల భౌతికశాస్త్ర, రసాయన శాస్త్ర విభాగాలు ప్రత్యేక అవగాహన, పోస్టర్ ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పోస్టర్ ప్రదర్శనలో భౌతిక శాస్త్ర డిగ్రీ, పీజీ విద్యార్థులు తమ అధ్యాపకులతో కలసి చేస్తున్న పరిశోధనా ఫలితాలను వివరించారు. ప్రముఖ జాతీయ పరిశోధనా సంస్థలైన డీఆర్డీఓ, ఏఆర్సీఐలలో పరిశోధన ప్రాజెక్టులను చేస్తున్న విద్యార్థులు ఆయా విషయాలకు సంబంధించిన పరిశోధనా పత్రాలను వివిధ అంతర్జాతీయ సదస్సులతో సమర్పించడమే కాక ప్రఖ్యాత అంతర్జాతీయ సైన్స్ జర్నల్స్ లో సైతం ప్రచురిస్తున్నారు. రసాయన శాస్త్ర రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఐరోపా నుండి విచ్చేసిన డాక్టర్.రాజ గోపాలశర్మ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులలో జీవన నైపుణ్యాలను పెంపొందించడం కోసం రసాయన విభాగం, నిరీక్షణ ఎన్ జీవోతో కలసి విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనా కార్యక్రమంలో పాల్గొని సందర్శకుల అభినందనలు అందుకున్నారు. సీటీ కళాశాల విద్యార్థులు, విద్యార్థులలో పరిశోధనా తృష్ణను రేకెత్తించి, పరిశోధనా పత్రాలను ప్రచురింపజేస్తున్న భౌతిక శాస్త్ర విభాగం, బృంద స్ఫూర్తిని, వైజ్ఞానిక స్ఫూర్తిని అందిస్తున్న రసాయన శాస్త్ర విభాగాలను ప్రిన్సిపాల్ ఆచార్య పి. బాలభాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్.నైన వినోదిని, డాక్టర్.యాదయ్య, డాక్టర్. వాసుదేవరెడ్డి, డాక్టర్.దయానంద్, డాక్టర్. పర్వతాలు, డాక్టర్.చిన్నిక్రిష్ణ, వసంత, అనిల్, డాక్టర్.లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'బంగారం, వెండి నాణేల బార్‌ల బ్రాండ్‌గా ఎంఎంటీసీ-పీఏఎంపీ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బంగారం, వెండి నాణేల బార్‌ల బ్రాండ్‌గా ఎంఎంటీసీ-పీఏఎంపీని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించిందని ఆ సంస్థ సీఈఓ వికాస్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎంటీసీ-పీఏఎంపీ మాత్రమే ఈ గుర్తింపును అందుకున్న బంగారు, వెండి రిఫైనర్‌గా నిలిచిందన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా భారతదేశపు స్వచ్ఛమైన బంగారం, వెండి బ్రాండ్‌గా గుర్తించబడడం ఒక గౌరవంగా భావిస్తున్నామని, ఈ విజయం గరిష్టంగా 999.9 ప్లస్ స్వచ్ఛత బంగారం, వెండి ఉత్పత్తులతో స్వచ్ఛత, కళాత్మకతకు ఉదాహరించే ఉత్పత్తులను తమ కస్టమర్లకు అందించాలనే తమ దృఢ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.వినియోగదారుల అవసరాలతో లోతుగా ప్రతిధ్వనించే అసాధారణమైన ఉత్పత్తులను రూపొందించడం పట్ల మేము గర్విస్తున్నామని, తమ ఉత్పత్తులు మా కస్టమర్‌లకు సంపదగా మాత్రమే కాకుండా ఆశీర్వాదాలు, శ్రేయస్సు, కొత్త ప్రారంభాలకు ప్రతీకగా ఉండే ప్రతిష్టాత్మకమైన సావనీర్‌లుగా కూడా మారాలని తాము ఆశిస్తున్నామన్నారు. బంగారు శుద్ధి విషయానికి వస్తే ఎంఎంటిసి-పిఏఎంపి అనేది వెండిని బ్యాలెన్స్ మెటల్‌గా ఉపయోగించే ఏకైక రిఫైనరీ, తద్వారా వినియోగదారులకు మరింత విలువైన ముద్రించిన బంగారు ఉత్పత్తిని అందిస్తుందని, సాంప్రదాయిక 999.9 స్వచ్ఛతను అధిగమించే లక్ష్యంతో తమ పరిశ్రమ కోసం కొత్త బంగారు ప్రమాణాన్ని నెలకొల్పడానికి ప్రయత్నిస్తుందని, ఈ రికార్డ్ ప్రయత్నం కేవలం రికార్డులను బద్దలు కొట్టడమే కాదని, వినియోగదారులు తాము పెట్టుబడి పెట్టే బంగారం నుండి ఏమి ఆశించవచ్చో పునర్నిర్వచించడమేనని ఆయన పేర్కొన్నారు.

సీటీ కళాశాలలో విజయవంతమైన మెగా జాబ్ మేళా..

నవతెలంగాణ-ధూల్‌పేట్



ప్రభుత్వ సిటీ కళాశాలలోని తెలంగాణ స్కిల్స్ ఫర్ నాలెడ్జ్ సెంటర్(టీఎస్కేసీ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజ యవంతంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి బాల భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈ జాబ్‌మేళాలో 50 కి పైగా కంపెనీ లు పాల్గొన్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల అర్హత కల్గిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయనీ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి నిరుద్యోగులు పాల్గొన్నారనీ టీ.ఎస్.కే.సి. కోఆ ర్డినేటర్ డాక్టర్. ఝాన్సీరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యా యులు డాక్టర్ శుక్లా, మల్లికార్జున, వాసుదేవ రెడ్డి, నీరజ, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి కామర్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి దీపం ఇల్లాలు..

- హైదరాబాద్ జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పి.జయమాలిని

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఇంటికి దీపం ఇల్లాలు అని ఇల్లాలు చదువు, ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి వెలుగని హైదరాబాద్ జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పి.జయమాలిని అన్నారు. బుధవారం మాట్లాడుతూ.. స్త్రీ తన శక్తిని చాటగలిగితే చరిత్రనే సృష్టించగలరన్నారు. మహిళ తన కుటుంబ ఆరోగ్యంతో పాటు తన ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలని సూచించారు. తాను వైద్య వృత్తిలో మహిళలకు వైద్యం అందిస్తున్నప్పుడు ఎంతోమంది మహిళల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించి కాపాడినట్లు తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు సుమారు లక్ష వరకు చేరాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 2007 సంవత్సరంలో 6,221 కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు నిర్వహించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బెస్ట్ డిపిఎల్ సర్జన్‌గా అవార్డు అందించారని తెలిపారు. 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ డాక్టర్ అవార్డును అందించిందన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



మన చుట్టూ ప్రతి అణువులో సైన్స్ దాగి ఉంది



నవతెలంగాణ-ముషీరాబాద్

మన చుట్టూ ప్రతి అణువులో సైన్స్ దాగి ఉందని శ్రీ గురుదత్త ప్రైమరీ స్కూల్ కరస్పాండెడ్ సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అడిక్ మెట్ శ్రీ గురుదత్త ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా మా స్కూల్‌లో విద్యార్థులతో సైన్స్‌పై అవగాహన పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ స్కూల్‌లో నిర్వహిస్తామని సైన్స్ ఫెయిర్ కి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చేసిన సైన్స్ అండ్ ఆర్ట్ క్రాఫ్ట్ ప్లాన్ చూసి సంతోషించారు. శ్రీ గురుదత్త స్కూల్‌లో విద్యార్థులకు విద్యను బోధించే అధ్యాపకులకు టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు.

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్



చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యానగర్ లోని బీసీ భవన్ లో బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ . కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రాజకీయ పార్టీ బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయించాలన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జనగణనలో కుల గణన చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం దేవుని పేరుతో మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీసీల వాటా బీసీలకు ఇవ్వాలని అధికారంలో, బడ్జెట్ లో ఆర్థిక వనరుల్లో రాజకీయ రంగంలో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ అంటే మొత్తం 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి. ఈ భర్తీ కూడా నిరుద్యోగులు, ఉద్యోగులు, అందరినీ కలుపుకొని ఒక కమిటీ వేసి ఎక్కడ ఎన్ని ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయి ఎంత మంది రిటైర్ అయ్యారని లెక్కలు వేసి భర్తీ చేయాలి. కానీ ఒక ప్రభుత్వం విద్యాశాఖ అధికారులను తీసుకొని భర్తీ చేస్తామంటున్నారు. అధికారులు అందరూ నిరుద్యోగులకు వ్యతిరేకులు కాబట్టి ప్రభుత్వం త్వరితగతిన టెట్ ,డీఎస్సీ నీ ప్రకటిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ, నిరుద్యోగ జేసీ చైర్మన్ నీలా వెంకటేష్, వేముల రామకృష్ణ, రాజేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వ్యభిచార ముఠా అరెస్టు

నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడ్‌పల్లిలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మారేడ్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడేపల్లి గూడెం ఎస్.కుమారి మారేడ్ పల్లి ఇంద్ర పూరి రైల్వే కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్క సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించగా ఓ విటుడు షేక్ జుబెర్, మహిళ పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకుని మారేడ్ పల్లి పోలీసులకు అప్పగించారు. నిర్వాహకురాలు విటుడిపై 370, 370ఏ, పిటా కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించగా మహిళను హోమ్‌కు తరలించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం చెందిన బీఆర్ఎస్ నగర సీనియర్ నాయకులు ఎస్. మల్లికార్జున్ రెడ్డి బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి తన అనుచరులతో బుధవారం టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడానికి స్వాగతిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్, అడిగ్మెంట్ డివిజన్ అధ్యక్షులు తిరుమల, కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి గౌడ్, నాయకులు మారిశెట్టి నర్సింగారావు లోకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించాలి

- కార్పొరేటర్ సున్నం రాజ్ కుమార్

నవతెలంగాణ-ధూల్‌పేట్



విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించాలనీ పురానాపూల్ కార్పొరేటర్ సున్నం రాజ్ కుమార్ అన్నారు. బుధవారం పురానాపూల్‌లోని ఎస్వీ నగర్ లో గల అఫ్జల్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహ్మద్ ముఖ్రిమ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ప్రశాంతతకు క్రీడలు, సైన్స్ ఫెయిర్ లు ఎంతో దోహదపడుతాయన్నారు. అన్నింటిలో విద్యార్థులు రాణించేలా ప్రతిభని కనబర్చుకోవాలన్నారు. బహదూర్‌పుర మండలం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహ్మద్ ముఖ్రిమ్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ లు తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.ఎల్.పద్మజాకుమారి, సైన్స్ ఉపాధ్యాయులు సుచరిత, బల్వంత్ రెడ్డి, తెలుగు పండితులు డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., ఉపాధ్యాయులు ప్రద్యుమ్న రెడ్డి, అశోక్ బాబు, కౌసర్ ఫాతిమా, బబిత, శ్రీనివాస్, బహదూర్ పుర మండలం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ క్యాంపు క్లర్క్ మహ్మద్ ముఖ్తర్, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'స్టార్ కిడ్ సాయి తపస్వి'

- యూకేజీ నుంచే ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న సాయి తపస్వి
- పలు కాంపిటీషన్ విభాగాల్లో 3 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, ప్రశంసాపత్రాలు అందుకున్న సాయి తపస్వి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నల్లకుంట బ్రాంచీకి చెందిన సాయి తపస్వి రామినేని యూకేజీ నుంచే స్కూల్ లెవెల్, జోన్ లెవెల్, జిల్లా లెవెల్ లో నిర్వహిస్తున్న పలు కాంపిటీషన్ లలో తల్లిదండ్రులు రామినేని దేవేంద్రప్రసాద్, హిమశ్రీలతో పాటు క్లాస్ టీచర్స్ మాలతీ, ప్రీతి, సౌజన్య, లక్ష్మి, దివ్యల ప్రోత్సాహంతో చురుకుగా పాల్గొంటూ వివిధ కాంపిటీషన్ విభాగాల్లో 3 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందుకుంటూ 'స్టార్ కిడ్' గా రాణిస్తుంది. ఐ-క్వెస్ట్ జోన్ లెవెల్ కాంపిటీషన్ 'బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్', క్లే మోడలింగ్', స్పోర్ట్స్ విభాగంలో 'రింగ్ అండ్ బాల్', 'ఏనిమల్ రేస్', 'బాల్ ఇన్ ది బాస్కెట్', 'రన్నింగ్ రేస్', ఐ-క్వెస్ట్ 'డ్రాయింగ్' వంటి తదితర కాంపిటీషన్ విభాగాల్లో సాయి తపస్వి మొదటి స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచి 3 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, ప్రశంసా పత్రాలను స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే చదువుతో పాటు తమలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తులో ముందుకు వెళ్లడానికి దోహదపడుతుందన్నారు.పర్ఫామెన్స్, స్కిల్స్ వారికి భవిష్యత్తులో ఒక భాగం అవుతాయనే ముఖ్య ఉద్దేశ్యంతో ఇలాంటి ఈవెంట్స్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-అంబర్‌పేట:

విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రోజ్ బర్డ్స్ హైస్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని రోజ్ బర్డ్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి, ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు అంశాలపై తయారు చేసిన ప్రదర్శనలను తిలకించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జీ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సబితా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మూసీలో గుర్రపు డెక్కల తొలగింపు

- తప్పిన దోమల బెడద..
- సుమారు 10 కాలనీలకు ఊరట..
- ప్రత్యేక దృష్టితో ఎంటామాలజీ అధికారులు..
- ముందస్తు దోమల నివారణకు చర్యలు
- సీనియర్ ఎంటమాలజీ అధికారి రజనీ



తొలగించడంతో శుభ్రంగా మూసీ పరిసర ప్రాంతం..



మూసీలో పరచుకున్న గుర్రపు డెక్కలు



గుర్రపు డెక్కలు తొలగిస్తున్న సిబ్బంది..

నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ నదిలో గుర్రపు డెక్కల తొలగింపుతో ఆ పరిసర ప్రాంతంలో సుమారు 10 కాలనీలకు దోమల బెడద తప్పింది. జోన్ పరిధిలోని సర్కిల్లో దోమల నివారణకు జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ సీనియర్ ఎంటమాలజీ అధికారి రజనీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తొలగించారు.

తొలగించిన గుర్రపు డెక్కలు..

కార్వాన్ నియోజక వర్గంలోని ఎండీ లైన్స్ మూసీ పరివాహక ప్రాంతాల పరిధిలో ప్రజలు దోమల బెడదతో ఇబ్బందులకు గురవుతున్నారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా ముందస్తుగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందితో మూసీలోని గుర్రపు డెక్కలను తొలగించారు. దోమల నివాస కేంద్రాలను, ప్రభావితమయ్యే పరిసరాలను దోమల నివారణ లిక్విడ్, నివారణ చర్యలు నిర్వహించారు. గుర్రపు డెక్కల అవాసాలను పూర్తిగా తొలగించి, మురుగు నీరు నిలవ కేంద్రాలు, మూసీలో లార్వ నిలవకుండా యాంటీ లార్వా చేశారు. దీంతో మూసీ పరిసర ప్రాంతాలు శుభ్రంగా కనబడుతున్నాయని అంటున్నారు. జోన్ పరిధిలోని సర్కిల్లో దోమల ఫాగింగ్ నిర్వహిస్తున్నారు.

సుమారు 10 కాలనీలు..

మూసీ ప్రవాహక పరిసర ప్రాంతాలైన కార్వాన్ సర్కిల్ - 13 పరిధినిలోని నదీమ్ కాలనీ, నీరజా కాలనీ, చర్చి గల్లి, బాల్‌రెడ్డినగర్, విరాసత్ కాలనీ, అక్బర్‌పురా శాహతం తలాబ్, ఎండీ లైన్స్, శతం నగర్, శతం పహాడ్, దర్గా నగర్ ల ప్రాంతాలకు గుర్రపు డెక్కల తొలగింపుతో ఊరట కలిగింది. దోమల సతమతం అయ్యే ఆ ప్రాంతాల కాలనీలలో ఎప్పటికప్పుడు దోమల పొగ(ఫాగింగ్) నిర్వహి స్తున్నారు. దీంతో దోమల బెడద తగ్గిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆ ప్రాంతం గుండా వెళ్లే వాహనదారులు సైతం సాయంత్రం దోమల స్వైర విహారంతో ఇబ్బందులు పడేవారమని, ఈ మధ్యలో ఆ ప్రభావం కనిపించడం లేదన్నారు.

ముందస్తు దోమల నివరణకు చర్యలు..

సీనియర్ ఎంటమాలజీ అధికారి కే.రజనీ

ప్రత్యేక ప్రణాళికతో జాగ్రత్తగా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మూసీలో ఎక్కువగా గుర్రపు డెక్కలు పెరగడంతో వాటిని పూర్తిగా తొలగించాం. ఎండాకాలంలో ముందస్తుగా ఈ ఏడాది యాంటీకే ఓపెన్ నాలాలు, మూసీ పరీవాహక ప్రాంతాలు, మురికివాడలు, చెరువులు, నీటి నిల్వ ప్రాంతాలే లక్ష్యంగా కర్వాన్‌తో పాటు జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాల దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం వస్తున్న విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వాటి పై కిందిస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించి అప్రమత్తం చేస్తున్నామన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో సత్తా చాటిన డాన్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-ధూల్‌పేట్



సైన్సు దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి నిలయంలో మంగళ, బుధవారాల్లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాతబస్తీ డాన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు రజాక్, షేక్ జాకిర్, ఉమర్ చేసిన ఇన్నోవేటివ్ విండ్ ఫామ్ ప్రాజెక్టుకు నాలుగవ బహుమతి లభించిందని స్కూల్ కరస్పాండెంట్ ఫజల్ ర్రహ్మాన్ ఖుర్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.



ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వంపరి నాగేందర్ రావు నూతన గృహ ప్రవేశా నికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, ఆల్ ఇండియా గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ పూస గోరఖ్నాథ్, గణపతి టెంపుల్ చైర్మన్ ముచ్చట ప్రభాకర్, ధర్మకర్త కమలాకర్ రెడ్డి, గోవింద్, రాంనగర్ ప్రవీణ్, బి ఆర్ ఎస్ నాయకులు సురేందర్, శశి, సుధాకర్,ప్రమోద్, విశ్వేశ్, నాని, ఫిష్ మార్కెట్ రెజ్లింగ్ పైల్వాన్ గోల్డ్ మాన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



కాప్రా మున్సిపల్ కార్పొరేషన్‌కు నూతనంగా నియమించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేశారు. వారి వెంట సీవో గోపాల్ రెడ్డి, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు. -నవతెలంగాణ,కాప్రా

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com



శ్రీ కృష్ణ కన్వెన్షన్‌లో బుధవారం నిర్వహించిన ఓ వివాహ వేడుకకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులు పవిత్ర, వినయ్‌లను ఆశీర్వదించారు. -నవతెలంగాణ,కాప్రా

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా చర్లపల్లి ఈసీనగర్ కృప విజ్ఞాన్ సైంటిఫిక్ స్కూల్ విద్యార్థులతో కలిసి నేషనల్ సైన్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో 35 సైంటిఫిక్ ప్రయోగాలు, పర్యావరణ హితం, పలు అంశాలపై 70 మంది విద్యార్థులు పాల్గొని ప్రయోగాలు చేశారు. వివిధ శాస్త్రవేత్తల ఫోటోలను ప్లేట్ కార్డ్స్‌గా ధరించి ఈసీ నగర్ పరిసర ప్రాంతాల్లో ఊరేగింపు నిర్వహించి సైన్సు ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు పి.జయ ప్రకాష్ శాస్త్ర విజ్ఞానం ఆవశ్యకతను వివరించారు. మనుషులు మూఢనమ్మకాలు వదిలి శాస్త్రవేత్తలు సాధించిన విజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి మరింత వృద్ధి చెందాల్సిన బాధ్యత మనపై ఉన్నదని చెప్పారు. ప్రముఖ విద్యావేత్త శివప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులలో చైతన్యం పెంచడానికి శాస్త్ర విజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. స్ఫూర్తి గ్రూపు సభ్యులు యువకులు గిరీశం మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రదర్శనలు, చార్టులు ఆకట్టుకున్నాయని తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ శరత్ మాట్లాడుతూ.. విద్యార్థులు మరింత పట్టుదలతో విద్యను అభ్యసించి భావి భారత శాస్త్రవేత్తలుగా వెలుగొందాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్ కృప పిల్లల కృషికి అభినందనలు చెప్పారు. ఉత్తమ ప్రయోగాలు చేసిన వారికి ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు అందజేశారు. విద్యార్థులకు పీబి.చారి రచించిన విశ్వం జీవం మానవుడు పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కృపా విజ్ఞాన్ సైంటిఫిక్ స్కూల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ టానియా, రాజమల్లు, గిరీశం, శివప్రసాద్, యాదగిరి రావు, జయప్రకాష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో సీవీ.రామన్ జయంతి



కుషాయిగూడలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సీవీ. రామన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన హైడ్రాలిక్ క్రేన్, విండ్ పవర్, నీటిని శుద్ధి చేయు పద్ధతి, వివిధ రకాల నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను పాఠశాల కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఆచార్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.ఒక కోటి 76లక్షలతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 1, 2, 3లో రూ.1.20 లక్షలతో పలు చేపట్టారు. అశోక్ నగర్ కాలనీలో భూగర్భ డ్రయినేజీ పనులకు రూ. 9.80 లక్షలు కేటాయించారు. గోకుల్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాలులో పెండింగ్ పనులకు రూ.46.50లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..డివిజన్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు డీజీఎం సతీష్, జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు భిక్షపతి, రామారావు, స్థానిక కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం



- దర్జీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్, నాచారం లోని దర్జీలు నిర్వహించిన ప్రపంచ టైలర్స్ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ..బట్టలు కుట్టే దర్జీ వృత్తిలో వేలాది కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. మహిళలకు కుట్టుమిషన్‌లో శిక్షణ ఇవ్వడంతో వారికి కావాల్సిన దుస్తులను కుట్టుకొని ఇంటి వద్ద ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేశారు. వారి వెంట మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, సాయిజేన్ శేఖర్ పాల్గొన్నారు.

శామీర్‌పేట్‌లో..



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి, శామీర్‌పేట మండలాల్లో మేరు కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడుచింతలపల్లి మండల మేరు సంఘం అధ్యక్షుడు ఓజల శ్రీనివాస్ మేరు మాట్లాడుతూ.. మేరు కులాన్ని ప్రభుత్వం టైలర్లకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల అధ్యక్షుడు సోమరాము, కొత్త రాము, ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, కోశాధికారి సోమ వెంకటేష్, సభ్యులు ఓజల భానుచందర్, రాచర్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో అభివృద్ధి పనులకు పెద్ద పీట

- మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం దమ్మాయిగూడ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 2024-2025 అంచనా బడ్జెట్ రూ.23 కోట్ల 35 లక్షల 02 వేలతో ఆమోదించారు. పన్నుల ద్వారా రూ.8 కోట్ల 20 లక్షలు, ఇంటి నిర్మాణ అనుమతులు, వ్యాపార సంస్థల లైసెన్స్ ఫీజులు తదితర ద్వారా రూ.13 కోట్ల 72 లక్షల 25 వేలు, పట్టణ ప్రగతి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.90.00(తొంభైలక్షలు), ప్రారంభ నిలువ రూ.52 లక్షల 77 వేలు కలిపి మొత్తం రూ.23 కోట్ల 35 లక్షల2వేలు ఆదాయం రానున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. హరిత హారం బడ్జెట్ కొరకు రూ.2కోట్ల 25లక్షల 6వేలు, వేతనాలు రూ.4కోట్ల 85 లక్షలు, అభివృద్ధి పనులకు రూ. 2కోట్ల 80 లక్షలు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు రూ.6కోట్ల9 లక్షల 65 వేలు, పరిపాలన ఇంజనీరింగ్ నిర్వహణకు రూ.4 కోట్ల 23 లక్షలు, పట్టణ ప్రగతి పనులు చేపట్టేందుకు రూ.2 కోట్ల 54 లక్షలు, మొత్తం రూ.22కోట్ల 76 లక్షల 71వేలు కేటాయిస్తూ వార్షిక అంచనా వ్యయం బడ్జెట్ రూపొందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, డీఈఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగాయిపల్లి సుజాత, కొత్త హేమలత, కొత్త సురేఖ ,వరగంటి వెంకటేష్, మాదిరెడ్డి పావని రెడ్డి, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, రామారం శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు వడియాల రజిని తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీలో జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై బుధవారం మున్సిపల్ అధికారులు కొరడ ఝులిపించారు. ఇటీవల మేడ్చల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని పలు వార్తాపత్రికలలో ప్రచురితమైన కథనాలకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డిలు బుధవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు. ఇదిలా ఉంటే ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు తూతూమంత్రంగా చర్యలు తీసుకున్నారని పలువురు విమర్శలు చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో కోకొల్లలుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ కొందరినే టార్గెట్ చేయడం, మిగతా అక్రమ నిర్మాణదారులను వదిలివేయడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, టీపీఎస్‌తో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు తగిన సూచనలు ఇచ్చినట్లు సమాచారం.



భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి

నవతెలంగాణ-అల్వాల్

ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాచారం ప్రాంతానికి చెందిన రాజు(54) కొద్ది రోజులుగా అల్వాల్ రైల్వే కాలనీలో భవన నిర్మాణ పనులు చేస్తూ జీవనం కొనిసాగిస్తున్నారు. మంగళవారం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు భవనం 3వ అంతస్తు పై నుంచి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-మేడ్చల్

గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి మహిళ మృతి చెంది ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా, దోమకొండకు చెందిన వెంకటలక్ష్మీ (55) మేడ్చల్ పట్టణంలో ఉంటూ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వీపర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నది. కాగా బుధవారం ఉదయం ఆమె కొడుకు కరుణాకర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై సుతారిగూడ మీదుగా కళాశాలకు వెళుండగా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీ కొట్టి ఆమెపై వెళ్లడంతో వెంకటలక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందిం ది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెల్ప్‌డెస్క్‌లు పటిష్టం చేయాలి

- డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్
- మేడ్చల్ ఆర్టీవో ఆఫీస్ తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

వాహనదారుల సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్‌డెస్క్‌లను పటిష్టం చేయాలని రంగారెడ్డి డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(డీటీసీ) మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. బుధవారం మేడ్చల్ ఆర్టీవో కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆఫీసులో వాహనదారులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. లైసెన్స్ జారీ, వాహన రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ జారీలను తనిఖీ చేశారు. అనంతరం డీటీసీ మాట్లాడుతూ త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వాహన తనిఖీ అధికారులు ప్రతి నెల 5వ తేదీలోగా చెక్ రిపోర్ట్ నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్‌లను అరికట్టడానికి ప్రతేక తనిఖీలు చేయాల్సిందిగా ఎంవీఐలను ఆదేశించారు. డీటీసీ వెంట మేడ్చల్ డీటీవో రఘునందన్ గౌడ్, ఎంవీఐలు ప్రతాప్ రాజా, బాబు, శిల్ప, ఏఎంవీఐ త్రివేణి బాయి, ఏవోలు రామకృష్ణ, ఇఫ్తేకార్, ఇతర కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

శ్వేతాప్రసాద్‌కు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణకు చెందిన ప్రముఖ కర్నాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్‌కు ప్రతిష్టాత్మకమైన 2022 సంవత్సరానికి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు లభించింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను మంగళవారం న్యూఢిల్లీలో ప్రకటించింది. సంగీత విభాగంలో తెలంగాణ నుంచి శ్వేతాప్రసాద్‌కు కర్నాటక మ్యూజిక్‌లో ఈ అవార్డు ప్రకటించారు. శ్వేతాప్రసాద్ ప్రపంచవ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా రెండు వేలకుపైగా గాత్ర ప్రదర్శలను నిర్వహించారు. అన్నమాచార్య కృతులు, త్యాగరాజ కీర్తనలకు సంబంధించి ఆమె పలు ప్రదర్శనలిచ్చారు. కర్నాటక గాత్ర కచేరీలే కాకుండా దేశ విదేశాలలో భరతనాట్యం, ఆంధ్రనాట్యం, కూచిపూడి విభాగాలలో ప్రముఖ నాట్యకళాకారులకు ఆమె గాత్ర సహకారం అందించడంతో పాటు పలు నృత్య ప్రదర్శనలకు స్వరకల్పన చేశారు. అమెరికా, చైనా, మలేషియా, టర్కీ, సిరియా, వియత్నాం దేశాలలో భారత సాంస్కృతిక మండలి తరఫున పలు కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ప్రముఖ సినీ నటుడు రక్త కన్నీరు నాగభూషణం మనుమరాలైన శ్వేతాప్రసాద్ నాలుగేండ్ల ప్రాయం నుంచి సంగీత అభ్యాసం చేశారు. కర్నాటక సంగీతం, లైట్‌మ్యూజిక్‌లో ఆకాశవాణి 'ఏ' గ్రేడ్ కళాకారిణి శ్వేతాప్రసాద్ ప్రస్తుతం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఎంఫిల్ చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

- నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్



నవతెలంగాణ-కీసర

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో అధికారులు నాగారం మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టిన నాలుగు అక్రమ షెడ్డులు, మూడు అదనపు అంతస్తుల భవన నిర్మాణాలను బుధవారం కూల్చి వేశారు. ఇకపై ఎవరైనా అనుమతులు పొందిన తర్వాతనే నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీవో కావ్య, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికార్జునుడిని దర్శించుకున్న నాయకులు





నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీగంగా భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవం లో మూడో రోజుకు చేరింది. బుధవారం స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మల్కాజిగిరిజి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య సినీ నటుడు బాబు మోహన్ పాల్గొన్నారు. వారికి ఆలయ ఫౌండర్, చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ , ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీగంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

శ్రీసాయి శివనగర్ కాలనీ అధ్యక్షుడిగా శ్రీనివాస్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని శ్రీసాయి శివనగర్ కాలనీ అధ్యక్షుడిగా ఉప్మామల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ప్రధాన కార్యదర్శిగా టి.ఎస్. పవన్ కుమార్, కోశాధికారిగా ఏ. అశోక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప్మామల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కాలనీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పటేల్ మేనకోడలు నాయిని అనురాధ, కీర్తిశేషులు పద్మారావు పటేల్ పుత్రిక స్వాతి వివాహం, ఉట్కూర్ సుధారాణి వేణుగోపాల్ పటేల్ పుత్రుడు కిరణ్ కుమార్ పటేల్‌తో బుధవారం జరిగింది. వారిని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు జగదీశ్వర్ గుప్తా, కీసర రామలింగేశ్వర ఆర్యవైశ్య కన్యకా పరమేశ్వరి అన్నదాన సత్రం అధ్యక్షుడు బెల్దే రమేష్ గుప్తా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. -నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఘనంగా గురు హర్ రాయ్ మహారాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గురుద్వారాలో శ్రీగురు హర్ రాయ్ మహారాజ్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గురుద్వారాలో ప్రత్యేక భజనలు, ప్రార్థనలు చేశారు. దాదాపు 5వేల మంది భక్తులు హాజరయ్యారు. తెలంగాణ సర్వమత సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని మతాల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కబ్సే అమర్జీత్ సింగ్, బి. శివకుమార్, సంఘ సేవకుడు సెర్ల అనీల్, నారాయణరెడ్డి, అహ్మద్, శ్రీలక్ష్మీ, కవిత, లలిత, బాలుభాయ్ తదితరులు పాల్గొన్నారు.

సాహసోపేతమైన విజన్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్ సాహసోపేతమైన విజన్‌ను ఆవిష్కరించింది. పవర్ హౌస్ హకుహెూడో, భారతదేశ వినోదంలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. చిత్ర నిర్మాత-నిర్మాత శశాంక్ ఖైతాన్ నేతత్వంలోని ఈ అద్భుతమైన భాగస్వామ్యం ఆధునిక భారతీయ సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని వాగ్దానం చేస్తుంది. ఈ సందర్భంగా ఖైతాన్ మాట్లాడుతూ "మెంటర్ శిష్యుడి ఎంటర్‌టైన్‌మెంట్ కథపై మక్కువ, చిత్రనిర్మాణం అన్ని కోణాల్లో ప్రతిభను పెంపొందించడానికి అంకితభావం నుంచి పుట్టింది. ట్రిగ్గర్ హ్యాపీ స్టూడియోస్‌తో ఈ భాగస్వామ్యం మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఎందుకంటే మేం మా సజనాత్మక దృష్టిని వారి ప్రపంచ నైపుణ్యంతో మిళితం చేసి భారతీయ సినిమాను పునర్నిర్వచించాం' అని తెలిపారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన



నవతెలంగాణ-కీసర

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను చైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలతో సత్తా చాటాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో నైపుణ్యాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ రేణుక, పాధ్యాయులు ప్రమీళ, వనజ, రామిరెడ్డి, ముంతాజ్, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలి

- సత్యసాయి విద్యాసంస్థల చైర్మెన్ గడ్డం సాయికిరణ్



నవతెలంగాణ-ఉప్పల్

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని సత్యసాయి విద్యాసంస్థల చైర్మెన్ గడ్డం సాయికిరణ్ అన్నారు. రామంతాపూర్‌లోని వెంకటరెడ్డి నగర్‌లో గల సత్య సాయి విద్యా నికేతన్ హై స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. 1928లో సర్ సీవీ.రామన్ ఆవిష్కరణను గౌరవించే వేడుక అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మోడల్స్‌ను వీక్షించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిన ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ గడ్డం వెంకట్ సాయి, ఇన్‌చార్జిలు ధనలక్ష్మీ, నాగరాజు, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | ఫిబ్రవరి 29, 2024 | www.navatelangana.com

11 కె.వి విద్యుత్ ఫీడర్‌ను ప్రారంభించిన సీజీఎం సాయిబాబా



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియాలో బుధవారం నూతనంగా 11 కె.వి విద్యుత్ ఫీడర్ని విద్యుత్ శాఖ సీజీఎం సాయిబాబా హాజరై, చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ ఫీడర్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ విద్యుత్ శాఖ ఎస్ ఈ, శ్రీరామ్ మోహన్, డి.ఈ శ్రీనాథ్ రెడ్డి, ఏడిఈ, సత్యనారాయణ రాజు, మేడ్చల్ ఏఈ శశిధర్ రెడ్డి విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పేట్ బషీరాబాద్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రాఘవేంద్ర కాలనీకి అనుకోని ఉన్న ఫ్రూట్స్ స్టాల్, మటన్ షాప్, స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా దట్టమైన మంటలు చెలరేగి బీభత్సం సృష్టించాయి. మంటల దాటికి షాపులు పూర్తిగా కాలిపోయాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంది. అయితే ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమీ జరగలేదు. షాపులు పూర్తిగా దగ్ధమవడంతో కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ మంటలలో మొత్తం నాలుగు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాగా అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఏంటనేది పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

2 నెలల్లో నాలాల అభివృద్ధి పూర్తి కావాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రెవిన్యూ, వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనుల పై చర్చించి, వీటి గుండా వెళ్ళే నాళాలు ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి కావాలని సూచించారు. లేని యెడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే అల్లాపూర్ డివిజన్లోని సబ్దార్నగర్, రాజీవ్ గాంధీ నగర్ నాలా అభివృద్ధి కొరకు ఈ సమావేశంలో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సబియా గౌసుద్దిన్, ఎమ్మార్వో స్వామి, డి ఈ ఆనంద్, ఇరిగేషన్ ఏఈ లక్ష్మి నారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి పాఠశాలలో సైన్స్ ఫెస్ట్-2024

- చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్-వన్ విజయంతో భారతదేశం గగన్యాన్ దిశగా దూసుకుపోతోంది
- టి.ఎస్.ఎఫ్.ఏ వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్
- 350 ప్రాజెక్టులతో విద్యార్థులు సందడి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చంద్రయాన్ 3, ఆదిత్య యల్-వన్ విజయంతో భారతదేశం గగన్యాన్ దిశగా దూసుకుపోతుందని టీ.ఎస్.ఎఫ్.ఏ. వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్.సివి. రామన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ బ్రాంచ్ త్రివేణి పాఠశాలలో మంగళ, బుధవారం రెండు రోజులు పాటు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెస్ట్ -24) కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్-వన్ ప్రయోగాలతో సరికొత్త చరిత్ర సృష్టించి ఇస్రో ప్రపంచ దేశాలలో అగ్రగామిగా భారత దేశాన్ని నిలిపిందని వ్యాఖ్యానించారు. ఆస్ఫూర్తితో విద్యార్థులు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని సైన్స్ సంబంధిత అంశాలపై దృష్టిని కేంద్రీకరి ంచి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిం చారు. త్రివేణి పాఠశాల,సైన్స్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో జరిగిన సైన్స్ కాంపిటీ షన్స్ లో జాతీయ రాష్ట్రస్థాయి బహుమతులతో పాటు, జిల్లాస్థాయి ప్రదర్శనలలో తమ త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదరహో అనిపించా రన్నారు. ఈ సైన్స్ ఫెస్ట్ -24 లో ప్రతిభ కనబరిచిన వారికి నేషనల్ సైన్స్ డే రోజు బహుమతులు ప్రధానం చేయనున్నామని తెలిపారు. ఈ సైన్స్ ఫెస్ట్ -24 కి న్యాయనిర్ణేతలుగా సరిత, శ్రీ రాములు వ్యవహరించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 350 ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నళిని, సి.ఆర్.ఓ. వెంకట్రావు, ఇన్‌చార్జి క్రాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

- ప్రముఖ న్యూరాలజిస్ట్ వైద్యులు డాక్టర్. రాఘవేంద్ర





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని భవిష్యత్తులో మేధావులు కావాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ వైద్యులు డాక్టర్. రాఘవేంద్ర విద్యార్థులకు సూచించారు. బుధవారం జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవం పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పట్వారి ఎంక్లేవ్ కాలనీలో గల గౌతమ్ మోడల్ స్కూల్(చింతల్ బ్రాంచ్) లో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించి దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్నారు. మెదడుకు పదును పెడితే తప్పక మేధావులు అవుతారని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు తయారుచేసిన 50 వైజ్ఞానిక ప్రాజెక్టు నమూనాలను పాఠశాల బిజినెస్ హెడ్ రాధిక, ప్రిన్సిపల్ సుమతో కలిసి తిలకించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తి కొనసాగించి తల్లిదండ్రులతోపాటు, ఈ ప్రాంతానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని సమాజం గర్వించదగ్గ స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎండాకాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం అభినందనీయం



- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో, రాజస్థాని మిత్రమండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, చలివేంద్రంను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. చలివేంద్రం ఏర్పాటు చేసి వేసవి తాపంను తగ్గిస్తూ, ప్రజల దాహం తీర్చినందుకు సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ...నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ప్రజలు ఎండ తాపానికి నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని, వేసవికాలంలో ప్రజల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని, అన్ని దానాల కన్నా నీటి దానం చాల గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్, కాశినాథ్ యాదవ్, చంద్రమోహన్ సాగర్, విద్యాసాగర్, సంపత్, యశ్వంత్ మరియు గిరిదారి లాల్, మనోహర్ లాల్, రాం ప్రసాద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమతుల్య పాటించిన సేవాలాల్

- జేఎన్టీయూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



పూర్వ కాలంలోనే సేవాలాల్ సామాజిక సమతుల్య పాటించారని, వారు ఆచరించి అందరికి ఆదర్శంగా నిలిచారని జేఎన్టీయూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. బుధవారం జేఎన్టీయూ యూనివర్సిటీలోని క్లాస్ రూమ్ క్యాంప్లెక్స్ సెమినార్ హాల్‌లో సత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డాక్టర్ ఎంటి నాయక్, డాక్టర్ రాంజీ, డాక్టర్ సైదా నాయక్, డాక్టర్ బాలు నాయక్, డాక్టర్ బలరాం నాయక్తో పాటు పలువురు యూనివర్సిటీ ఉద్యోగస్తులు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ కులం, మతం పాటించవల్ల అనేక ఇబ్బందులు వస్తాయని సమాజంలో అందరు ఒక్కటే అన్నారు. సేవాలాల్ హింసను దూరం చేయడం వల్ల అందరూ సుఖ సంతోషాలతో జీవించవచ్చన్నారు. అనంతరం జేఎన్టీయూ ఉద్యోగస్తులు పలు సంప్రదాయ దుస్తుల్లో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సేవాలాల్ అన్న ప్రసాదం ఇచ్చారు. సుగుణ బాయ్, లింగ్యానాయక్ నాయక్, మెకానికల్ డిపార్ట్మెంట్‌లోని డాక్టర్ రవి, పలువురు మహిళలు జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

జీడిమెట్లలో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. బీరు సీసాలతో వ్యక్తిని దారుణంగా హతమార్చారు. హెచ్ఎంటీ గ్రౌండ్‌లో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో పడి ఉన్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న, జీడిమెట్ల పోలీసులు... హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంగళవారం రాత్రి హత్య జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో సదరు వ్యక్తి ఎవరో కావాలనే చంపినట్లుగా ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. మృతుడు బిహార్ రాష్ట్రానికి చెందిన రమేష్ రామ్ (48)గా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం



- కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిక ప్రాంతాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు, దాతలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయశేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధి గిరినగర్ ప్రాంతంలోని పల్లె దవఖాన, దర్గా సమీపంలో గిరినగర్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో (మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి. సూరారం)' మల్లారెడ్డి 'సేవా ట్రస్ట్' నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే సుమారు 350 మంది పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు తమ ప్రాంతంలో చేయనున్నట్లు గిరినగర్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

మ్యాన్ హెూల్‌లలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మ్యాన్ హెూల్స్‌లో పేరుకపోయిన చెత్తను తొలగించి, డ్రయినేజీ నీరు సాఫీగా సాగేలా చూడాలని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డులోని గ్రీన్ కోర్టు అపార్ట్‌మెంట్ వద్ద తలెత్తిన డ్రయినేజీ సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులతో, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న డ్రయినేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలన్నారు. మ్యాన్ హెూల్ నుంచి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలన్నారు. ఎక్కడ డ్రయినేజీ సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీలలో ప్రథమ ప్రాధాన్యతగా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలన్నారు. బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, అపార్ట్‌మెంట్ వాసులు చంద్రం, గంగాధర్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్‌లోని దయార్ గూడా వాసులు పునర్నిర్మిస్తున్న, చిత్తారమ్మ దేవాలయం పనులకు సంబంధించి ఐడీపీఎల్ సంస్థకు సంబంధించిన వారు అభ్యంతరం తెలుపగా... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దాదాపు 100 సంవత్సరాల నుంచి ఇక్కడ ఈ దేవాలయం ఉందని ఇది కేవలం బఫర్ జోన్‌లోనే ఉందని.. అన్ని పరిశీలించుకోవచ్చు అని వారికి సూచించారు. పురాతన దేవాలయ అభివృద్ధి పనులను అడ్డుకుని ప్రజల మనోభావాలు దెబ్బతీయొద్దని వారికి సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ పరిధిలో భారతీయ విద్యాలయ, జెడ్‌పీహెచ్ఎస్ గవర్నమెంట్ స్కూల్‌లల్లో 10వ, తరగతి విద్యార్థిని, విద్యా ర్థులకు పరీక్షల నిమిత్తం, ఎగ్జామ్ ప్యాడ్, స్టేషనరీ ఐటమ్స్, కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్ మాట్లాడుతూ..విద్యార్థినీ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు, విద్యా సంస్థలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పట్వారి శశిధర్ నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, రవి, మారెళ్ళ శ్రీనివాస్, సయ్యద్,లోకేష్ ,మజర్, శివ కాలనీ వాసులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో జెడ్‌పీహెచ్ఎస్ స్కూల్ డ్రయినేజీ వ్యవస్థ కొరకు జగదీశ్వర్ గౌడ్ రూ. 50,000 విరాళంగా అందించారు. అదేవిధంగా డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయీద్ స్కూల్, అసెంబ్లీకి అవసరమయ్యే సౌండ్ సిస్టంను విరాళంగా అందజేశారు.

సి.వి.రామన్ సేవలు గుర్తుంచుకోవాలి

- కరెస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు
- బాపూజీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేశ ప్రజలు ప్రముఖ శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత డాక్టర్ సర్ సి.వి.రామన్ సేవలు తరతరాలు గుర్తుంచుకోవాలని బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. భౌతిక శాస్త్రానికి కాంతి పుంజమైన సి.వి. రామన్ జయంతి పురస్కరించుకొని జాతీయ విజ్ఞాన దినోత్సవం జగద్గిరిగుట్ట పరిధి వెంకటేశ్వర నగర్‌లో గల బాపూజీ హైస్కూల్లో జాతీయ సైన్స్ డే 2024 వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టుల నమూనాలను తిలకించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటామని రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన (చంద్రశేఖర వేంకట రామన్) తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28 విద్యార్థులకు సూచించారు.దీంతో ఆ రోజునే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించందన్నారు.భారతదేశ గడ్డపైనే చదువుకుని తలమానికమ్మైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి డాక్టర్ సి.వి. రామన్ అని తెలిపారు.ఆయన ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు కృషి చేయాలని భావి భారత మేధావులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఎంఎల్‌ఆర్‌ఐటీ'లో 7వ నేషనల్ సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విభాగం, ఎంఎల్‌ఆర్‌ఐటీ, ఏరో క్లబ్ ఆధ్వర్యంలో 7వ జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన-లూనార్ 2024ను జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో సర్ సీవీ రామన్ చేసిన గొప్ప కృషికి గుర్తుగా ఈ జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం ప్రతి ఏడాదీ జరుపుకుంటారు. ఎంఎల్‌ఆర్‌ఐటీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ జాతీయ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, ఏరోనాటికల్ హెచ్ఓడీ డాక్టర్ ఎం.సత్యనారాయణ గుప్తాతో కలిసి ప్రారంభించారు. జాతీయ విజ్ఞానశాస్త్ర ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో పరిశోధనల పట్ల ఆసక్తి పెరుగుతుందని చైర్మెన్ పేర్కొన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే, కాలేజీ కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. తద్వారా శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధిస్తున్న అభివద్ధి మీద వాళ్ళకు అవగాహన కలిగి భవిష్యత్‌లో విద్యార్థులు మరింత రాణించడానికి ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి ఏడాదీ తమ కళాశాల ఇలాంటి విజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు ఉపయోగపడతాయని తెలిపారు. హైదరాబాద్, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 పాఠశాలల నుంచి 500 మందికి పైగా విద్యార్థులు ఈ జాతీయ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో తమ నమూనాలు, ప్రాజెక్టులు, ఇతర ప్రదర్శనలతో పాల్గొన్నారు. అనంతరం విజేతలను న్యాయనిర్ణేతలు ఎంపిక చేసి, వారికి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందించారు. ఈ జాతీయ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులందరికీ నిర్వాహకులు అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు సాయికుమార్, ఎస్.ఉదయ్‌రంజన్‌గౌడ్, స్రవంతి, ఏరో క్లబ్ విద్యార్థి సమన్వయకర్తలు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో"ఉత్కృష్" పేరిట ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమేరు హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డా.నరేశ్ హాజరై మాట్లాడుతూ..విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని రోగ నిరోధక శక్తి మెరుగవుతుందని, బుద్ధి వికాసం పెంపొందుతుందని తెలిపారు. అనంతరం కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల యొక్క ప్రాముఖ్యాన్ని తెలిపారు. క్రీడలు మనిషికి నూతనుత్తేజాన్ని కలిగిస్తాయని, తద్వారా విద్యార్థులు జీవితంలో దేనికి కుంగుబాటుకులోను కారని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ జె.సంగీత రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల చలాకీగా ఉంటారని, గెలుపోట ములను సమంగా చూడగలరని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలో ఉండాలని సూచించారు. ఉత్కృష్ పేరిట జరిగే ఈ క్రీడోత్సవానికి తమ కళాశాల వేదికగా నిల్చినందుకు చాలా గర్వంగా ఉందని, తమ కళాశాల చదువుతో సమానంగా క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ విద్యార్థి తప్పకుండా ఏదో ఒక క్రీడలో తమ నైపుణ్యాన్ని కనబర్చాలని, అప్పుడే విద్యార్థి జీవితం పరిపూర్ణం అయినట్టని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం అన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల పి.డి. జెస్సీ రోనాల్డ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు. కళాశాల నిర్వహిస్తున్న ఉత్కృష్ అను ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్‌కు 40 కళాశాల విద్యార్థులు అద్భుత స్పందన తో 90 జట్టుల వరకు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికార త్రిలోక్ రెడ్డి, సాక్ డీన్ డా. టి. ల్ రామదాసు, సాక్ కన్వీనర్ శైలజ రెడ్డి, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఒహిరీస్ బంజారా'లో మింగ్స్ అండ్ మీ మెనూ



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఒహిరీస్ బంజారా హెూటల్‌లో ఇండో చైనీస్ మలేషియన్ వంటకాలైన మింగ్స్ అండ్ మీ మెనూను సంస్థ జీఎం శేలేష్‌సాయి, క్రియేటివ్ ఎగ్జిక్యూటీవ్ సుభాష్, షెఫ్ గురుబాజ్ సింగ్ నందులు ఆవిష్కరించారు. బుధవారం హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ రుచులను ప్రదర్శించి వాటి నాణ్యత ఆరోగ్య సంరక్షణకూ ఆ ఆహారం ఎంత ఉపయోగమనే విషయాన్ని వివరించారు. జపాన్, చైనా, మలేషియన్ రుచికరమైన స్పైసీ వంటకాలతో పాటు సౌత్ ఇండియా వంటకాలను కూడా తాము అందిస్తున్నట్టు తెలిపారు.

'అనిల్ కుమార్ సేవలు మరువలేనివి'



నవతెలంగాణ-బేగంపేట్

బల్కంపేట్ ఎల్లమ్మ దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు , అమీర్ పేట్ బీజేఆర్ నగర్ - 2 బస్తి అధ్యక్షులు అనిల్ కుమార్ మంగళవారం సాయంత్రం మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి బుధవారం ఉదయం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి వారి ఇంటికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనిల్ కుమార్ చేసిన సేవలు మరువలేనివని పురురవ రెడ్డి అన్నారు.

క్యాన్సర్‌కు మందు లేదు.. ముందు జాగ్రత్తే ఉత్తమం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్యాన్సర్‌కు నిర్దిష్టమైన మందు లేదని, ముందు జాగ్రత్త చర్యలే ఉత్తమమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, 30 ఏండ్లు దాటిన మహిళలు, పురుషులు ఎలాంటి సంకోచం లేకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ డేను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్య విభాగం, ఎంఎన్‌జే క్యాన్సర్ ఇన్‌స్టి ట్యూట్ సహకారంతో బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్.. మహిళా ఉద్యోగుల కోసం నిర్దేశించిన గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లు దాటిన మహిళలు ఈ క్యాంపులో ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవా లని సూచించారు. ఈ స్క్రీనింగ్ పరీక్షల వల్ల రానున్న ప్రమాదాన్ని ముందుగానే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

ముఖ్యంగా సర్వికల్ క్యాన్సర్‌లను, బ్రెస్ట్ క్యాన్స ర్లను ముందుగా తెలుసుకోవడం వలన సత్వర చికిత్స ద్వారా స్వస్థత పొందవచ్చున్నారు. భవిష్యత్తులో ఇలాంటి క్యాంపులు జిల్లా అంతటా నిర్వహిస్తామని చెప్పారు. గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ గురించి కుటుం బ సభ్యులకు, దగ్గరి బంధువులకు, శ్రేయోభిలా షులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నిర్మలా ప్రభావతి, ఎంఎన్‌జే క్యాన్సర్ ఇన్‌స్టి ట్యూట్ డైరెక్టర్ డాక్టర్ జయ లత, గైనిక్ డిపార్టు మెంట్ హెడ్ డాక్టర్ లీల, డాక్టర్లు శాలిని, స్వప్న, పారామెడికల్ సిబ్బంది సంతోషా, కిరణ్, సంతోషిని, మైత్రి, పారామెడికల్ ఆఫీసర్ వనిత, జీడి నాయుడు, రాధా కిషన్, మహమ్మద్ సలీం, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొంగు బంగారం గ్రంథాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఓయూ

గిరిజన కుంభమేళా "సమ్మక్క సారలమ్మ జాతర" చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాలపైన పరిశోధనాదృష్టితో ఆచార్య సూర్యా ధనంజయ్ రాసిన "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" గ్రంథాన్ని మంత్రి సీతక్క బుధవారం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క సారలమ్మ జాతర చరిత్ర ప్రాశస్త్యం, ఆదివాసీ గిరిజన సంప్రదాయాల గురించి ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యంతో "కొంగు బంగారం (సమ్మక్క, సారలమ్మ)" అనే పేరున గ్రంథాన్ని రచించిన ఉస్మానియా తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య సూర్యాధనంజయ్ ను మంత్రి సీతక్క అభినందించారు. ప్రకృతి ఆరాధకులైన ఆదివాసీల సంస్కృతికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలైన సమ్మక్క, సారలమ్మల గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువనీ, వారి చరిత్రను, సంప్రదాయాలను రచించినట్లయితే ఆదివాసీల చరిత్రను, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసి నట్లేనని మంత్రి తెలియజేశారు.ఇలాంటి రచనలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందని అన్నారు.



సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ ఉత్సవంగా గుర్తించవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ ఉత్సవంగా గుర్తింపుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలియజేశారు.హైకోర్టు అడ్వకేటు, పూర్వ వాణిజ్యపన్నుల అసిస్టెంట్ కమీషనర్ డా. ధనంజయ్ నాయక్, నిజాం కళాశాల సహాయాచార్యుడు డా. రాజారాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-కంటోన్మెంట్

జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకుని బోయినపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో విద్య వైజ్ఞానిక ప్రదర్శనకార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తిరుమలగిరి మండల విద్యాధికారి బాలునాయక్, సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర శివ శంకర్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రద్శించిన విద్య వైజ్ఞానిక నమూనాలను వారు ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి బాలునాయక్ మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని అన్నారు. ఈ ప్రదర్శన లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినినవారిని జాతీయ సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేసి ప్రభుత్వ ఖర్చులతో పంపిస్తామని తెలిపారు. అనంతరం సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్



ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ శివ శంకర్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప తదితరులు ప్రసంగించారు. ఉపాధ్యాయులు టీచర్లు సుధా, రాజేశ్వరి, రవి,సులోచన, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి కావాలి



- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొ. ఆర్. లింబాద్రి
- ఓయూలో ముగిసిన సోషియాలజీ జాతీయ సదస్సు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి నమూనా కావాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొ. ఆర్. లింబాద్రి పేర్కొన్నారు. ఓయు సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో " తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ " అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో జరిగిన ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ. ఆర్ .లింబాద్రి మాటాడుతూ పదేండ్ల తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగింది, ఇప్పుడు ఏం జరగాలి అనే అభివృద్ధి దృక్పథాలపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నందుకు సోషియాలజీ డిపార్ట్మెంట్‌ను అభినందించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరేందుకు తగిన కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు.అభివృద్ధి దక్పథాలలో అనేక నమూనాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అనగారిన వెనుకబడిన వర్గాల తో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి, దళిత -గిరిజన అభివృద్ధి మొదలైన అంశాలు చూడాల్సి ఉం టుందన్నారు. విద్యార్థులు డిగ్రీ పట్టాలు పుచ్చుకోవడమే కాదు ఉపాధి పొందడానికి తగిన నైపుణ్యాలను కూడా పెంచుకోవాలని సూచించారు. ఉన్నత విద్యలో జాతీయ సగటును దాటి రాష్ట్రంలో 40 శాతం ఉందని అయితే విద్యలో నాణ్యత ఎంతో ముఖ్యమన్నారు. ప్రఖ్యాత విద్యాసంస్థలు ఐఐటీ, ఎన్ఐటి లాంటిలో కూడా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవాలని, ఆయా విద్యాసంస్థల్లో వారికి తగిన కౌన్సిలింగ్ ఇస్తూ వారిని విద్యలో ముందుకు సాగేందుకు తగిన ప్రోత్సాహలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువత జనాభా రాష్ట్రానికే కాకుండా దేశా నికి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని ఈ యువతను సరైన మార్గంలో పెట్టేందుకు కృషి జరగాలన్నారు.

ముగింపు సదస్సుకు గౌరవ అతిథిగా హాజరైన ఐసీఎస్ఎస్ఆర్ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొ. బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ పునర్ నిర్మాణంలో సుస్థిరమైన అభివద్ధి ఎంతో కీలకమైంది అన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను పరిశోధనలు చేసేందుకు గాను ఐసీఎస్ ఎస్ ఆర్ ఆర్థిక సహాయం అందిస్తూ ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. గణేష్ మాట్లాడుతూ. పాలసీ నిర్ణయాలలో ఇప్పటివరకు అధికారులు, రాజకీయ నాయకులు మాత్రమే భాగస్వాములు అవుతున్నారని అయితే ఇందులో అకాడమీషన్స్ ను కూడా భాగస్వాములను చేస్తే అభివద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా తయారు చేయవచ్చున్నారు.సదస్సులో పరిశోధన పత్రాలు, డిబేట్స్ డిస్కషన్ అన్నింటినీ క్రోడీకరించి తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఒక నివేదిక ను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు. ఓయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొ. కె. అర్జున్ రావు, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొ. పి .విష్ణుదేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బీనవేణి రామ్ షెఫర్డ్, వివి ధ రాష్ట్రాలు, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ఓయూ

500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్స్ విద్యుత్‌కు జీరో బిల్ ప్రకటించిన సందర్భంగా బుధవారం అడ్డగుట్ట బస్టాండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చితపటాలకు పాలాభిషేకం చేశారు. సీనియర్ కాంగ్రెస్ నేత ఎస్.యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తున్న ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న వేళ బీఆర్ ఎస్ జీర్ణించుకోలేక పోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు .రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని యాదగిరి పిలుపునిచ్చారు. జోడు మోసగాళ్ళు అయిన బీఆర్ఎస్ ,బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జి.యల్లమ్మ, సునీత, లలిత, బి.లక్ష్మీ, కమల, అరుణ, అర్జున్, ఈ. యాదగిరి, సాలమ్మ రాణి,చిలకమ్మపి. యాదగిరి పాల్గొన్నారు.



కమ్మలకు రెండు ఎంపీ సీట్లు ఇవ్వాలి

- కమ్మ రాజకీయ ఐక్య వేదిక

నవతెలంగాణ - బంజారాహిల్స్

రాష్ట్ర ఏర్పాటు, రాష్ట్ర అభివృద్ధి,గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్మ సామాజిక వర్గం తోడ్పాటు చాలా ఉందని కమ్మ రాజకియా ఐక్య వేదిక అధ్యక్షులు గోపాల విద్యాసాగర్ అన్నారు. బుదవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాల పైచిలుకు పార్టీలో కొనసాగుతున్న అన్నే సత్యనారాయణకు మల్కాజిగిరి,ఫ్రీడమ్ ఫైటర్ సీనియర్ నాయకులు జట్టి కుసుం కుమార్‌కు ఖమ్మం ఎంపీ సీట్లు ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో భానుప్రసద్,రాజ్ కుమార్,శ్రీనివాస్ రావు,పాలిటి ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి ఆగమైన తెలంగాణ ప్రజలు

- బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్‌ను నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఆగమైతున్న తెలంగాణ ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకే ఓటేయాలని భావిస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీట్ కూడా గెలువనివ్వమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తే పరిణతి చెందని నాయకుడిలా కనిపిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి ఇంకా ప్రతిపక్ష పాత్రలో ఉన్నట్లే అనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి,వాటిని తీర్చలేక ఇటువంటి అసంబద్ధ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతుంటే జనాలు నవ్వుతున్నారన్నారు. వందేండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి దేశం మొత్తం మీద 50 సీట్లు రావడానికే సర్కస్ ఫీట్లు చేస్తుంటే, నువ్వు ఇక్కడ జోకర్ పాత్ర పోషిస్తున్నావా ? అని సీఎంను ఎద్దేవా చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన స్థానాలు 3 అని.. బీ ఆర్ఎస్ పార్టీ గెలిచిన స్థానాలు 9 అని గుర్తు చేశారు. ఇప్పటికే రైతు బంధు రాలేదని ,నీళ్ళు విడుదల చేయలేదని రైతులు, మా కడుపు కొట్టారని ఆటోవాలలు, మమ్మల్ని ప్రభుత్వము లో కలపలేదని ఆర్టీసి ఉద్యోగులు, ఎక్కడ మా నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులు,కొత్త ఉద్యో గాల కోసం ఎదురుచూస్తున్న యువత, నెల నెల మహిళలకు ఇస్తామన్న రూ. 2500/- ఎక్కడ అని తెలం గాణ మహిళలు కాంగ్రెస్‌ను నిలదీసి అడుగుతున్నారన్నారు. సీఎం కేసీఆర్‌ఆనాడు ఇద్దరు ఎంపీలతోనే తెలంగాణా తెచ్చాడని.. ఇపుడు రాష్ట్రంలో అధికారంలో లేకపాయినా తెలంగాణా గొంతును పార్లమెంట్‌లో బలంగా వినిపించాలంటే రెండెంకల ఎంపీ సీట్లు బీఆర్ఎస్ పార్టీకే కట్టబెట్టాలని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు.

హైదరాబాద్‌లో 6 లక్షల 64 వేల నకిలీ ఓట్లు

- బోగస్ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం
- కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్



నవతెలంగాణ-బంజారా హిల్స్

బోగస్ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఫిరోజ్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఓట్లు ఇరవై ఒక్క లక్షలు ఉండగా 6 లక్షల 64 వేల ఓట్లు నకిలీవే ఉండటం ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యనా భారత దేశంలో ఓటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా కొనసాగితేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అన్నారు. అలాంటిది ఒక్క పార్లమెంట్ నియోజకవర్గం లోని ఈ స్థాయిలో నకిలీ ఓట్లు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బీఎల్‌ఓ) అవినీతి అక్రమాలతోనే ఈ స్థాయిలో బోగస్ ఓట్లు నమోదయ్యాయని ఆరోపించారు.

అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ లకు విజ్ఞప్తి చేయగా చర్యలకు ఉపక్రమించిన కొద్ది రోజులకే అప్పటి మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ లు వారిపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. ఒకే ఇంటి నెంబర్ పై 600 పై చిలుకు ఓట్లు ఉండటం ఏమిటని ఆశ్చర్య వ్యక్తం చేశారు. బోగస్ ఓట్లతోనే ఎంఐఎం పార్టీ ఏకచిత్రాధిపత్యాన్ని కొనసాగిస్తూ ప్రజాస్వామిక మూలాలను దెబ్బతీస్తుందని అన్నారు. సుమారు రెండు నెలల పాటు తాము చేసిన సర్వేలో నిజాలు బయటపడ్డాయని వీటిని ముఖ్యమంత్రి ముందు ఉంచగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆశ్చర్యపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా బోగస్ ఓట్లను పూర్తిగా తొలగించి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించే వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ క్రమంలో తన ప్రాణాలు పోయినా లెక్కచేయరని ఫిరోజ్ ఖాన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో మురళి,జునిద్, ఆనంద్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో నేడు సంకల్ప యాత్ర

- బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ



నవతెలంగాణ కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో బుధవారం సంకల్ప యాత్ర జరగనున్నట్టు బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు లోని తన చాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ర్యాలీకి ముందు జి.వి.ఆర్ గార్డెన్‌లో ఒక సమావేశం ఉంటుందని చెప్పారు. సమావేశం అనంతరం యాత్ర ప్రారంభమవుతుందని.. కంటోన్మెంట్ బోర్డ్ 8 వార్డులలో ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ తమిళనాడు రాష్ట్ర నాయకులతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. కాగా త్వరలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలో నుంచి అనేక మంది నాయకులు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు నుంచి ఈసారి తాను కూడా టికెట్ బరిలో ఉన్నానని, పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాను నడుచుకుంటామని అన్నారు. బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ చందర్ గౌడ్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు

స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సైన్స్ దినోత్సవం



- విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలి : డా.రజిత

నవతెలంగాణ-ఓయూ

స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల(అటానమస్)లో సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గీతం యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొ. జి రజిత హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక వక్తగా హాజరయ్యారు. సైన్స్ క్లబ్ ఇన్చార్జి డాక్టర్ ఆర్ గంగాధర్ అధ్యక్షత వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ సైన్స్ రంగంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన ఆవిష్కరణ అని తెలిపారు. సైన్స్ రంగంలో మొట్టమొదటి నోబెల్ బహుమానం పొందిన శాస్త్రవేత్త సర్ సీవీరామన్ అని ఆయనను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ జి రజిత మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహనని పెంపొందించుకోవాలని కోరారు. సైన్స్ అనేది ఆధారాలపై ఆధారపడి ఉంటుందని నమ్మకాలపై కాదని తెలిపారు. శాస్త్రీయ ఆలోచన కలిగి ఉన్నప్పుడు ఏ రకమైన సమస్యనైనా సులభంగా పరిష్కరించవచ్చని ఉదాహరణతో సహా వివరించారు. సర్ సీవీ రామన్ కనుగొన్న కాంతి వికిరణాల జ్ఞానము అనేక రంగాలలో ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థులందరూ రామన్ జీవిత విశేషాలు, అతని ఆవిష్కరణలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కొడాలి కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు రాకేష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ ప్రొ. ఏ వినయ్ బాబు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్ సైన్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ డాక్టర్ వి అనురాధ , విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని ప్రబోధించిన రవి దాస్ మహారాజ్



- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ-ఓయూ

మానవత్వాన్ని ప్రబోధించిన ఆధ్యాత్మికవేత్త సద్గురు సంత్ గురు రవి దాస్ మహారాజ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. హబ్సిగూడాలోని ఐక్య మాదిగ హక్కుల సదన సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు నానాపురం శివరాజ్ మాదిగ నివాసానికి కాశీ నుంచి వచ్చిన గురు సంత్ సత్పాల్ సింగ్ మహారాజ్ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా సంతు గురు రవిదాస్ మహారాజ్ జయంతిని జరపాలని, ఆ రోజు సెలవు ప్రకటించాలని కోరారు. కులాలు లేవు, మతాలు లేవని బోధించి భక్తి ఉద్యమాల్లో తనదైన మార్కు వేశారన్నారు. దళితుల కుటుంబాల్లో ఆయన జననం దళిత జాతికే గర్వకారణం అన్నారు. ఆయన ఆలోచన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. ఆయన మార్గం అనుసరణీయం అంటూ కొనియాడారు.

మాదిగ హక్కుల సాధన సమితి జాతీయ నాయకుడు నానాపురం శివరాజ్ మాదిగ మాట్లాడుతూ దళితుల ఆరాధ్య దైవం సంతు గురు రవిదాస్ ఆలయానికి రాష్ట్రంలో 50 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేలా ఆలయ నిర్మాణంతో పాటు రూ. 100 కోట్లు కేటాయించాలని ఆయన మీడియా ద్వారా సీఎం ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు హెచ్ఆర్ మోహన్, తెలంగాణ తాత్కాలిక చైర్మన్ పుష్పలీల, దళిత సంఘాలు కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్సీపీ నాయకులు నానాపురం జయరాజ్ మాదిగ, చింతల బాబురావు, నర్సింగ్ రావు, బిక్షపతి, ప్రమోద్ మహారాజ్, దక్షిణాది రాష్ట్రాల ప్రచారకర్త జి సాయికుమార్, నానాపురంరాజ్ కుమార్ పాల్గొన్నారు.

'కేబీఆర్'లో నిజాం కాలం నాటి పెట్రోల్ బంక్



నవతెలంగాణ - బంజారాహిల్స్

చరిత్ర దాచుదామన్న దాగదు. తాజాగా బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్‌లో నిజాం కాలం నాటి పెట్రోల్ బంక్ వెలుగు చూసింది. ఇది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పెట్రోల్ పంపు నిజాం కాలంలో ప్రభువు వాహనాలకు పెట్రోల్ కోసం ఈ ప్రయివేటుగా ఏర్పాటు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. తాజాగా రాజు అల్లూరి అనే వ్యక్తి మాములుగా నడుస్తుండగా పెట్రోలు పంప్ కనిపించడంతో దాన్ని ఫేస్‌బుక్‌లో షేర్ చేశాడు. దాంతో ఇది వెలుగులోకి వచ్చింది. ప్రతిరోజు ఎంతోమంది ఉదయం ఈ పార్కుకు కలినడకు, వారాంతంలో కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి వస్తారు.

భక్త పోతన నాటకం ఆద్యంతం ఆసక్తికరం

నవతెలంగాణ-కల్చరల్

మహా భాగవత పౌరాణిక గ్రంధాన్ని రచించిన బమ్మెర పోతనామాత్యుడు జీవిత గాధ నాటకం రవీంద్ర భారతి ప్రధాన వేదికపై చింతల పాటి సోమరాజు సాంస్కృతిక సేవా సంస్థ (వనస్థలిపురం) వారిచే ప్రదర్శితమైంది. రాజులకు తన కావ్య కన్యను కొన్ని కాసుల కోసం అమ్మనని వ్యవసాయం చేసుకొని అయినా జీవిస్తానని ఆత్మ గౌరవం తో జీవించిన పోతన కథ ఆదర్శం రాజాశ్రయం లో మడులు మాన్యాలు పొందిన శ్రీనాధుడు కవి సార్వభౌమునిగా అదే కాలం వాడైనా చివరి దశ విషాదం. ఈ కథను పీ.ఎస్.ఆర్.ఆంజనేయులు రచించగా అత్యంత ఆసక్తి





కరంగా డాక్టర్ శూల పాణి దర్శకత్వంలో ప్రదర్శించారు. ఇందులో శులపాణి పోతనగా ప్రసాద్ రాయ శర్మ శ్రీనాథ కవిసార్వభౌముడుగా ఆహార్యం పద్య అలపనల్తో ప్రేక్షకుల ప్రశంస పొందారు. ఇతర పాత్రధారులు అవుచిత్య మంతగా నటించి నాటకం రక్తి కట్టించారు ఈ ప్రదర్శన నెలనెలా టిక్కెట్ పై నాటక ప్రదర్శన అనే నినాదంతో సాగుతున్న ప్రముఖ నాటక సంస్థ రసరంజనీ నిర్వహణలో ప్రదర్శించారు

ఆస్తిలో వాటా అడిగాడని

కొడుకును కడతేర్చిన తండ్రి



- మద్యం మత్తులో తరచూ తండ్రి కొడుకుల మధ్య గొడవ

నవతెలంగాణ-హయత్‌నగర్

ఆస్తిలో వాటా అడుగుతున్నాడని కొడుకున్న ఓ తండ్రి హత్య చేశాడు. ఈ దారుణ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల కలగోని శ్రీనివాస్ గౌడ్ మొదటి భార్య అనారోగ్యంతో మరణించగా రెండో వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లా పూర్ మెట్ మండలం మునగానూర్ లోని రామా నుజన్ కాలనీ లో ఉంటున్నాడు. ఇదిలా ఉండగా ఐదేండ్ల క్రితం శ్రీనివాస్ గౌడ్‌కు కుమారుడు వినయ్ కుమార్ గౌడ్(28) ప్రేమ వివాహం చేసుకున్నాడు. దంపతులకు రెండు సంవత్స రాల పాప ఉండగా వారు మునగానూర్ లోని ద్వారకా నగర్ కాలనీలో ఉంటున్నారు. అయితే గత కొంతకాలంగా తండ్రి కొడుకుల మధ్య ఆస్తి విషయంలో గొడవలు జరిగేవి. వినయ్ కుమార్ గౌడ్ తరచు మద్యం సేవించి ఆస్తి విషయంలో తన వాటా ఇవ్వాలని గొడవ పడేవాడు. రోజు మాదిరిగానే బుధవారం కూడా మద్యం సేవించి ఇంటికి వచ్చి వినయ్ కుమార్ గౌడ్ తన తండ్రితో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో శ్రీనివాస్ గౌడ్ అక్కడే ఉన్న పారతో కొడుకు తలపై బలంగా బాదడంతో అక్కడికక్కడే అతను మృతి చెందా డు. వినయ్ కుమార్ గౌడ్ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శ్రీనివాస్ గౌడ్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు శాస్త్రీయ స్పృహ పెంపొందించుకోవాలి

- డా. నాగసూరి వేణుగోపాల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మీర్‌పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా రేడియో పూర్వ సంచాలకులు డా నాగసూరి వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం భారతదేశం రామన్ ఎఫెక్ట్ యొక్క ఆవిష్కరణతో పాటు మానవాళికి శాస్త్రీయ సామాజం సహకారాన్ని ప్రశంసించే రోజు అన్నారు. అలాగే "విక్షిత్ భారత్ కోసం స్వదేశీ సాంకేతికతలు" అనే థీమ్‌తో, 2024 జాతీయ సైన్స్ డే జరుపుకోవడానికి ఉద్దేశించినట్టు తెలిపారు. ప్రిన్సిపాల్ వెంకట మురళీ మోహన్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే చరిత్ర 1920ల చివరి నాటిదని.. 1928లో ది డిస్కవరీ ఆఫ్ రామన్ ఎఫెక్ట్ గుర్తింపుగా, భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ. రామన్, పదార్థం అణువులతో అస్థిర ఘర్షణలలో కాంతిని చెదరగొట్టే దృగ్విషయం అద్భుతమైన ఆవిష్కరణను చేశారని చెప్పారు. ఈ ఆవిష్కరణ తరువాత దానిని కనుగొన్న రామం పేరు మీద "రామన్ ఎఫెక్ట్" అని పేరు పెట్టబడిందని తెలిపారు. కళాశాల డీన్ డా యం. సురేష్ బాబు మాట్లాడుతూ 1930: సర్ సి.వి. రామన్ నోబెల్ బహుమతి గెలుచుకున్నారని.. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ కాంతి-పదార్థ పరస్పర చర్యల పై మన అవగాహనను విప్లవాత్మకం గా మార్చిందని తెలిపారు. సైన్స్ వివిధ శాఖలపై రూపాంతర ప్రభావాలను మిగిల్చిందన్నారు. 1986లో, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న తేదీని అంటే ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ డే పేర్కొనాలని భారత ప్రభుత్వానికి ప్రతిపాదించిందన్నారు. ఎన్‌ఎస్ టీసీ ప్రతిపాదన వెనుక ఉన్న ఆలోచన రామన్ ఎఫెక్ట్ అద్భుతమైన ఆవిష్కరణను జరుపుకోవడం అలాగే భారతీయ ప్రజలలో శాస్త్రీయ ఆలోచన, అవగాహనను ప్రోత్సహించడం. 1986లోనే, ప్రభుత్వం ప్రతిపాదనను ఆమోదించిందని చెప్పారు. భారతదేశంలో ఏటా జరుపుకోవడానికి ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందన్నారు. అనంతరం కళాశాలలో జరిగిన వివిధ ఆవిష్కరణలకు, పోస్టర్ డిసైన్, క్విజ్ పోటీలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలను బహుకరించారు. సామజిక, సైన్స్ విభాగధిపతి డా నాగార్జున తదితరులు ప్రసంగించారు.

స్ఫూర్తిదాయక మహిళలకు సత్యభామ పురస్కారం



నవతెలంగాణ-బంజారా హిల్స్

సామాజిక బాధ్యతతో,వివిధ రంగాల్లో రాణిస్తున్న 20 మంది మహిళలకు సబల-సత్యభామ పురస్కార ప్రదానం చేశారు.ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ అనంతలక్ష్మి, ఎంత్రప్రెన్యూర్ నిహారికా రెడ్డి,సామాజిక సేవకురాలు కవిత వెల్ది గౌరవ అతిథులుగా హాజరై బుధవారం సోమాజిగూడ ప్రెస్ కబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఘనంగా ఈ ప్రదానోత్సవం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకుడు గోనె రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సహ వ్యవస్థాపకురాలు గోనె స్వర్ణ, ఆర్.జె. హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సైన్స్ డే

నవతెలంగాణ-సిటీబ్యూరో

వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో "సైన్స్-డే" సందర్భంగా కళాశాల సైన్స్ విభాగాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించాయి. అందులో భాగంగా ఫిజికల్ సైన్స్ విభాగం నుండి డా.జె. చిన్నబాబు 30 మంది విద్యార్థులతో సర్వే ఆఫ్ ఇండియాను సందర్శించారు. రసాయన శాస్త్ర విభాగం నుండి అధ్యాపకులు డా.అనిల్ కుమార్, పి.సురేఖల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రసాయన శాస్త్ర ప్రయోగాలను చేసి ప్రదర్శించారు. గణిత శాస్త్ర అధ్యాపకులు డా.మల్లీశ్వరి, ఎల్.విష్ణుప్రియల ఆధ్వర్యంలో విద్యార్థులు గణితంలోని చమత్కారాలను పి.పి.టి. ద్వారా ప్రదర్శిస్తూ వివరించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు డా.సౌజన్య, ఏ.షీబారాణిల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ మొక్కలు, వాటి సాంకేతిక నామాలు తెలిపారు. నిత్య జీవితంలో పరిచయ మయ్యే మొక్కలు వాటి ప్రయోజనాలను చార్టులు, మాడల్సు ప్రదర్శిస్తూ వివరించారు. జీవ శాస్త్ర అధ్యాపకులు ఎన్.శ్రీదేవి, ఇష్రత్ సుల్తానాల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ జీవ క్రియలను వివరించి, తీసుకునే ఆహారంలో మార్పు తీసుకొని రావడం వల్ల ఆరోగ్యం ఎలా కాపాడుకోవచ్చునో వివరించారు. ఈ ప్రదర్శనలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య, అధ్యాపకులు డా.బి.సుచిత్రా సింగ్, డా.జె.భారతి, ఎస్.రవి ప్రసాద్, కె.నవీనా రాణి, డా.వి.కళ్యాణి, నాగ మణి, జె.శ్రీదేవి మొదలైన వారితో పాటు విద్యార్థులు సందర్శించారు. విద్యార్థుల ప్రతిభను ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రశంసించారు.

మార్చి 2న ఆత్మగౌరవ సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రస్తుత రాజకీయాల్లో సామాజిక న్యాయం క్రమంగా కనుమరుగవుతున్నదని, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఆర్థికంగా బలంగా లేకపోవడంతో రాజకీయాల్లో అవకాశాలకు ఆమడ దూరంలో నెట్టివేయబడుతున్నాయని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఓక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం వివిధ పార్టీల విధానాల్లో, మ్యానిఫెస్టోలలో ప్రచురితమవుతున్నా దానిని అమలు విషయంలో మాత్రం పార్టీలకు చిత్తశుద్ధి కరువవుతున్నదని పేర్కొన్నారు. ఈ దరిమిలా బీసీ అణగారిన వర్గాల "ఆత్మగౌరవ సదస్సును" మార్చి 2వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా నిర్వహించనున్నామని తెలిపారు. సామాజిక మార్పు కోసం తెలంగాణ ప్రజలు ఎంచుకున్న ప్రభుత్వంలో సబ్బండ వర్గాలు ఏ విధమైన పరిపాలనను కోరుకుంటున్నాయో స్వయంగా తెలియజెప్పడానికి వివిధ రాజకీయ పార్టీల బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రతినిధులు, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, న్యాయ వ్యవస్థలోని ప్రముఖులు, జర్నలిస్టులు విద్యార్థి, ఉద్యమ ,కార్మిక మహిళా నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు సదస్సులో పాల్గొని తమ అభిప్రా యాలను వెలుబుచ్చనున్నారని తెలిపా రు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులు నేతృత్వం వహించనున్నారని పేర్కొన్నారు..

PUBLIC NOTICE

The General public is hereby informed that my client Sri. Golla Srikanth S/o. Golla Ramulu Yadav resident of Hyderabad Telangana has lost their original Sale Deed Link Documents of their property bearing municipal house no. 13-6-896, part and portion admeasuring 46.816 Sq.Mtrs equivalent to 56 Sq. Yards with vide document no. 657/1970 while travelling from Karwan to Secunderabad. The general public is hereby called upon that, if anyone found the mentioned document or if anyone has any objections, claims, right, lien, title over the above referred property, may handover / contact the undersigned within 15 days from the date of publication of this notice with relevant documents in support of their claim, otherwise my client will treat that there are no claims / objections from the general public and my client will not be bind by any claims made thereafter on this property.

B. Praveen Kumar, Advocate
2-18-112 Indira Nagar Colony,
Kalyanpuri Road Uppal
Hyderabad - 500039.
Mobile: 7702778939
bollapraveenkumar@gmail.com
TS2929/2021

గౌరవనీయులైనా సీనియర్ సివిల్ జడ్జి చేవేళ్ళ రంగారెడ్డి జిల్లా
O.S.NO.494 OF 2022

మధ్యన
ఖాదర్ బీ & ఇతరులు .....వాది
మరియు
MD కుబ్రా బీ మరియు ఇతరులు .... ప్రతివాదులు

శ్రీయుత
1. శ్రీమతి పద్మావతి వేమూలపల్లి భర్త ప్రసాద్‌రావు వయస్సు : 62 సం॥లు, నివాసము ఇంటి నెం. 2-2-20/B/3, దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ -50013
2. నర్సింహారెడ్డి నందికొండ తండ్రి అనంత్‌రెడ్డి వయస్సు : 62 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము ఇంటి నెం.3-79, న్యూ నాగోల్ కాలనీ, రోడ్ నెం.5, ఎల్బినగర్, హైదరాబాద్
3. అగ్నిహోత్రం రెడ్డి జొన్నలగడ్డ తండ్రి సురేందర్‌రెడ్డి వయస్సు : 36 సం॥లు, నివాసము ప్లాట్ నెం.59, రోడ్ నెం.71, ఫసే-III, జూబ్లీహిల్స్,హైద్రాబాద్- 500 096
4. శ్రీమతి గడ్డిపతి ఉమారాణి భర్త శ్రీనివాస్‌రావు వయస్సు : 46 సం॥లు, నివాసము ప్లాట్ నెం.116, పట్టాబి టవర్స్, D.No.1-7-1072, RTC X రోడ్, హైదరాబాద్
5. V. సుదీర్‌బాబు తండ్రి V. రామ మోహన్‌రావు వయస్సు : 51 సం॥లు, నివాసము ప్లాట్ నెం.409, కొరట్ల భవన్, డోర్ నెం. 3-6-778, హిమాయత్‌నగర్ రోడ్ నెం.14, హైదరాబాద్

పైన తెలిపిన వాదులు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదులపైన Suit For Declaration of title and recovery of Possession and Rectification of Revenue entries and to Declare the registered documents sale deed AGPA deeds and Gift deeds as null and void దావా సర్వే నేబర్ 331, విస్తీర్ణం ఏకరములు 5-08 గుంటలు, సర్వే నేబర్ 332/పార్ట్, విస్తీర్ణం ఏకరములు 6-10 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఏకరములు 11-18 గుంటలు, తంగడి గ్రామము, చేవెళ్ళ మండలము, రంగారెడ్డి గల భూమిపై దావా వేసియున్నారు. పై దావాలో ప్రతివాదులుగా మిమ్మన్ని చేర్చినరు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం O.S. No.494 OF 2022 తమరి హాజరుకై దావను 19-03-2024 నాటికి మార్చియున్నరు. కావున తమరు 19-03-2024 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టు యందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//
శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
H.No.4-2-879/10/1,
నియర్ గౌతమి జూనియర్ కాలేజీ,
వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్,
వికారాబాద్ జిల్లా
ఫోన్ : 9440356499

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE, AT: RAJENDRANAGAR
O.S. NO. 641 OF 2023

Between:
Mita Gosh & others ...Plaintiffs
And
The Tahsildar/ Mandal Revenue Officer, GANDIPET, Ranga Reddy District & All concerned ....Defendants

To,
All Concern

Please take notice that the above named Plaintiffs have filed the above O.S.No.641 of 2023 against you and others and the above case is posted to 12-03-2024, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader or through a pleader failing which the Hon'ble Court will be decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
(VISHAL KEDIA)
Advocate
#21-7-763, High Court,
Hyderabad-2.
Ph: 9391066568
Counsel for the Plaintiffs

గౌరవనీయులైనా సీనియర్ సివిల్ జడ్జి చేవేళ్ళ రంగారెడ్డి జిల్లా
IA NO. 685 OF 2021
IN
O.S.NO.494 OF 2022

మధ్యన
ఖాదర్ బీ & ఇతరులు .....వాది
మరియు
MD కుబ్రా బీ మరియు ఇతరులు .... ప్రతివాదులు

శ్రీయుత
1. శ్రీమతి పద్మావతి వేమూలపల్లి భర్త ప్రసాద్‌రావు వయస్సు : 62 సం॥లు, నివాసము ఇంటి నెం. 2-2-20/B/3, దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ -50013
2. నర్సింహారెడ్డి నందికొండ తండ్రి అనంత్‌రెడ్డి వయస్సు : 62 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము ఇంటి నెం.3-79, న్యూ నాగోల్ కాలనీ, రోడ్ నెం.5, ఎల్బినగర్, హైదరాబాద్
3. అగ్నిహోత్రం రెడ్డి జొన్నలగడ్డ తండ్రి సురేందర్‌రెడ్డి వయస్సు : 36 సం॥లు, నివాసము ప్లాట్ నెం.59, రోడ్ నెం.71, ఫసే-III, జూబ్లీహిల్స్,హైద్రాబాద్- 500 096
4. శ్రీమతి గడ్డిపతి ఉమారాణి భర్త శ్రీనివాస్‌రావు వయస్సు : 46 సం॥లు, నివాసము ప్లాట్ నెం.116, పట్టాబి టవర్స్, D.No.1-7-1072, RTC X రోడ్, హైదరాబాద్
5. V. సుదీర్‌బాబు తండ్రి V. రామ మోహన్‌రావు వయస్సు : 51 సం॥లు, నివాసము ప్లాట్ నెం.409, కొరట్ల భవన్, డోర్ నెం. 3-6-778, హిమాయత్‌నగర్ రోడ్ నెం.14, హైదరాబాద్

పైన తెలిపిన వాదులు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదులపైన Suit For Declaration of title and recovery of Possession and Rectification of Revenue entries and to Declare the registered documents sale deed AGPA deeds and Gift deeds as null and void దావా సర్వే నేబర్ 331, విస్తీర్ణం ఏకరములు 5-08 గుంటలు, సర్వే నేబర్ 332/పార్ట్, విస్తీర్ణం ఏకరములు 6-10 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఏకరములు 11-18 గుంటలు, తంగడి గ్రామము, చేవెళ్ళ మండలము, రంగారెడ్డి గల భూమిపై దావా వేసియున్నారు. పై దావాలో ప్రతివాదులుగా మిమ్మన్ని చేర్చినరు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం IA.NO. 685 OF 2021 in O.S. No.494 OF 2022 తమరి హాజరుకై దావను 19-03-2024 నాటికి మార్చియున్నరు. కావున తమరు 19-03-2024 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టు యందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//
శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
H.No.4-2-879/10/1,
నియర్ గౌతమి జూనియర్ కాలేజీ,
వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్,
వికారాబాద్ జిల్లా
ఫోన్ : 9440356499

పేరు మార్పు

దీక్షా జైన్‌వాలా సురానా, భర్త/ నవీన్ సురానా, తండ్రి/ దిలీప్‌కుమార్ జైన్‌వాలా, వయసు: సుమారు 30 ఏళ్లు, వృత్తి: స్వయం ఉపాధి, ఆర్/ఓ. ఇంటి నెం.1-11-197/ ఎ/బి, అరిహంత్ ఆశ్రయ్, శ్యాంలాల్ బిల్డింగ్, మేజెస్టిక్ మ్యాన్షన్ సమీపంలో, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500016 అను నేను నా భవిష్యత్ ప్రయోజనాల కోసం దీక్షా జైన్‌వాలా(నా పాత పేరు)ను దీక్షా జైన్‌వాలా సురానా గా మార్చుకుంటున్నానని ప్రకటిస్తున్నా.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT & SESSIONS JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT COURTS AT: KUSHAIGUDA.
G.W.O.P.No.22 OF 2024

Between:
Master Yashraj Kimtee,Rep.by her natural guardian Mother Smt Thara Kimtee & another ...Petitioners
AND
All Concerned ...Respondents

To,
All Concerned

The Petitioners herein filed the above O.P. seeking to appoint the Petitioner No.2 as Guardian of her Minor son Master Yashraj Kimtee i.e., Petitioner No.1 before the Hon'ble I Addl District Judge, Medchal Malkajgiri District Courts at Kushaiguda and the same is Posted on **19/03/2024 at 10:30 A.M.** for any objections from all the concerned. That incase of no objections is received before the above said Hon'ble Court, the matter will be decided on merits.

(By Order)
Hon'ble Judge I Addl District Judge, at Kushaiguda
K.Vedhamber Reddy
Advocate Malkajgiri Courts

IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.590 OF 2022

BETWEEN :
Smt.N.Vidya Devi and Others ...Plaintiffs
AND
Smt.C.Swarna Latha & Others ...Defendants

To,
1.T.Nagender, S/o.Not known to the plaintiff, A/a.75 Yrs, Occ:Retired Officer,
2.D.Sandhya, D/o.T.Nagender, A/a.50 Yrs, Occ: House wife,
3.B.Anuradha, D/o.T.Nagender, A/a.48 yrs, Occ:Housewife,
4.A.Rajani, D/o.T.Nagender, A/a.46yrs, Occ: Housewife,
(Defendants 2 to 5 are residents of H.No.12-2-59, J.P.Nagar, Bharath Nagar Colony, Hyderabad-500018)
5.Smt.G.Srilatha,D/o.Late N.Raghavendra, A/a.50yrs, Occ:Housewife,
6.Smt.V.Lavanya,D/o.Late N.Raghavendra, A/a.48 years, Occ: Housewife,
7.N.Sridhar, S/o.Late N.Raghavendra, A/a.46 years, Occ: Business,
8.Smt.S.Swaroopa Rani, W/o. S.Vijay Kumar, A/a.53 years, Occ: Housewife, R/o.Flat No.18, Dhanalakshmi Society, Mahindra Hills, Secunderabad.
...DEFENDANTS 2 TO 8 & 17

Please take notice that the above named Plaintiffs/Petitioners have filed the above Suit for Partition & Separate Possession and Perpetual Injunction and the same is posted for appearance of Defendants/Respondents No.2 to 8 and 17, before the said Hon'ble Court at **10.30 am. Dated 27-03-2024** in O.S.590/2022. In the aforesaid Suit for Partiton Separate and Separate Possession, and Perpetual Injuction Declaration of Land Admeasuring 700 Sq. Yards together with House bearing Municipal No.5-2-1028 (Old No.390) situated at Kocha Juney Waley Saheb, Nizam Shahi Road, Hyderabad District and bounded by and Suit for Partition and Separate Posession and Perpetual Injunction may enter their appearance either in person or through their Counsel along with Documentary Proof, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
K.ROHIT, Advocate
H.No. 1-1-65, SantoshNagar,
Malkajgiri,Hyderabad-500 047
Cell : 8121828998

IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST JUEGE: R.R.DIST COURT AT: NTR NAGAR.
E.P.No.163 OF 2016
IN
Dispute.No.346 OF 2012

Between:
M/s Margadarsi Chit Fund Limited ...Decree Holder
and
M/s.Sahadeva Enterprises & Others.. ...Judgment Debtors
Mr.Mohd Saleem, S/o.Mohd Akthar Pasha, R/o.5-47/1, Sy.Nos.334 & 335. Gunthapally, Hayathnagar (Mandal).R.R.Dist ...JDR.No.03

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize **the Decree Debt of Rs.44,55,146/-**, Auction is going to be held **on 12.03.2024** at Court premises **at 10.30 A.M..** Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR.No.3 Mr.MOHD SALEEM REGISTERED VIDE SALE DEED No.296/2010, DT.02.03.2010

All that the Structures Constructed ie., Poultry Farms, Sheds & Building Constructed in the Land bearing Survey No.334 admeasuring Ac.1.00Gts (Out of Ac.1.13 Gts) Situated at Gunthapally Village, Hayathanagar Revenue Mandal, Under Majeedpur, Grampanchayat, Ranga Reddy Dist with the Registration Sub-Dist: Ahadulpura, R.R.Dist and bounded as follows:-
North: 60" Wide Z.P.Road
East: Open Plot belongs to Donee
South: Donor's Land
West: Open Land Belongs to Sangh

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

(BY ORDER OF THE COURT)
K.YADAGIRI RAO, ADVOCATE FOR DHR.
OFF: 104, ADIToYA TOWERS,
VINAYAKA NAGAR, NEREDMET,
SECUNDERABAD.

IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
I.A.No.964 OF 2022
IN
O.S.No.590 OF 2022

BETWEEN :
Smt.N.Vidya Devi and Others ...Plaintiffs/Petitioners
AND
Smt.C.Swarna Latha & Others ...Defendants/Respondents

To,
1.T.Nagender, S/o.Not known to the plaintiff, A/a.75 rs, Occ: Retired Officer,
2.D.Sandhya, D/o.T.Nagender, A/a.50Yrs, Occ: Housewife,
3.B.Anuradha, D/o.T.Nagender, A/a.48yrs, Occ: Housewife,
4.A.Rajani, D/o.T.Nagender, A/a.46yrs, Occ: Housewife,
(Defendants 2 to 5 are residents of H.No.12-2-59, J.P.Nagar, Bharath Nagar Colony,Hyderabad-500 018)
5.Smt.G.Srilatha, D/o.Late N.Raghavendra, A/a.50yrs, Occ: Housewife,
6.Smt.V.Lavanya, D/o.Late N.Raghavendra, A/a.48yrs, Occ:Housewife,
7.N.Sridhar, S/o.Late. N.Raghavendra , A/a.46yrs, Occ: Business,
8.Smt.S.Swaroopa Rani, W/o. S.Vijay Kumar, A/a.53yrs, Occ: Housewife, R/o.Flat No.18, Dhanalakshmi Society, Mahindra Hills, Secunderabad.
...DEFENDANTS/RESPONDENTS 2 TO 8 & 17

Please take notice that the above named Plaintiffs/Petitioners have filed the above Suit for Partition & Separate Possession and Perpetual Injunction and the same is posted for appearance of Defendants/Respondents No.2 to 8 and 17, before the said Hon'ble Court **at 10.30 am. Dated 27-03-2024** in I.A.No. 964 OF 2022 IN O.S.No. 590 OF 2022. In the aforesaid Suit for Partiton Separate and Separate Possession, and Perpetual Injuction Declaration of Land Admeasuring 700 Sq. Yards together with House bearing Municipal No.5-2-1028 (Old No.390) situated at Kocha Juney Waley Saheb, Nizam Shahi Road, Hyderabad District and bounded by and Suit for Partition and Separate Posession and Perpetual Injuction may enter their appearance either in person or through their Counsel along with Documentary Proof, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
K. ROHIT, Advocate
H.No. 1-1-65, SantoshNagar,
Malkajgiri,Hyderabad-500 047
Cell : 8121828998

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD,
O.S. No. 848 of 2024

Between:
Smt. T.Laxmi & others ....Plaintiffs
AND
1. The Tahsildar Saidabad Mandal, Hyderabad
2. All Concerned ....Defendants

To,
All Concerned. ....Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for Declaration to declare the plaintiffs are legal heirs of Tanam Keshavulu Goud @ T.Keshavulu @ Tanam Keshavulu and the same is stand posted to 26-04-2024, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon'ble Court//
M/s T.Someswer, Advocate
Off at 16-2-741/B/47 Asmangadh,
T.V.Tower, Malakpet,
Hyderabad, T.S.
Cell No.9848026284

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM-MSJ-CUM-ADDL. FAMILY COURT,MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA.
F.C.O.P. No. 463 of 2023

Between:
G. Naga Rekha,D/o. G.Satyanarayana,A/a:38 Years,Door No.3-3-104/C,Opp:Mathrusri arcade Apts, Endowment Colony,Near Ayyappa Swamy Temple, Ramanthapur, Hyderabad. ...Petitioner
AND
S. Jagannath, ...Respondent

To,
S.Jagannath,S/o.S.Bhanumurthy,A/a:37 years,R/o.Door No.3-9-64/B,Sharada Nagar, ,Ramanthapur, Beside Laxmi NilayamApts, Amberpet,Hyderabad. ...Respondent

Take notice that the above case has been filed by the petitioner for seeking grant of Divorce by dissolving the marriage between the petitioner and respondent. Inspite of summons sent to you through Court and Post, the same were retuned un served. Whereas the Hon'ble Court was pleased to order notice to the respondent, through paper publication Hence, you are here by informed that the above said O P stands posted to 11.03.2024 at 10.30 A.M. for your appearance you are required to appear either in person or through your counsel, failing which the matter might be decided in your absence.

(ORDER BY HON'BLE COURT)
ABBURI SRINIVASA RAO N. RAMA LAKSHMI , Advocates
Plot No.650,HMT Hills,Kukatpally, Hyderabad – 72

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XI ADDL. METROPOLITAN MAGISTRATE , RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR
O.S.No.121 of 2024

Between:
SMT.PARIMI VENKATA LAKSHMI ....Plaintiff
AND
1.TAHASILDAR, GANDIPET MANDAL, HYDERABAD.
2.ALL THE CONCERNED ....Defendants

To
ALL CONCERNED\WHOM SO EVER CONCERN

Whereas **SMT.PARIMI VENKATA LAKSHMI, W/o.Parimi Subrah manyam**, aged 66 years, Occ: House wife, R/o.D.No.4-35, Plot No.888, Sri Nagar Colony, Puppala guda, Ranga Reddy District-500 075, T.S. instituted a suit against you, you are hereby summoned to appear in this Court in person, or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions **on the 2nd day of April 2024, at 10.30 AM O'clock**, to answer the claim; and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence or claim for set-off or counter-claim, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence or claim for set-off or counter-claim, you shall enter such documents in a list to be annexed to the written statement. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence. Take notice that, in default of your appearance on the day before mentioned, the petitionwill be heard and determined in your absence.

//By order of the Court//
SADOSI Legal Services
Ch.SRINIVASARAJU, S.V.ANANTHACHARYULU, SRI DHRUTI CHITRAPU ADVOCATES
64, Anand Nagar, Khairatabad, Hyderabad-500 004. Ph.&Fax: 040-23300102, Mob: 98480 54592

IN THE COURT OF THE HON'BLE I ADDL. JR CIVIL JUDGE: RAJENDRA NAGAR COURT: AT:R.R.DIST.
E.P.No.35 OF 2021
IN
ABR/CF/No.533 OF 2015

BETWEEN:-
M/s Margadarsi Chit Fund Pvt Ltd, ...Petitioner/ Decree Holder
AND
Mr.Akkinepally Yadagiri & Others. ...Respondents/ JDRs

To
Mr.V.Sarvan, S/o.V.Hari Chandru, R/o.H.No.3-15/2/1, Plot No.2P, Narsingh, Rajendra Nagar R.R.Dist ...JD.No.03

Please take notice that the above E.P. is filed against you for recovery of Rs.3,31,660/- (Rupees Three Lakhs Thirty One Thousand Six Hundred Sixty Only) and the same posted to: **11.03.2024** for your appearance in the court **at 10.30 a.m.** If you fail to attend the court on that day the matter will be heard setting you exparte and further steps follows.

//BY ORDER OF THE COURT//
K.YADAGIRI RAO, ADVOCATE FOR DHR.
OFF: 104, ADITYA TOWERS,
VINAYAKA NAGAR, NEREDMET,
SECUNDERABAD

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No.908 OF 2022

Between:
Sri.P.Ayub Khan ...Plaintiff
AND
1.Enkarala Shiva Krishna
And another ...Defendants

To
Enkarala Shiva Krishna, S/o. Anand, Aged about 26 years, Occ: Not known, R/o.13-4-561/33, New Ganga Nagar, Jiyaguda,Asifnagar, Hyderabad. **(Defendant No.1)**

The plaintiff filed above suit for perpetual injunction & Damages against the defendants. The Defendant No.1 is hereby informed to take Notice in the above suit, the same is posted **to 28-03-2024** for your appearance. The Defendant No.1 is hereby ordered by the above Hon'ble court to appear personally or through Advocate **on 28-03-2024 at 10:30AM** before the above Hon'ble court in the above said case. If you fail to appear before the said court on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
SRI.TANNIRU RAMBABU Advocate
Office at: H.No.11-2-471/2, Seven Hills Sadan, Seethafalmandi, Secunderabad-61
Cell No. 7702728777

IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.No.963 OF 2022
IN
O.S.No.590 OF 2022

BETWEEN :
Smt.N.Vidya Devi and Others ...Plaintiffs/Petitioners
AND
Smt.C.Swarna Latha & Others ...Defendants/Respondents

To,
1.T.Nagender, S/o.Not known to the plaintiff, A/a.75 Yrs, Occ: Retired Officer,
2.D.Sandhya, D/o.T.Nagender, A/a.50Yrs, Occ: Housewife,
3.B.Anuradha, D/o.T.Nagender, A/a.48 yrs, Occ: Housewife,
4.A.Rajani, D/o.T.Nagender, A/a.46 yrs, Occ: Housewife,
(Defendants 2 to 5 are residents of H.No.12-2-59, J.P.Nagar, Bharath Nagar Colony,Hyderabad-500 018)
5.Smt.G.Srilatha, D/o.Late N.Raghavendra, A/a.50 yrs, Occ: Housewife,
6.Smt.V.Lavanya, D/o.Late N.Raghavendra, A/a.48 yrs, Occ: Housewife,
7.N.Sridhar, S/o.Late N.Raghavendra, A/a.46 yrs, Occ: Business,
8.Smt.S.Swaroopa Rani, W/o. S.Vijay Kumar, A/a.53 yrs, Occ: Housewife, R/o.Flat No.18, Dhanalakshmi Society, Mahindra Hills, Secunderabad.
...DEFENDANTS/RESPONDENTS 2 TO 8 & 17

Please take notice that the above named Plaintiffs/Petitioners have filed the above Suit for Partition & Separate Possession and Perpetual Injunction and the same is posted for appearance of Defendants/Respondents No.2 to 8 and 17, before the said Hon'ble Court at **10.30 am. Dated 27-03-2024** in I.A.No.963 OF 2022 IN O.S.No. 590 OF 2022 any person or persons who have interest in the above suit may implead themselves in the aforesaid Suit for Partiton Separate and Separate Possession, and Perpetual Injuction Declaration of Land Admeasuring 700 Sq. Yards together with House bearing Municipal No.5-2-1028 (Old No.390) situated at Kocha Juney Waley Saheb, Nizam Shahi Road, Hyderabad District and bounded by and Suit for Partition and Separate Posession and Perpetual Injuction may enter their appearance either in person or through their Counsel along with Documentary Proof, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
K. ROHIT, Advocate
H.No. 1-1-65, SantoshNagar,
Malkajgiri,Hyderabad-500 047
Cell : 8121828998

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL DISTRICT JUDGE,YADADRI-BHONGIR: AT BHONGIR
O.S.NO.50 OF 2020

BETWEEN:
Smt. Medi Sabitha and others ....Plaintiffs
AND
Akula Muralidhar Rao and others ....Defendants

NOTICE

To
2. Akula Dineesh,W/o T.Venkateshwar Rao,D/o late Venkateshwar Rao, Aged about 58 years, Occ: Household, R/o H.No. 1-8-1/MIG-11/B16/F, Baghlingampally, Hyderabad.

That the above case is filed by the plaintiffs for Partition and Separate Possession of the Suit Schedule Property and also for recovery of the compensation amount of Rs. 25,46,312/- plaintiffs 3/7th share out of Rs.59,41,394/- and Lease Amount of Rs.7,90,714/- out of total Lease Amount of Rs.18,45,000/- from the person and properties of the defendant no.1 and also to declare registered Lease Deed Doc No.4465/2010, dated 20-11-2020 of SRO -Bhongir as null and void and not binding on the plaintiffs and the said case is posted on 13-03-2024 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case on 13-03-2024 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT //
G SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR.

BEFORE THE HON'BLE COURT OF I ADDL DISTRICT AND SESSION JUDGE CUM MSJ CUM ADDL FAMILY COURT JUDGE AT: MALKAJGIRI
FCOP.NO. 967 OF 2023

Mrs. J. PADMA W/O J Lakshmi Narayan Rao, Aged; 60 yrs, Occupation: Housewife, R/o. #201, Plot 68, Shaili Gardens, JJ Nagar Post, Yapral, Hyderabad - 500087 ..Petitioner
And
Mr. J Lakshmi Narayan Rao, S/o.Late. J.L.Narasimha Rao, Aged: 68 yrs Occupation: present occupation not known F-2, Vamshi Apartments, MES Colony, Venkatapuram Alwal, Secunderabad-500015. ...Respondent

PUBLICATION ORDER

The above said FCOP.No. 967 of 2023 is filed for Decree of Dovorce under section 13(1) (ib) Hindu Marriage Act against the above mentioned Respondent No.1. The Respondent No.1 to take notice that date of hearing of the above FCOP.No. 967 of 2023 is fixed on 10-03-2024 at 10.30 a.m. The Respondent 1 should present themselves in person or through their counsel on 10-03-2023 at 10.30 a.m failing which the matter will decided Ex Partee

I ADDL DISTRICT AND SESSION JUDGE CUM MSJ CUM ADDL FAMILY COURT JUDGE
G.MALLESHAM
COUNSEL FOR THE PETITIONER GULARI MALLESHAM ADVOCATE & NOTARY
Flat No. 105, Bharani Heights, Bharani Colony, Sainikpuri, SEC'BAD-500.094., T.S., INDIA

IN THE COURT OF THE JFCM CUM SPL MOBILE PCR ACT CUM IV MM/IV JR.CIVIL JUDGE RR DISTRICT AT : L B NAGAR
O.S.203/20200

Between
Dr Y Adinarayana s/o Late Y V Krishna Rao, aged about 75yrs, Occ; Retd, r/o Flat No.507, Sri Krishna Towers, CherukuThota Colony, Saroornagar, RR District, Telengana State. ...Plaintiff
And
1 D Seshagiri Rao s/o D Ramamohana Rao, Aged about 64yrs, Occ; Business, R/oR.T.C.Colony, Gudivada, Krishna District.
2. Smt P Sri Dhana Lakshmi w/o P Sham Sunder, Aged about 61 yrs, Occ; Housewife, r/o 33-16-2, Kadiyalavari Street, Seetharama puram, Vijayawada, Andhra Pradesh-4.
3 Smt D Anjani w/o D Satyendra nath, Aged about 62 yrs, Occ; Housewife,
4 YaminiSakku d/o D Satyendra nath, Aged about 42 yrs, Occ; Housewife,
5.LaxmiSakku d/o D Satyendra nath, Aged about 40 yrs, Occ; Housewife, Defendants 3 to 5 c/o Flat No. 101, Abhyudaya Apartments, near Aayush Hospital, Vijayawada. Andhra Pradesh. ...Defendant

Take notice that the Plaintiff has filed suit for specific performance in respect of immovable property situated in Saroornagar, RR District. The Hon'ble Court has directed substituted service to Defendants 2 to 5 in the I.A filed along with the suit above and has posted for the appearance of Respondents 2 to 5 on 1-3-2024 at 10-30 a.m. for your appearance in person or through a counsel failing which the suit will be decided ex parte on merits.

(By order of the Hon'ble Court in I.A. /2023 in O.S.203/2020 dated 1-2-2024)
Vijay Ashrit, Advocate
2nd Floor, VNR Complex,
Kachiguda, Hyderabad-27.
Cell: 7337055507

'అనాథ వృద్ధులకు అండగా అక్షిత ఫౌండేషన్'




నవతెలంగాణ- బడంగ్‌పేట్

అనాథ వృద్ధులకు అక్షిత ఫౌండేషన్ అండగా నిలిచి, మానవతా హృదయంతో సేవ చేస్తున్నట్టు ఆ ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ తెలిపారు. నగరంలోని రోడ్డు పక్కన కనీస సౌకర్యాలు లేని స్థితిలో జీవిస్తున్న ఓ అనాథ వృద్ధురాలి గురించి స్థానిక రిపోర్టర్ అక్షిత ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు బుధవారం అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమెకు కొత్త బట్టలు, బెడ్ షీట్స్, నిత్యావసర సరుకులు, కొంత ఆర్థిక సాయం చేసినట్టు సన్నీ కుమార్ తెలిపారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం : సురేశ్ గుప్తా



నవతెలంగాణ - చైతన్యపురి

రక్తదానంతో ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదాతలు కావచ్చు అని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ సురేశ్ గుప్తా అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, మారుతీ టెక్నాలజీస్, ఎస్వీ ఇన్ఫోటెక్, తలసేమియా, సికిల్సెల్ సొసైటీ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎస్వీ ఇన్ఫో టెక్‌లో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సురేశ్ గుప్తా ప్రారంభించారు. 32 మంది విద్యార్థులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తలసేమియా, సికిసెల్ ఎనీమియాతో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలవాలని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విసిరెడ్డి లక్ష్మి, సభ్యులు శ్యామ సుందరి, నిర్వాహకులు మారుతి టెక్నాలజీస్ డైరెక్టర్ కె. మారుతి, ఎస్వీ ఇన్ఫోటెక్ డైరెక్టర్ కమలాకర్‌రాజు పాల్గొన్నారు.



చోరీ చేసిన కార్లు కొనుగోలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

చోరీ చేసిన ఖరీదైన కార్లను కొనుగోలు చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను స్పెషల్ జోనల్ క్రైమ్ టీ అరెస్టు చేసింది. బుధవారం సీసీఎస్ డీసీపీ తెలిపిన వివరాల మేరకు బెంగుళూర్, ఢిల్లీకి చెందిన కార్తీక్, షేక్ అబ్దుల్, ఎండీ ఫేరోజ్, షేక్ షాహిద్ అలీ, జీఎస్ కుమార్, మాహ్మద్, లావన్ కుమార్, సైఫ్ అలీ ఖాన్‌తోపాటు మరి కొందరు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. ఈ ముఠా ఫార్చ్యూనర్, టొయాటా, హ్యుందాయ్, బెలోనో, క్రిస్టా లాంటి చోరీ చేసిన ఖరీదైన కార్లను కొనుగోలు చేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న నిందితులు తెలిసిన వారితో పాటు ఓయలెక్స్‌లో ప్రకటనలిస్తూ వాటిని విక్రయిస్తూ సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతున్నారు. ఇదిలావుండగా బహదూర్‌పురాలో వాహనాలను తనిఖీ చేస్తుండగా అటుగా వచ్చిన నెంబర్‌ప్లేట్ లేని ఐ-20కారును పోలీసులు ఆపారు. సరైన పత్రాలు లేకపోవడంతో అందులోవున్న లావన్ కుమార్‌ను అదుపులోకి తీసుకోవడంతో అసలు విషయం వెలుగుచూసింది. నిందితుడు తెలిపిన వివరాల మేరకు మిగిలిన వారిని అరెస్టు చేశారు. నిందితులపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌లో 12కు పైగా కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా వాహనాలు కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలను సరిచూసుకోవాలని పోలీసులు సూచించారు.తప్పుడు పత్రాలతో విక్రయించే కార్లను కొనుగోలు చేసి ఇబ్బందుల్లో పడొద్దని కోరారు. ఈ సమావేశంలో ఏసీపీ జీ.వెంకటేశ్వర రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డీ.బిక్షపతి, ఎస్‌ఐ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మహిళకు హైదరాబాద్‌లో మూలకణ చికిత్స



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరు నెలల క్రితం వరకు ఆమె తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడేవారు. ఎడమ మోకాలు వద్ద ఆర్థరైటిస్ కారణంగా అడుగుతీసి అడుగు వేయలేకపోయేవారు. అలాంటి పరిస్థితి కొన్నేండ్లపాటు అనుభవించారు. చివరకు హైదరాబాద్‌లో ఆమెకు అద్భుతమైన చికిత్స లభించింది. రీజెన్ ఆర్థోస్పోర్ట్ క్లినిక్‌కు చెందిన డాక్టర్ వెంకటేశ్ మొవ్వా ఆమెకు ఈ చికిత్స చేశారు. తన సమస్య ఏంటో.. దానికి పరిష్కారం ఎలా లభించిందో నోయిడాకు చెందిన మీనాక్షి సెహగల్ వివరించారు. 'ఇక్కడకు రావడానికి ముందుగా డాక్టర్ వెంకటేశ్ మొవ్వాతో ఫోన్‌లో మాట్లాడాను. అప్పుడే ఆయన ఈ చికిత్స గురించి చెప్పారు. ఆ కన్సల్టేషన్ నా జీవితంలో గణనీయమైన మార్పులకు కారణమైంది. మూడు నుంచి నాలుగు వారాల పాటు పూర్తిస్థాయి చికిత్స, వ్యాయామాలు, తీసుకోవాల్సిన ఆహారం.. వీటన్నింటినీ నిపుణులైన ఫిజియోథెరపిస్టు వివరించారు. మూడు నెలల తర్వాత మొదటి బూస్టర్ డోసు ఇచ్చారు. ఆ తర్వాత అన్ని పనులు చేసుకోగలుగుతున్నాను.

కాలినొప్పి తర్వాత కూడా సరికొత్త జీవితం సాధ్యం : డాక్టర్ వెంకటేశ్ మొవ్వా



"మీనాక్షి సెహగల్‌కు మోకాలిలోని మినిస్కస్ దెబ్బతింది. దాని వలన ఆమె ఇబ్బంది పడేవారు. ఆమె సొంత మూలకణాలను మేం సేకరించి, పాడైన ప్రాంతంలోకి ఇంజెక్ట్ చేశాం. దానివల్ల వాటిని పునరుద్ధరించగలిగాం. ఫిజియోథెరపీ తర్వాత ఆమె పూర్తిగా కోలుకున్నారు. సాధారణంగా కొంత పెద్ద వయసు వచ్చిన తర్వాత మోకాలు అరిగిపోతుందని, ఏమీ చేయలేమని వదిలేస్తారు. క్రమంగా పనులన్నీ మానుకుంటారు. దానివల్ల బరువు పెరుగుతారు. కానీ మోకాలు పూర్తిగా పాడయ్యేలోపు దాన్ని బాగుచేస్తే కొత్త జీవితాన్ని మొదలు పెట్టవచ్చు. అందుకు మీనాక్షి సెహగల్ జీవితమే నిదర్శనం" అని తెలిపారు.

ఇద్దరు పిల్లలను దత్తత తీసుకున్న డాక్టర్ స్రవంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ గైనిక్ అంకాలజిస్టు డాక్టర్ స్రవంతి తన పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరు అనాథ పిల్లలను దత్తత తీసుకున్నారు. హైదరాబాద్ నాలాల్‌నగర్‌కు చెందిన ది హైదరాబాద్ చిల్డ్రన్ ఎయిడ్ సొసైటీకి చెందిన నాలుగేండ్ల సాదియా భేగం, ఏడేండ్ల తులసి అనే ఇద్దరు బాలికలను దత్తత తీసుకున్నారు. మదర్స్ నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సైతం సందర్శించి వృద్ధులకు సంబంధించిన ఆహార పదార్థాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఏడాదీ తన పుట్టినరోజు సందర్భంగా ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుని, వారి కాళ్ల మీద వారు నిలబడే వరకు వారి బాగోగులు తాను చూసుకుంటానని తెలిపారు. ఇలాంటి అవకాశం రావడం సంతోషం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సాటి మనిషికి సహాయ, సహకారాలు అందిస్తూ సమాజావృద్ధి పాటుబడాలని వారు కోరారు. గైనిక్ అంకాలజిస్టు విభాగంలో చేస్తున్న కృషికి పలు అవార్డులు సైతం సొంతం చేసుకున్నారు. టీబీ వ్యాధికి వ్యాక్సిన్ కనుగొన్న పద్మభూషణ్ జిబి తల్వార్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు. సోమాజిగూడలోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సలహాదారులుగా పని చేస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో డాక్టర్ స్రవంతి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, మీడియా కార్యదర్శి జయరాం, సభ్యులు చింత శ్రీనువాస్, జి.హరిప్రకాశ్, వరికుప్పల గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉరుకులు.. పరుగులు



- గ్రేటర్‌లో మొదలైన ఇంటర్ పరీక్షలు.. తొలిరోజు ప్రశాంతం
- 5వేలకుపైగా విద్యార్థుల గైర్హాజరు
- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- నేడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా షురువయ్యాయి. తొలిరోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లాలో మొదటి పరీక్షలకు 3182 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల సయమం కావడంతో నగరంలో అక్కడక్కడ ట్రాఫిక్ జామ్‌లతో పాటు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంలో కొంత గందగోళానికి గురయ్యారు. అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించినప్పటికీ.. అక్కడక్కడ విద్యార్థులు రోడ్లపై ఉరుకులు పరుగులు తీస్తూ కనిపించారు. పరీక్షా కేంద్రాల వద్ద కొంత హడావుడి కనిపించింది. ఇక నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇంటర్మీడియట్, రెవెన్యూ అధికారులతోపాటు ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు, సిట్టింగ్ స్కాడ్ బృందాలను తనిఖీలు నిర్వహించారు. తొలి రోజు ఎలాంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపియింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోలేదు, ప్రశాంతంగా జరిగినట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు షెడ్యూలు ప్రకారం నేడు జరగనున్నాయి.

సికండియర్ 'పరీక్ష'కు ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో తొలిరోజు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే జరగనున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న తెలిపారు. విద్యార్థులు నిర్దేశిత సమయానికి గంట ముందే ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్ జిల్లాలో బుధవారం జరిగిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 3182 మంది గైర్హజరైనట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణకుగాను జిల్లా వ్యాప్తంగా 242 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

గ్రేటర్ పరిధిలో 5547 మంది గైర్హాజరు

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 85,914 మంది ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 82,732 మంది హాజరయ్యారు. ఇందులో జనరల్ 81,551 ఉండగా.. అందులో 78,632 మంది హాజరు కాగా, 2919 గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ కోర్సుకు సంబంధించి 4,363 మంది విద్యార్థులకు గాను 4,100 మంది హాజరు కాగా.. 263 మంది గైర్హాజరయ్యారు. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం జనరల్ విద్యార్థులు 67,539 మందికిగాను 66,016 మంది హజరు కాగా.. 1523 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషన్‌ల్ కోర్సుకు సంబంధించి 1,252 మంది విద్యార్థులకు గాను, 1,182 మంది హాజరు కాగా, 70 మంది గైర్హాజరయ్యారు. అలాగే రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 78,153 విద్యార్థులకుగాను 77,381 మంది విద్యార్థులు మాత్రమే హాజరుకాగా.. మిగిలిన 772 మంది గైర్హాజరయ్యారు. ఇదిలావుంటే కొన్ని చోట్ల ఉదయం 8.45 తర్వాత వచ్చిన విద్యార్థులను మొదటి తప్పిదంగా హెచ్చరించి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. మాల్‌ప్రాక్టీస్, మాస్‌కాపియింగ్ వంటి ఎలాంటి కేసులు నమోదు కాలేదు. తల్లీదండ్రులు తమ పిల్లలను తీసుకుని పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంతో ఆయా సెంటర్ల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో విద్యార్థులు కొంత ఇబ్బంది పడ్డారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..రిజిస్టర్ల పరిశీలన

హైదరాబాద్ జిల్లా పరిధిలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్, పది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు హైపర్ కమిటీ, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయగా.. ఆయా బృందాలు పరీక్షల నిర్వహణపై తనిఖీలు చేశారు. అంతేగాక ప్రతి కేంద్రానికీ ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులను నియమించారు. ఇదిలావుంటే నగరంలోని సైఫాబాద్ ఫిట్జీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇంటర్మీడియట్ విద్యాధికారి ఒడ్డెన్నతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును గమనించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించారు. జిరాక్స్ సెంటర్లను మూసివేశారు. ఇక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో డీఐఈవో కిషన్ తదితరులు పర్యవేక్షించారు.



జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ - చైతన్యపురి

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చు అని ఇస్రో సైంటిస్ట్ కృష్ణ కిశోర్ బాబు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం, సివి రామన్ జయంతి సందర్భంగా..ఆర్కేపురంలోని భాష్యం పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సివి రామన్ సైన్స్ ఎద్యు ఎక్స్పో 2023- 24 కార్యక్రమాన్ని భాష్యం పాఠశాల జె డి ఓ అంకమ్మ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన 250 నూతన ఆవిష్కరణలు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం హైదరాబాద్ సీఈవో చైతన్య, ప్రిన్సిపాల్ అప్పారావు, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ అనుపమ, ఉపాధ్యాయులుచ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్




ఎల్బీనగర్‌లో ఉన్న ఆక్సూర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ పుణ్యవతి మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదుల్లో పాఠాలు బోధించడంతో పాటు వారిలో ఉన్న సృజనాత్మకతను బయటికి వెలికి తీయడానికి అనేక ప్రాజెక్ట్ వర్క్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్



నేటి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నిపుణులు సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని కూచిపూడి సైంటిస్టు, డీఆర్ డీఓ డిప్యూటీ టెక్నాలజీ డైరెక్టర్ డా.శ్రీనివాస్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ అగ్రహారం ఛందోజి రావ్, లెక్చరర్స్ డాక్టర్.కిరణ్మై, రాంగోపాల్ రెడ్డి, తనూజా, రాజేశ్వరి, శ్రీనివాస్, సురేష్, ఎంకన్న, సురేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోషనగర్



జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని హైదరాబాద్‌లోని సంతోష్ నగర్‌లో ఉన్న భాష్యం ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక నమూనాలు తయారు చేసి చూపరులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో



జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల జడ్ ఈవో అంకమ్మ రావు, పాఠశాల ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్యం టెక్నో స్కూల్లో సైన్స్ ఫెయిర్




నవతెలంగాణ - సిటీబ్యూరో

పెద్ద అంబర్‌పేట్ సత్యం టెక్నో స్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌ను బుధవారం ఘనంగా నిర్వహించినట్టు స్కూల్ చైర్మన్ గుజ్జ సత్యం, ప్రిన్సిపాల్ డైరెక్టర్ గంజి అరవింద్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్, డైరెక్టర్స్ వెంకటేష్, సౌజన్యలతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్త సివి రామన్ ఎఫెక్ట్ రేడియేషన్‌ను కనుగొన్న ఈరోజును మనం జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశ నిర్మాణానికి, ఆర్థిక పురోగతికి సైన్స్ చాలా అవసరం అని వివరించారు. సి.వి.రామన్‌తో పాటు జగదీష్ చంద్రబోస్, శాంతి స్వరూప్ బాట్‌నగర్, హెూమి జాంగిర్ బాబా, వెంకట్రామన్ రామకృష్ణన్, సీ న్ రావు వంటి సైంటిస్టులు దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులు సైన్స్ సామాజిక రంగాలకు సంబంధించి వివిధ రకాలుగా తయారు చేసి ప్రదర్శించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా టైలర్స్ డే



నవతెలంగాణ - చైతన్యపురి

కుల సర్వేతో బడుగుల జీవితాలలో వెలుగులు వస్తాయని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రాం భవన్‌లో తెలంగాణ మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన 'ప్రపంచ టైలర్స్ డే' వేడుకలను రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ వెంకట్రావు, మేరు సంఘం రాష్ట్ర ప్రతినిధులు కొవ్వూరు భాస్కరరావు, పొడిశెట్టి నరసింగరావు, అడపా వెంకటేశ్వరరావు, దీకొండ నరసింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్, బాబా చంద్రపాల్, సంగేవార్, రావి పాపన్న, రావి పాపన్న, కీర్తిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

టైలర్స్ డే సందర్భంగా ఓల్డ్ మలక్‌పేట్‌లో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె సురేష్ ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, సుధాకర్, అనిల్, సతీష్, ప్రకాష్, బాబు శ్రీనివాస్, అమరేందర్ గౌడ్, చౌకి రవికుమార్ పటేల్, రాజశేఖర్ రెడ్డి, అర్వింద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

ప్రస్తుత ఆధునిక కాలంలో రెడీమెడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకీ తగ్గిందని, పరిస్థితి దయనీయంగా మారిందని టైలర్స్ డే సందర్భంగా సీపీఐ(ఎం) నందనవనం శాఖ నాయకులు మంథని యాదయ్య (టైలర్) ఆవేదన వ్యక్తం చేశారు. టైలరింగ్ వృత్తిపైన ఆధారపడుతున్న వారిని గుర్తించి, సబ్సిడీ రుణాలు, ఉచిత కరెంట్ అందిస్తూ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కొన్నేండ్ల నుండి టైలరింగ్ వృత్తిని నమ్ముకున్న వారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. దర్జీ వృత్తి పరంగా ఆరోగ్య సమస్యలు, కంటిచూపు దెబ్బ తినడంతో భవిష్యత్ అంధకారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి దర్జీ వ్యవస్థను కాపాడాలని కోరారు.



ఈ సారి ఫిబ్రవరి లోనే వేసవి వచ్చేసింది. పగటి పూట వేడి గాలులు మెల్లమెల్లగా పెరుగుతున్నాయి. ఇంకొద్ది రోజులయితే భానుడు తన ప్రతాపాన్ని ఇంక చూపించక మానడు... పగలంతా సూర్యుడి భగభగలకు బలికాక తప్పదు.. మరి ఈ వేడి నుంచి ఉపశమనం పొందాలంటే అందరూ చల్లని చల్లని పానీయాలను ప్రిఫర్ చేస్తారు. కడుపులో చల్లగా అంటే... ఏది పడితే అది తాగితే అనారోగ్యాల పాలు కాక తప్పదు. దీనితో పాటు ఇంట్లో రెగ్యులర్‌గా చేసుకునే నిమ్మకాయ, మజ్జిగలతో ఫ్రూట్ జ్యూస్‌ల లాంటివి కాకుండా కొంచెం వెరైటీగా టేస్ట్ చేద్దాం అనుకుంటే ఫలూదా ప్రయత్నించాల్సిందే. పిల్లలు, పెద్దలు కూడా తాగేందుకు బాగా ఆసక్తి చూపుతారు. అంతే కాదు, బయటి ఆహారంపై భద్రత ఉండదు కూడానూ. మరి ఇంట్లోనే ఫ్రూట్ ఫలూదా ఎలా తయారు చేసుకోవచ్చో ఓ సారి చూసేద్దామా..

ఫిదా ఫలూదా...



ఫ్రూట్‌తో...

కావాల్సిన పదార్థాలు : ఫలూదా (సబ్జా గింజలు) - రెండు చెంచాలు, సేమ్యా - అర కప్పు, పాలు - ఒకకప్పు, యాపిల్, అరటి - సగం ముక్క, పైనాపిల్ - పావు ముక్క, దానిమ్మ గింజలు - పావు కప్పు, రోజ్ సిరప్ - ఒక చెంచా, కండెన్స్‌డ్ మిల్క్ - పావు కప్పు

తయారు చేసే విధానం : ముందుగా స్టవ్ ఆన్ చేసి సేమ్యాను సగం ఉడికేలా చేసుకుని సిద్ధంగా పెట్టుకోవాలి. ఒక పొడవాటి గాజు గ్లాసును తీసుకుని, రెడీ చేసి పెట్టుకున్న సేమ్యాను అందులో వేసుకోవాలి. మరిగించి చల్లార్చి పెట్టుకున్న పాలను ఇందులో పోయాలి. నానబెట్టి పెట్టుకున్న సబ్జా గింజలను వేసుకోవాలి. ఇప్పుడు చెంచాడు రోజ్ సిరప్ వేసుకోవాలి. తర్వాత యాపిల్, అరటి, పైనాపిల్ ముక్కలను చిన్నగా కట్ చేసి వేసుకోవాలి. ఇందులోనే కండెన్స్‌డ్ మిల్క్ వేసుకోవాలి. ఇప్పుడు ఈ గ్లాస్‌ను రెండు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. తర్వాత బయటకు తీసి దానిమ్మ గింజలతో అలంకరించాలి. అంతే కూల్ కూల్ ఫలూదా రెడీ.

రాయల్ ...



కావాల్సిన పదార్థాలు : నీళ్లు - రెండు కప్పులు, వెర్మిసెల్లి - అర కప్పు, సబ్జా - మూడు చెంచాలు, పాలు - ఒక గ్లాసు, చెక్కెర - ఒక చెంచా, రోజ్ సిరప్ - రెండు చెంచాలు, కాజు, బాదం, పిస్తా - అర కప్పు (చాప్ చేసుకుని పెట్టుకోవాలి), ఐస్ - ఒక చిన్న క్యూబ్, టూటీ ఫ్రూటీ - మూడు చెంచాలు, వెనీలా ఐస్ క్రీమ్ - అర కప్పు

తయారు చేసే విధానం : స్టవ్ ఆన్ చేసి కడాయి పెట్టి అందులో రెండు కప్పుల నీళ్లు పోసి బాగా కాగాక వెర్మిసెల్లి వేసి సన్న మంట మీద ఉడికించాలి. ఈ వెర్మిసెల్లి ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి బాగా చల్లారనివ్వాలి. సబ్జా నాలుగు గంటల ముందే నానబెట్టి పెట్టుకోవాలి. ఒక గ్లాసు కాగబెట్టిన పాలు తీసుకుని అందులో చెక్కెర, ఒక చెంచా రోజ్‌సిరప్ వేసి బాగా కలపాలి. ఐస్ క్యూబ్‌ను క్రష్ చేసి పక్కన పెట్టుకోవాలి. ఒక గ్లాస్ తీసుకుని అందులో రెండు చెంచాల సబ్జా, ఐస్, రెండు చెంచాల వెర్మిసెల్లి, టూటీ ఫ్రూటీ రెండు చెంచాలు, ఒక చెంచా రోజ్ సిరప్ తర్వాత మిగిలిన సబ్జా, వెర్మిసెల్లి, టూటీఫ్రూటీ, వెనీలా ఐస్ క్రీమ్ అర కప్పు, కలిపి పెట్టుకున్న పాలు అన్ని వేసుకుని పైన డ్రైఫ్రూట్స్‌తో గార్నిష్ చేసుకుంటే సరి.

ఈ విషయాలు తెలుసా..?

మారుతున్న కాలంతో పాటు పని వేళల్లో మార్పులొచ్చాయి. వాటికి తగినట్టుగానే నిద్ర విషయంలోనూ ఆ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏ సమయంలో ఏం చేయాలో అది చేయకపోతే సమస్యలను కొని తెచ్చుకున్నట్టే అనేది నిద్ర విషయంలో బాగా సరిపోతుంది. నిద్ర తగ్గడానికి కారణాలు ఒకటి, రెండు కాదు.. అనేకం ఉన్నాయి. ఉద్యోగ సమయాలు, అందుబాటులో ఉన్న టెక్నాలజీ, మారుతున్న జీవనసరళి వంటివి నిద్రపై ఎంత ప్రభావం చూపుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే నిద్ర మనకు ఎంత అవసరమో, సరిగా నిద్రపోకపోతే ఏర్పడే సమస్యలేంటో తెలుసుకుందాం...



శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. మనిషికి ఎనిమిది గంటల నిద్ర తప్పనిసరి. ఎప్పుడైనా తప్పనిసరైతే ఆ సమయాన్ని కొంచెం తగ్గించుకోవడం వల్ల పెద్ద సమస్యలు ఉండవు. కానీ అదే అలవాటైతే మాత్రం అనేక శారీరక, మానసిక సమస్యలకు దారి తీస్తుంటాయి. అంతేకాదు, నిద్ర అవసరం కదా అని అదే పనిగా నిద్ర పోయినా ప్రమాదమే. ప్రపంచవ్యాప్తంగా అన్ని వయస్సుల వారికి రోగాలెలా వస్తాయో చూస్తే.. ఎక్కువ నిద్ర, తక్కువ నిద్ర రెండూ ఆరోగ్యానికి మంచివి కావని పలు అధ్యయనాల్లో తేలింది. ఆరోగ్యంగా ఉండాలంటే మాత్రం ఎనిమిది గంటల నిద్ర తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు.

తేడాలు

ఎక్కువ నిద్ర, తక్కువ నిద్ర విషయానికి వస్తే ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోవడాన్ని తక్కువ నిద్ర అని, పది గంటల కన్నా ఎక్కువ నిద్రపోవడాన్ని ఎక్కువ నిద్ర అని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివి కావట. అయితే ఇది అందరికీ ఒకేలా వర్తించదు.

అప్పుడే పుట్టిన పిల్లలు 18 గంటలు నిద్ర పోవాలని, చిన్న పిల్లలు 11 గంటలు నిద్రపోవాలని, టీనేజిలో ఉండే వారు 10 గంటలు నిద్రపోవాలని నిపుణులు అంటున్నారు. నిద్రలేమి, అనారోగ్యం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని లండన్‌లో నిర్వహించిన ఓ పరిశోధనలో వెల్లడైందట. ఈ రోజుల్లో ఎక్కువ నిద్ర పోయే వారు అరుదుగానే ఉంటారు. ఇక తక్కువ నిద్ర పోయే వారికి సంబంధించి కొన్ని విషయాలున్నాయి.

శరీరంపై ప్రభావం

నిద్రలేమి ఎన్నో రుగ్మతలకు దారి తీస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. నిద్రలేమికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 153 అధ్యయనాల్లో చాలా మందికి నిద్రలేమితో మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చాయని వారు కనుగొన్నారు. యుక్తవయసులో వరుసగా కొన్ని రాత్రులు నిద్రలేకుండా ఉంటే కూడా అది మధుమేహానికి దారి తీస్తుందని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. నిద్రలేమితో రక్తంలో గ్లూకోస్ స్థాయిని నియంత్రించే సామర్థ్యం దెబ్బతిని, తత్ఫలితంగా నిద్రలేమి రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. దీంతో తొందరగా ఇన్‌ఫెక్షన్‌లు సోకే అవకాశముంటుందని ఆ అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఏడు గంటల కన్నా ఎక్కువ నిద్ర పోయేవారి కన్నా, తక్కువ నిద్రపోయేవారికి జలుబు త్వరగా వస్తుందని ఓ అధ్యయనంలో తేలింది.

నిద్రలేమితో ఆకలిని పుట్టించే హార్మోన్ గ్రెలిన్ ఎక్కువగా విడుదలయ్యి ఆకలి ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుందని, కడుపు నిండిందనే భావన కల్పించే హార్మోన్ లెప్టిన్ తక్కువగా విడుదలయ్యి మరింత ఆహారం తినేవిధంగా చేసి, ఊబకాయానికి దారి తీస్తుందని మరో అధ్యయనంలో వెల్లడైంది.



మెదడు పనితీరుపై ప్రభావం

ప్రతిరోజూ మెదడులో కొన్ని వ్యర్థ కణాలు పెరుగుతాయని, నిద్రపోయినప్పుడు అవి తొలగిపోతాయని ప్రొఫెసర్ షేన్ ఓమారా పేర్కొన్నారు. అందుకే సరిపడ నిద్రలేకపోతే ఆ వ్యర్థ కణాలు మెదడులో పేరుకుపోతాయని, ఆ పరిస్థితి అలానే కొనసాగితే మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.

ఎక్కువ నిద్ర దుష్ప్రభావాల గురించి చాలా మందికి తెలియదు. కానీ అతినిద్రతో జ్ఞాపకశక్తి క్షీణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.

పని వేళల వల్ల...

షిఫ్టుల్లో పనిచేసేవారికి సమస్యలు తప్పవు. షిఫ్టుల్లో పనిచేసే వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలా తక్కువ నిద్రపోయే వారికి మధుమేహం, ఊబకాయం వచ్చే ప్రమాదాలున్నాయని పరిశోధకులంటున్నారు. బ్రిటన్‌లో నిర్వహించిన ఓ అధ్యయనంలో ఇలాంటి వారు దీర్ఘకాల అనారోగ్యం పాలవుతున్నారని తేలింది.

నిద్రలేమి ప్రభావం శారీరక శ్రమతో కూడిన ఉద్యోగంలో, ఒకేచోట కూర్చొని చేసే ఉద్యోగుల విషయంలో భిన్నంగా ఉంటుందని కూడా తేలింది. ఒకేచోట కూర్చొని పనిచేసే ఉద్యోగులపై నిద్రలేమి ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి.

స్త్రీలపై...

నిద్రలేమి స్త్రీలపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉందని, అయితే వారే ఎక్కువగా నిద్రలేమితో బాధపడుతున్నారని తేలింది.

పిల్లల పెంపకం, ఉద్యోగం మహిళల నిద్రలేమికి ముఖ్య కారణాలని అంటున్నారు. కెఫిన్, మద్యం కూడా నిద్రపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నిపుణులంటున్నారు.

రాత్రివేళల్లో పార్టీల్లో, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ.. పగటిపూట ఎక్కువసేపు నిద్ర పోయినా ఆ నిద్ర రాత్రి నిద్రకు సమానమవ్వదని తెలిపారు.

స్మార్ట్ ఫోన్‌ల ప్రభావం

టీనేజర్లు రాత్రిపూట ఎక్కువగా ఫోన్‌లు చూస్తూ నిద్రకు దూరమవుతున్నారట. ఒకప్పుడు బెడ్‌రూమ్ అంటే విశ్రాంతికి మాత్రమే ఉండేది. ఇప్పుడక్కడ ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు అత్యధికంగా కనిపిస్తున్నాయి. వీటి నుంచి వెలువడే నీలి రంగు వెలుతురు కళ్లపైపడి నిద్ర రాకుండా చేస్తుందని పలు అధ్యయనాలు తెలుపుతున్నాయి.

పరిష్కారాలు

నిద్రలేమికి 'కాగ్నిటివ్ బిహేవియరల్ థెరఫీ' అంటే.. ఆలోచనా, ప్రవర్తనా విధానాన్ని మార్చే చికిత్సే పరిష్కారమని నిపుణులు అంటున్నారు. నిద్రలేమి సమస్యకు నిద్రమాత్రలు పరిష్కారం కాదని హెచ్చరిస్తున్నారు.

అంతామాయ..

(మొదటిపేజి తరువాయి)

ఆహార కల్తీ మాఫియా విజృంభిస్తోంది. నీరు, తిండి, రక్తం, పాలు, పాలపొడి, పసుపు మొదలు కారం, పండ్లు, శీతల పానీయాలతోపాటు వంటనూనెల దాకా అన్నింటా పెచ్చరిల్లుతున్న కల్తీ దందా ప్రజారోగ్యాన్ని కుళ్లబొడుస్తోంది. చట్టాలు ఉన్నా వాటిని సరిగా అమలు చేయకుండా.. తూతూమంత్రంగా కొనసాగుతున్న దాడులు, మోసగాళ్లకు శిక్షలు పెద్దగా పడకపోవడంతో నగరంలో నలుమూలలా కల్తీ మాఫియా పెరుగుతోంది. రసాయనాలు కలగలసిన కల్తీ వస్తువులతో జనం కడుపులో విషం నింపుతున్నారు. పాలల్లో కల్తీ పసిబిడ్డల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతుండగా.. ఎక్స్‌పైరీ వస్తువులు, రసాయనాల వినియోగం నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తోంది. నూనెలు తదితరాల కల్తీ క్యాన్సర్లు, పేగుల్లో పుండ్లకు కారణభూతమవుతోంది. వీటి వెనుక పెద్ద పెద్ద తలకాయల హస్తం ఉండటం.. రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉండటంతో అధికారులు చూసీచూడనట్టుగా వదిలేస్తున్నారు. చిన్న చిన్న వారిపై దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

గరంమసాల నుంచి నూనెవరకు

గరం మసాల నుంచి నూనె వరకు ప్రతొక్కటీ కల్తీ చేస్తున్నారు. జంతువుల కొవ్వు, కళేబరాల నుంచి తీసిన నూనె లీటర్ రూ.50 నుంచి రూ.70 ధరకు విక్రయిస్తున్నారు. దానిని ప్యూరిఫై చేసి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. చిన్న హోటల్ నుంచి ఓ మోస్తరు పెద్ద హోటళ్లకు దీన్ని సరఫరా చేస్తున్నారు. హోటళ్లకు వచ్చే వినియోగదారులకు అనుమానాలు రాకుండా నిర్వాహకులు అసలైన నూనె సగం, నకిలీ నూనె సగం వాడుతుంటారు. డబ్బాలలో నింపి విక్రయిస్తుండటంతో కొందరు మంచి నూనెగా భావించి కొంటున్నారు. నకిలీ నూనె పామాయిల్‌లా తెల్లగా గడ్డకట్టి ఉంటుంది. నూనె దురాస్వన వస్తే అది కచ్చితంగా నకిలీదేనని చెప్పొచ్చు. డాల్డాలా ఉండే ఈ నకిలీ ఆయిల్ అసలు డాల్డా, పామాయిల్ కరిగే సమయం కంటే ఆలస్యంగా కరుగుతుంది. ఈ నూనెలు వాడిన ఆహారం తింటే భవిష్యత్‌లో గుండె, ఊపిరితిత్తులు, కాలేయంపై ప్రభావం పడుతుంది.

ఐదు రోజుల్లో మూడు కేసులు

ప్రముఖ కంపెనీలకు చెందిన టీపొడర్లు, వాషింగ్ పౌడర్ల పేరుతో నకిలీ వస్తువులు తయారీ చేస్తూ దుకాణదారులకు సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను గత శనివారం సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2కోట్ల విలువైన కోకోనట్ ఆయిల్, టీ పౌండర్, లైజాల్, హార్పిక్, ఎవరెస్ట్ తదితర కంపెనీలకు చెందిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గడువుతీరిన రసాయనాలతో బూందీ, మిక్చర్ తయారీ చేస్తూ మార్కెట్‌లో సరఫరా చేసిన నిందితుడిని గత సోమవారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అరెస్టు చేశారు. తాజాగా నగరంలో సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నకిలీ అల్లం పేస్టు తయారీదారులు నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.5లక్షల విలువగల అల్లంపేస్ట్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

సులువుగా సంపాదన కోసం

కష్టపడకుండానే సులువుగా డబ్బులు సంపాదించాలన్న దురాలోచనతో అన్నిటినీ కల్తీ చేస్తున్నారు. పాడుబడ్డ కార్ఖానా, గోదాంను అడ్డాగా చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తున్నారు. ఇంకొందరు కుటీర పరిశ్రమలాగా ఏకంగా ఇంట్లోనే తయారు చేస్తున్నారు. గడువుతీరిన వాటిని తీసుకొచ్చి కొత్తగా ప్యాక్ చేసి సరఫరా చేస్తున్నారు. బెల్లంతో పానకం తయారు చేసి వాటిలో కెమికల్స్ కలిపి తేనెగా అమ్ముతున్నారు. డాల్డా, పామాయిల్, నకిలీ నెయ్యి తయారు చేస్తూ స్థానిక కిరాణ జనరల్ స్టోర్స్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. డేట్ అయిపోయిన మందులను కూడా.. వాటిపై స్టిక్కర్స్ తొలగించి కొత్త వాటిగా మార్పు చేసి మెడికల్ షాపుల్లో అమ్ముతున్న వైనాలు జరుగుతున్నాయి. కల్తీ అయిన ఆహార పదార్థాలను తినకూడదని వైద్యాధికారులు చెబుతున్నా.. సూచనల వరకే పరిమితమవుతున్నాయి. దీన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటే తప్ప ఇలాంటి కల్తీలను అరికట్టడం సాధ్యపడదని విద్యావేత్తలు అంటున్నారు.

శాంతిభద్రతలపై కేంద్రం పెత్తనమేంది?

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వం అనుమతి లేకుండా ఎన్ఐఏ సోదాలు చేయకూడదు, కేసులు పెట్టకూడదు అని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వేణుగోపాల్ ఇంటిపై ఫిబ్రవరి ఎనిమిదో తేదీన ఎన్ఐఏ దాడి చేసి, అతని సెల్ ఫోన్ ఎత్తుకుపోయిన నేపథ్యంలో 'జర్నలిస్టులపై ఎన్ఐఎ దాడులను ఖండించండి' అనే పేరుతో వీక్షణం కలెక్టివ్ ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..పాలకుల లోపాలను ఎత్తిచూపుతూ మెరుగైన సమాజ నిర్మాణానికి సూచనలు చేసే జర్నలిస్టులపై ఎన్ఐఏ దాడులు చేయడం సరిగాదన్నారు. పాలకపక్షాలను ప్రశ్నిస్తే దేశద్రోహులని ముద్ర వేస్తారా? అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ హరగోపాల్, వేణుగోపాల్‌పై కేసులను ఎత్తివేయించాలనే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.. పౌరహక్కుల నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తున్నదనీ, వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నదని విమర్శించారు. చివరకు జర్నలిస్టుల భావప్రకటనా స్వేచ్ఛ మీదా దాడి చేస్తున్నారనీ, వీటిని సమాజంపై దాడిగా చూడాలని చెప్పారు. ప్రత్యామ్నాయ భావజాల విస్తరణకు ఫాసిజం అంగీకరించదనీ, అందులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీక్షణం సంపాదకుడితో పాటు అనేక మంది మీద గత ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలనీ, ఉపా వంటి అక్రమ చట్టాలను ఉపయోగించవద్దని సూచించారు. రాజ్యాంగ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్ఐఏను రాష్ట్రాల్లోకి చొరబడకుండా అడ్డుకోవాలని పౌరసమాజానికి పిలుపునిచ్చారు. ఆంధ్రజ్యోతి పత్రిక సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒకప్పుడు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించే వెసులుబాటు ఉన్న ఏకైక వృత్తిగా ఉండిన జర్నలిజం పదేండ్లల్లో ఆ స్థానాన్ని పోగొట్టుకున్నదన్నారు. విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టు సిద్దిఖీ కప్పన్‌ను తప్పుడు కేసులో ఏండ్ల తరబడి జైలులో నిర్బంధించిన పరిణామాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాలకులు జర్నలిస్టుల విశ్వసనీయతను పోగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారనీ, అందులో భాగంగానే దాడులు, తప్పుడు కేసుల బనాయింపులు జరుగుతున్నాయని చెప్పారు. సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ..రాష్ట్ర జాబితాలోని శాంతిభద్రత విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ఇది సమాఖ్య స్ఫూర్తిని అవమానించడమేనన్నారు. టెర్రరిస్టులపై పెట్టాల్సిన కేసులను జర్నలిస్టులపై ఎందుకు మోపుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. వీక్షణం సంపాదకుడిపై కేసు, దాడులనేవి పాలకులందరిలోనూ పెరిగిపోతున్న అసహనానికి నిదర్శనమన్నారు.

వారు భిన్నాభిప్రాయాలను సహించలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. భీమాకోరేగావ్ లాంటి హాస్యాస్పద కేసు ప్రపంచ చరిత్రలో ఎక్కడా నమోదు కాలేదని విమర్శించారు. సీనియర్ జర్నలిస్టు కల్హారి భాస్కరం మాట్లాడుతూ.. వేణుగోపాల్‌ను సొంతిటిలో నాలుగుగంటల పాటు ఎన్ఐఏ వేధించడాన్ని ఖండించారు. నేడు దేశంలో పౌరుల హక్కులపై దాడి జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొన్ని వందల మంది మీద ఇటువంటి తప్పుడు కేసులు బనాయించిందనీ, కొత్త ప్రభుత్వం ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటున్నది గనుక ఆ కేసులన్నింటినీ సమీక్షించి, ఉపసంహరించుకోవాలని కోరారు. ఎ.నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనం సాక్షి ఎడిటర్ ఎం.రహమాన్, జర్నలిస్టు సంఘం నాయకులు మారుతీసాగర్, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటిపేజి తరువాయి)

ఎంపిక చేశామని వివరించారు. నల్లగొండ, మెదక్, జనగామ, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాల్లో ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు వెళ్లి పరీక్షను పరిశీలించారని తెలిపారు. ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష కొనసాగిందని పేర్కొన్నారు. గురువారం నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. వారికి సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష ఉంటుంది.

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మొబైల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల వద్ద అనుమతించొద్దని కోరారు.

2029లో జమిలి ఎన్నికలు..!

(మొదటిపేజి తరువాయి)

అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. జస్టిస్ (రిటైర్డ్) రీతు రాజ్ అవస్తీ ఆధ్వర్యంలోని కమిషన్, ఏకకాల ఎన్నికలపై "కొత్త అధ్యాయం, భాగాన్ని" జోడించడానికి రాజ్యాంగంలో సవరణను సిఫారసు చేస్తుందని తెలిపాయి. 19వ లోక్‌సభకు ఎన్నికలు జరగనున్న 2029 మే-జూన్‌లో మొదటి ఏకకాల ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా వచ్చే ఐదేండ్లలో శాసన సభల నిబంధనలను "మూడు దశల్లో" సమకాలీకరించాలని కూడా ప్యానెల్ సిఫారసు చేస్తోంది.

రాజ్యాంగంలోని కొత్త అధ్యాయంలో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీలు, మునిసిపాలిటీలకు "ఏకకాల ఎన్నికలు", "ఏకకాల ఎన్నికల సుస్థిరత", "కామన్ ఎలక్టోరల్ రోల్"కు సంబంధించిన అంశాలు ఉంటాయి. సిఫార్సు చేయబడిన కొత్త అధ్యాయం రాజ్యాంగంలోని అసెంబ్లీ నిబంధనలతో వ్యవహరించే ఇతర నిబంధనలను భర్తీ చేసే అధికారం కలిగి ఉంటుంది.

సమావేశాల నిబంధనలు సమకాలీకరించబడే ఐదేండ్ల వ్యవధి మూడు దశల్లో విస్తరిస్తుంది. మూడు లేదా ఆరు నెలల కాలవ్యవధిని కొన్ని నెలలు కుదించాల్సిన రాష్ట్రాల అసెంబ్లీలతో మొదటి దశ ఉంటుందని కమిషన్ సిఫార్సు చేస్తుంది. అవిశ్వాసం కారణంగా ప్రభుత్వం పతనమైతే లేదా హంగ్ ఏర్పడితే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడిన "ఐక్య ప్రభుత్వాన్ని రాజ్యాంగాన్ని కమిషన్ సిఫారసు చేస్తుంది. ఐక్య ప్రభుత్వ ఫార్ములా పని చేయని పక్షంలో, మిగిలిన సభ వ్యవధిలో తాజా ఎన్నికలు నిర్వహించాలని లా ప్యానెల్ సిఫారసు చేస్తుంది. లా కమిషన్‌తో పాటు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి కమిటీ కూడా రాజ్యాంగాన్ని, ప్రస్తుత చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను మార్చడంతో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, మునిసిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు ఎలా నిర్వహించవచ్చనే దానిపై నివేదికను రూపొందిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్-మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలతో పాటు, కనీసం ఐదు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్ రాష్ట్రాలకు ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది బీహార్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ 2026లోనూ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ మరియు మణిపూర్‌లకు 2027లో ఎన్నికలు జరగనున్నాయి. 2028లో త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, కర్ణాటక, మిజోరాం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ వంటి తొమ్మిది రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరగవచ్చు.

రోడ్డున పడిన నేతన్న

(మొదటిపేజి తరువాయి)

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. 70శాతానికి పైగా మరమగ్గాలు ఆగిపోయాయని, నేత కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాధర్నాలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, నేత కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జార్ఖండ్‌లో ఘోర రైలు ప్రమాదం

రాంచీ: జార్ఖండ్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్ దాటుతున్న వ్యక్తులను బెంగళూరు -భాగల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 12 మంది చనిపోయినట్టు సమాచారం. ఇప్పటివరకు ముగ్గురి మృతదేహాలను గుర్తించారు. ప్రమాదం జరిగిన చోట చీకటిగా ఉండటంతో.. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని రైల్వే అధికారులు తెలిపారు. అనసోల్ పరిధి జంతారా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్రమత్తమైన సిబ్బంది ఘటనాస్థలానికి వైద్య బృందాలను, అంబులెన్స్‌లను తరలించారు. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

నేడే డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటిపేజి తరువాయి)

భర్తీ చేయనుంది. అయితే స్పెషల్ టీచర్ పోస్టులు 1,523 ఉన్నాయి. అందులో 507 పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. మిగిలిన 1,016 పోస్టులను నేరుగా భర్తీ చేస్తారు. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) 2,849 పోస్టులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) 7,304 పోస్టులు, పండితులు 727 పోస్టులు, పీఈటీలు 182 పోస్టులున్నాయి. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 2017, అక్టోబర్ 21న ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) నోటిఫికేషన్‌ను మొదటిసారి జారీ చేసింది. ఆ నియామకాల ప్రక్రియ దాదాపు పూర్తయ్యింది. మళ్లీ గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రెండోసారి నోటిఫికేషన్‌ను విడుదల అయ్యింది. అదనంగా మరిన్ని పోస్టులను కలిపి కొత్తగా నోటిఫికేషన్‌ను విద్యాశాఖ గురువారం జారీ చేయనుంది.

మేలో డీఎస్సీ రాతపరీక్షలు?

డీఎస్సీ రాతపరీక్షలు మేలో నిర్వహించే అవకాశముందని విశ్వసనీయంగా తెలిసింది. వచ్చేనెలలో పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఏప్రిల్‌లో పోలింగ్ ఉంటుంది. మే రెండో వారం వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో మే మూడో వారం లేదా నాలుగో వారంలో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించే అవకాశమున్నది. ఇంకోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం డీఎస్సీ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. అయితే ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని అభ్యర్థులు కోరుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. గురువారం విడుదల చేసే నోటిఫికేషన్‌లో స్పష్టత ఇవ్వనుంది.

డీఎస్సీ వివరాలు

కేటగిరీ	పోస్టులు
స్కూల్ అసిస్టెంట్	2,849
ఎస్జీటీ	7,304
పండితులు	727
పీఈటీలు	182
మొత్తం	11,062

మార్చి 4,5 తేదీల్లో రాష్ట్రానికి ప్రధాని రాక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసేందుకు, బహిరంగసభల్లో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మార్చి నాలుగు, ఐదు తేదీల్లో తెలంగాణకు రానున్నారు. నాలుగోతేదీన ఉదయం 10:20 నిమిషాలకు నాగపూర్ నుంచి ఆదిలాబాద్‌కు హెలిక్యాప్టర్ ద్వారా రానున్నారు. 11:15 నుంచి 12 గంటల వరకు బహిరంగసభలో పాల్గొంటారు. ఆ వెంటనే తమిళనాడుకు వెళ్లి రాత్రికి హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. నాలుగో తేదీ రాత్రి రాజ్‌భవన్‌లో బసచేస్తారు. ఐదో తేదీన ఉదయం సంగారెడ్డిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో, 11:30 నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

ఇషాన్, శ్రేయస్‌పై బిసిసిఐ కొరడా

- వార్షిక కాంట్రాక్టుల పొడిగింపునకు 'నో' ● యువ క్రికెటర్లకు పెద్దపీట

ముంబయి: భారత క్రికెట్ బోర్డు(బిసిసిఐ) శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లపై కొరడా ఝుళిపించింది. 2023-24 సీజన్‌కు సీనియర్ క్రికెటర్ల వార్షిక ఒప్పందాలను బిసిసిఐ బుధవారం ప్రకటించగా.. అందులో వీరిద్దరికీ చోటు దక్కలేదు. దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా పాల్గొనాలని బిసిసిఐ తేల్చిచెప్పినా.. వీరిద్దరూ వేర్వేరు కారణాలను సాకుగా చూపుతూ ఉండడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీంతో ఈసారి ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను కాంట్రాక్టుల నుంచి తొలగించింది. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేసిన కిషన్ తరువాత జరిగిన ఏ సిరీస్‌లోనూ పాల్గొలేదు. ఐపిఎల్ కోసం హార్దిక్ పాండ్యాతో కలసి ప్రాక్టీస్ చేశాడని వార్తలొచ్చాయి. రంజీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టు ఆడాలని బిసిసిఐ చెప్పినా ఆడలేదు. ముంబయి తరపున అస్సాంతో జరిగిన మ్యాచ్‌లో, బరోడాతో జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఆడాలని శ్రేయస్ అయ్యర్‌ను కోరినా అతడూ దూరంగా ఉన్నాడు. దీంతో అతనిపైనా వేటు పడింది. రోహిత్, కోహ్లీ, బుమ్రా, జడేజా గ్రేడ్-ఎ+లో ఉండగా.. గ్రేడ్-ఎకు రాహుల్, గిల్, సిరాజ్ పదోన్నతి పొందారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఏడాదిగా జట్టుకు దూరమైన రిషబ్ పంత్ గ్రేడ్‌లో ఉన్నాడు. టి20 స్పెషలిస్ట్ బ్యాటర్ రింకూసింగ్, తిలక్‌వర్మ కొత్తగా గ్రేడ్-సిలో చోటు దక్కించుకున్నారు. నిర్దేశించిన వ్యవధిలో కనీసం మూడు టెస్టులు కాని, 8 వన్డేలు లేదా 10 టి20లు ఆడితే వారిని కూడా గ్రేడ్‌లో చేరుస్తారు. ఇప్పటికే రెండు టెస్టులు ఆడిన ధృవ్ జురెల్, సర్ఫరాజ్ ఇంగ్లండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లోనూ ఆడితో వారి కెరీర్‌లో ఇది మూడో టెస్టు కానుంది. దీంతో వారు కూడా గ్రేడ్ జాబితాలో చేరే ఛాన్స్ ఉంది. అలాగే సెలెక్షన్ కమిటీ బౌలింగ్ కాంట్రాక్టులకు ఆకాశ్ దీప్, విజయ్‌కుమార్ వ్యాషక్, ఉమ్రాన్ మాలిక్, యశ్ దయాల్, కావేరప్పను సిఫార్సు చేసింది. ఈ కాంట్రాక్టులు అక్టోబర్ 1, 2023 నుంచి సెప్టెంబర్ 30, 2024 వరకు అమలులో ఉంటుంది. ఫాస్ట్ బౌలింగ్ కాంట్రాక్టును బీసీసీఐ కొత్తగా సిఫార్సు చేసింది. దీనిలో ఆకాశ్‌దీప్, విజయ్‌కుమార్, ఉమ్రాన్ మాలిక్, యశ్ దయాల్, విద్వాంత్ కావేరప్ప ఉన్నారు.

వార్షిక కాంట్రాక్టుల్లో ఉన్న ఆటగాళ్లు వీరే..

గ్రేడ్-ఎ+ : రోహిత్, కోహ్లీ, బుమ్రా, జడేజా

గ్రేడ్-ఎ : అశ్విన్, షమీ, సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్, హార్దిక్.

గ్రేడ్-బి : సూర్యకుమార్, పంత్, కుల్దీప్, అక్షర్, జైస్వాల్.

గ్రేడ్-సి : రింకూ సింగ్, తిలక్ వర్మ, గైక్వాడ్, శార్దూల్, దూబే, బిష్ణోయ్, జితేష్, సుందర్, ముఖేష్ కుమార్, సంజు శాంసన్, అర్షదీప్, కేఎస్ భరత్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, రజత్ పటీదార్.

జైస్వాల్ @12

కెరీర్ బెస్ట్ సాధించిన యువ ఓపెనర్
ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన నాల్గో టెస్ట్‌లో రాణించిన యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్ట్ మూడు స్థానాలను మెరుగుపర్చుకుని 12వ ర్యాంక్‌లో నిలిచాడు. నాల్గో టెస్ట్‌లో జైస్వాల్ 73, 37 పరుగులతో రాణించాడు. ఇక శుభ్‌మన్ గిల్ (38, 52 నాటౌట్), ధృవ్ జురెల్ (90, 39 నాటౌట్) ర్యాంకింగ్స్‌లో కెరీర్ అత్యుత్తమ స్థానానికి చేరుకున్నాడు. గిల్ నాలుగు స్థానాలు మెరుగుపర్చుకుని 31వ స్థానానికి.. జురెల్ 31 స్థానాలు మెరుగుపర్చుకుని 69 స్థానానికి ఎగబాకారు. ఇదే టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అజేయ సెంచరీతో కదంతొక్కిన ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని మూడో స్థానానికి చేరుకోగా.. న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. భారత్ నుంచి టాప్-10లో విరాట్ కోహ్లీ ఒక్కడే చోటు దక్కించుకున్నాడు. అయితే విరాట్ ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌కు దూరంగా ఉండటంతో అతని ర్యాంక్ ఏడు నుంచి తొమ్మిదో స్థానానికి పడిపోయింది. నాలుగో టెస్ట్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీ చేసినప్పటికీ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఓ స్థానాన్ని కోల్పోయి 13వ ప్లేస్‌కు పడిపోయాడు. బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఈ విభాగంలో చెప్పుకోదగ్గ మార్పులేమీ జరగలేదు. భారత బౌలర్లు బుమ్రా, అశ్విన్, జడేజా ఒకటి, రెండు, ఆరు స్థానాల్లో కొనసాగుతుండగా.. రబాడ, కమిన్స్, హాజిల్‌వుడ్ మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. మరో భారత స్పిన్నర్ కుల్దీప్ రాంచీ టెస్ట్‌లో మెరుగైన ప్రదర్శన కారణంగా 10 స్థానాలు మెరుగపర్చుకుని కెరీర్ అత్యుత్తమ 32వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత్‌తో నాలుగో టెస్ట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఇంగ్లండ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఏకంగా 38 స్థానాలు మెరుగుపర్చుకుని 80వ ర్యాంక్‌కు ఎగబాకాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లోనూ పెద్దగా మార్పులేమీ జరగలేదు. భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, అశ్విన్ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతుండగా.. ఇంగ్లండ్ జో రూట్ మాత్రం మూడు స్థానాలు మెరుగుపర్చుకుని నాలుగో ప్లేస్‌కే చేరాడు.

లండన్‌కు కెఎల్ రాహుల్

ఇంగ్లండ్‌తో ఐదో టెస్టుకూ దూరం




ముంబయి: టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ ఇంగ్లండ్‌తో ఐదో టెస్టుకూ దూరమయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని కెఎల్ రాహుల్‌ను చికిత్స నిమిత్తం లండన్‌కు వెళ్లనుండడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆడిన రాహుల్.. రెండు ఇన్నింగ్స్‌లో 108 పరుగులు చేశాడు. ఆ మ్యాచ్ సందర్భంగా తొడకండరాలు పట్టేయడంతో ఆ తర్వాత టెస్ట్‌లకు దూరమయ్యాడు. ఈ క్రమంలో బిసిసిఐ వైద్య బందం పర్యవేక్షణలో చికిత్స పొందిన కేఎల్ రాహుల్ పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో మిగిలిన మూడు టెస్టులకు అందుబాటులో లేకుండా పోయాడు. ధర్మశాల వేదికగా జరుగనున్న ఆఖరి మ్యాచ్‌లోనైనా అతడు మైదానంలో దిగుతాడని భావించగా.. గాయం మళ్లీ తిరగబెట్టినట్లు తెలుస్తోంది. రాహుల్ సమస్య ఏమిటో బీసీసీఐ వైద్య బందానికి అంతుపట్టడం లేదని... ఈ నేపథ్యంలో అతడిని లండన్‌కు పంపించేందుకు బోర్డు సిద్ధమైనట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అక్కడి వైద్య నిపుణుల వద్ద ఈ కర్ణాటక బ్యాటర్ చికిత్స పొందనున్నట్లు సమాచారం.

ప్రేక్షకుల హృదయాల్లో నిలిచేలా ...



మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ నటించిన 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తుందని సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ అన్నారు. మార్చి 28న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా గురించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వరల్డ్ క్లాసిక్ మూవీ 'లారెన్స్ ఆఫ్ అరేబియా' మాదిరిగా ఈ సినిమా ఉంటుందని అన్నారు. మార్చి 10న ఆడియో విడుదల పెద్దఎత్తున చేస్తామని నిర్మాతలు ప్రకటించారు. హాలీవుడ్ నటుడు జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కెఆర్ గోకుల్, అరబ్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలకపాత్రల్లో నటించారు. బెన్యామిన్ రాసిన 'గోట్ డేస్' నవల ఆధారంగా ఈ సినిమాను డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.

నవచిత్రం



త్వరలో తాప్సీ వివాహం



హీరోయిన్ తాప్సీ త్వరలోనే వివాహం చేసుకోబోతున్నట్లుగా సమాచారం. ఢిల్లీకి చెందిన తాప్సీ 'ఝుమ్మంది నాదం' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఇక్కడే కొన్ని సినిమాల్లో నటించారు. అనంతరం బాలీవుడ్‌కు వెళ్లి అక్కడ రాణించారు. డెన్మార్క్ బ్యాడ్మింటెన్ ప్లేయర్ మథియస్ బోతో, తాప్సీ ప్రేమించుకుంటున్నారు. గతేడాది ఈ విషయాన్ని ఆమె అధికారికంగా ప్రకటించారు. త్వరలోనే రెండు కుటుంబాల సమక్షంలో ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం జరగబోతుందని సమాచారం.

నేడు శ్రీవిష్ణు సినిమాకు నామకరణం

హీరోగా శ్రీ విష్ణుతో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఓ కొత్త సినిమాకు శ్రీకారం చుట్టింది. నిర్మాత టిజి విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. దీనికి సంబంధించిన నామకరణం ఈవెంట్ పోస్టర్‌ను చిత్ర ప్రతినిధులు విడుదల చేశారు. గురువారం శ్రీవిష్ణు పుట్టినరోజును పురస్కరించుకుని సినిమా పేరు ప్రకటించబోతున్నారు.

2న వ్యూహం విడుదల

తాను తీసిన 'వ్యూహం' సినిమా మార్చి 2న విడుదల కానుందని దర్శకుడు రాంగోపాల్ వర్మ తెలిపారు. తొలుత ఈనెల 25న విడుదల చేయాలని భావించామని, సాంకేతిక కారణాలతో మార్చి 1కి వాయిదా వేశామని తెలిపారు. అయితే ఇప్పుడు ఒకరోజు ఆలస్యంగా మార్చి 2వ తేదీన విడుదల చేస్తున్నామని చెప్పారు. 'పట్టు వదలని విక్రమార్కుడిని' అనే క్యాప్షన్‌తోపాటు సెన్సార్ సర్టిఫికెట్‌ను చేతిలో పట్టుకుని ఉన్న ఫొటోను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. వ్యూహం సినిమా విడుదలను నిలిపేయాలని కోరుతూ నారా లోకేష్ తెలంగాణా హైకోర్టును పిటిషన్ వేయటంతో ఇప్పటివరకూ వాయిదా పడుతూ వచ్చింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా శపథం కూడా రానుంది.



దాశరధికి యూత్ ఐకాన్ అవార్డు



క్యారెక్టర్ ఆర్టిస్ట్ దాశరథి నరసింహన్‌కు అమైది తమిళ్ వర్సిటీ యూత్ ఐకాన్ అవార్డు లభించింది. నౌకాదళంలో పనిచేసిన ఆయన సినిమాలపై ఉన్న ఆసక్తితో 2016లో చిత్రరంగ ప్రవేశం చేశారు. వెంకటేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన 'చెన్నై 600028-2' చిత్రంలో నటించారు. బ్యాడ్‌బాయ్స్ బృందంలో ఒకరిగా నటించారు. తర్వాత 'కణ', 'ఆర్యే నగర్', '100' చిత్రాల్లో కీలకపాత్రలు పోషించారు. రజనీకాంత్ అతిథి పాత్రలో పాత్రలో నటించిన 'లాల్ సలామ్' చిత్రంలో విష్ణు విశాల్‌కు మిత్రుడిగా నటించారు. ప్రస్తుతం అజిత్ హీరోగా నటిస్తున్న 'విడాముయర్చి' చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

ఎన్.శంకర్ పర్యవేక్షణలో మూడు వెబ్ సిరీస్



గతంలో అభ్యుదయ సినిమాలు తీసిన దర్శకుడు ఎన్.శంకర్ తాజాగా నిర్మాత, దర్శకత్వ పర్యవేక్షణలో మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లు తీయబోతున్నారు. ఎన్‌కౌంటర్, శ్రీరాములయ్య, జయం మనదేరా, ఆయుధం, భద్రాచలం, జై బోలో తెలంగాణా వంటి సినిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. తాజాగా ఎస్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో బ్యానర్ స్థాపించారు. తానే నిర్మాతగా, దర్శకత్వం వహిస్తూ 'తెలంగాణా పోరు', మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్' వంటి పేర్లతో వెబ్ సిరీస్ తీయబోతున్నట్లుగా శంకర్ ప్రకటించారు.

పేదలకు వైద్య సేవలు చేరువవ్వాలి

- టెక్నాలజీని మరింత అభివృద్ధి చెయ్యాలి
- రోగ నిర్ధారణ వేగంగా జరగాలి
- బయోఏసియా సదస్సులో గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఇప్పటికీ అనేక రోగ నిర్ధారణ సేవలు అందుబాటులో లేవని గవర్నర్ తమిళిసై అన్నారు. వైద్య రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీ మరింత అందుబాటులోకి రావాలని ఆశించారు. బుధవారం బయోఏసియా కాన్ఫరెన్స్‌కు తమిళిసై హాజరై.. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఉత్తమ స్టార్టప్‌లకు అవార్డులను అందించారు. అనంతరం సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ.. గ్లోబల్ బయోఏసియా కాన్ఫరెన్స్‌కు రావడం సంతోషకరంగా ఉందన్నారు. 20 ఏండ్ల క్రితం దీన్ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతో పురోగతి కనబడుతోందన్నారు. గ్రామీణ ప్రజలు, పేద వర్గాలకు ఉపయోగపడేలా బయో సైన్స్ సంస్థలు కృషి చేయాలన్నారు. కాగా.. పేదలకు ఇప్పటికీ అల్ట్రా సౌండ్ లాంటి స్కానింగ్ పరికరాలు అందుబాటులోకి రాలేదన్నారు. కొన్ని వర్గాలకు స్కానింగ్ ధరలు ఇప్పటికీ భారంగానే ఉన్నాయన్నారు. హెచ్చు ధరల వల్ల అనేక మంది వైద్యానికి దూరం అవుతున్నారని పేర్కొన్నారు. దీన్ని అధిగమించడానికి ఫార్మా కంపెనీలు, బయోసైన్స్ కంపెనీలు కృషి చేయాలన్నారు. 20 ఏండ్లకు ఇప్పటికీ అల్ట్రాసౌండ్ లాంటి సేవలు కొంత చౌకగా, అందుబాటులోకి వచ్చాయంటే అది ఫార్మా కంపెనీల చొరవేనని అన్నారు. వ్యాక్సిన్ల తయారీకి హైదరాబాద్‌గా హబ్‌గా ఉండటం గర్వకారణమన్నారు. కోవిడ్ సమయంలో దేశీయంగా.. అందులోనూ హైదరాబాద్‌లో తయారయిన వ్యాక్సిన్‌ను తాను తీసుకున్నానని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. కృత్రిమ మేధా (ఏఐ) అందుబాటులోకి వచ్చిన తర్వాత రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించే శక్తి 20 రెట్లు మెరుగయ్యిందన్నారు. రోగనిర్ధారణపై ప్రజల్లో అవగాహన పెరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న బయో కంపెనీలు, శాస్త్రవేత్తల పరిశోధనలను గవర్నర్ ప్రశంసించారు. ఈ సదస్సులో వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పెషల్ సెక్రటరీ బిపి ఆచార్యా, ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ పాల్గొన్నారు.



లైఫ్ సైన్స్‌లో 50వేల మంది నిపుణులు : మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

వచ్చే ఐదారేండ్లలో బయో సైన్స్ రంగంలో 50,000 మంది నిపుణులు అవసరం అవుతారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం ఆయన బయోఏసియా కాన్ఫరెన్స్‌లో సెంటర్ ఫర్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సి4ఐఆర్)ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బయోసైన్స్‌లో నిపుణులను తయారు చేయడానికి గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. స్థానిక గ్రాడ్యుయేట్లకు నైపుణ్యం కల్పించడం ద్వారా బలమైన శ్రామికశక్తిని విస్తరించాలని నిర్దేశించుకున్నామన్నారు.

హిమచల్‌లో వికటించిన ఆపరేషన్ కమలం

- రాష్ట్రంలో ముగిసిన రాజకీయ సంక్షోభం
- పశ్చాత్తాపం వ్యక్తం చేసిన 'క్రాస్-ఓటింగ్' ఎమ్మెల్యేలు : ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుకు వెల్లడి



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో బీజేపీ నిర్వహించాలనుకున్న ఆపరేషన్ కమలం వికటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే బీజేపీ కుట్రలు ఫలించలేదు. మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మళ్లీ సొంతగూటికే చేరుకున్నారు. బీజేపీ అభ్యర్థికి ఓటు వేయడంపై పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేశారు. ఈ విషయాన్నిముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుకు బుధవారం తెలిపారు. ఎమ్మెల్యేలు క్షమించమని కూడా చెప్పారని తెలిపారు. బీజేపీ చేస్తున్న ఏ కుట్రలూ ఫలించవని.. ఐదేండ్లు పూర్తయ్యేవరకు రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. అలాగే, సీఎం పదవికి తాను రాజీనామా చేసినట్లు వచ్చిన వార్తలపైనా స్పందించారు. "కాంగ్రెస్ అధిష్ఠానం నన్నుగానీ, మరెవరినీ గానీ రాజీనామా చేయమని కోరలేదు. అలాంటిదేమీ జరగలేదు. ఇదంతా ఇక్కడి బీజేపీ నేతలు చేస్తున్న పనే. వారికి సొంత మనుషులపై నమ్మకం లేదు. సీఆర్‌పీఎఫ్, హర్యానా పోలీసుల్ని మోహరించారు. హెలికాప్టర్ కూడా వినియోగించారు" అని అన్నారు. "ఒక్క విషయం మాత్రం చెప్పదలచుకున్నా.. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు, ఎమ్మెల్యేలు మావెంటే ఉన్నారు.. ఐదేండ్ల పాటు మా ప్రభుత్వాన్ని కొనసాగించగలమని కచ్చితంగా చెప్పగలను" అని అన్నారు. ప్రజల తీర్పుపై దాడిని తాము అనుమతించబోమన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి మంగళవారం ఎన్నిక జరగ్గా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ వల్ల అక్కడ బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిందని బీజేపీ నాయకులు విమర్శించారు. ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్ చేశారు. కాగా, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ బుధవారం బడ్జెట్‌ను ఆమోదించింది. తరువాత స్పీకర్ అసెంబ్లీని నిరవధికంగా వాయిదా వేశారు.

సందేశ్ ఖలీ సీపీఐ(ఎం) నాయకుడ్ని హింసించిన

ఖాకీలను వెంటనే అరెస్టు చేయండి

- బెంగాల్ ప్రభుత్వంపై సీరియస్
- కామ్రేడ్ సర్దార్‌కు బేషరతుగా బెయిలు : కలకత్తా హైకోర్టు ఆదేశం
- తీర్పు పట్ల సీపీఐ(ఎం) నేత సలీం హర్షం

కొల్‌కతా: సందేశ్‌ఖలీ నియోజకవర్గానికి చెందిన సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే నిరపడా సర్దార్‌కు కలకత్తా హైకోర్టు మంగళవారం బెయిలు మంజూరు చేసింది. ఉత్తర పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖలిలో అల్లర్లకు కారణమయ్యారని ఆరోపిస్తూ ఈ నెల 11న సర్దార్‌పై బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వం అక్రమ కేసు బనాయించింది. సామూహిక లైంగికదాడి కేసులో ప్రస్తుతం కస్టడీలో ఉన్న తృణమూల్ నాయకుడు భాను మండల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీపీఐ(ఎం) నాయకునిపై కేసు పెట్టారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సీపీఐ(ఎం) నాయకుడ్ని అమానుషంగా కొట్టడం, హింసించడం వంటివి చేయడం చాలా సిగ్గు చేటు అని వ్యాఖ్యానించింది. 17 రోజులుగా ఆయనను హింసించిన పోలీస్ అధికారులను వెంటనే అరెస్టు చేయాలని కోర్టు ఆదేశించింది.

సర్దార్‌పై ఫిర్యాదు ఫిబ్రవరి 10న రాగా, అంతకు ముందే పోలీసులు ఎఫ్‌ఐఆర్‌ను ఎలా పెట్టారని కోర్టు ప్రశ్నించింది. సందేశ్‌ఖలీ ప్రజల హక్కుల కోసం సాహసోపేతంగా పోరాడిన కామ్రేడ్ సర్దార్‌కు మేము విప్లవాభినందనలు తెలియజేస్తున్నామని న్యాయమూర్తులు తెలిపారు. సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యేపై తప్పుడు కేసు బనాయించి అరెస్టు చేసిన రాష్ట్ర పోలీసులను, టిఎంసి నాయకత్వాన్ని కోర్టు తీవ్రంగా మందలించింది.కామ్రేడ్ సర్దార్‌కు బేషరతుగా బెయిలు మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులిచ్చింది.

సర్దార్‌కు బెయిల్ మంజూరు చేస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం స్వాగతించారు. హైకోర్టు తీర్పు అనంతరం సలీం మాట్లాడుతూ, సర్దార్‌పై తప్పుడు కేసు పెట్టి అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదు చేయకముందే సర్దార్‌పై ఎఫ్‌ఐఆర్ దాఖలు చేశారు, పోలీసులు వ్యవహరించిన తీరుపై హైకోర్టు తీవ్ర విమర్శలు చేసింది. ఈ పోలీసు అధికారులందరినీ ఎందుకు అరెస్టు చేయరు అని జస్టిస్ ప్రశ్న లేవనెత్తారు. దీనికి తృణమూల్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తణమూల్ నేతలకు, మంత్రులకు, దొంగలకు, దొంగలకు పోలీసులు కాపలా కాస్తూ పడవ, లాంచీల్లో తీసుకెళ్తున్నారు, మరోవైపు ప్రజల హక్కులను కాపాడడం కోసం ఆందోళనలు, నిరసనలు చేస్తున్న వారిని అరెస్టు చేసిజైలులో పెడుతున్నారని సలీం విమర్శించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెండింగ్ జీతాలను చెల్లించాలి

- ఎక్స్ వేదికగా రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఆచరణలో మాట తప్పిందని విమర్శించారు. 'గతేడాది డిసెంబర్ నెలకు సంబంధించి 10,632 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు, జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి 12,660 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అందలేదు. ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట ఛార్జీలు, కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని ఎక్స్ వేదికగా స్పందించారు.

ఇచ్చిన మాట..చెప్పిన పథకం అమలే ధ్యేయం

ప్రాజెక్టుల దుస్థితికి కాళేశ్వరమే నిదర్శనం

- అధికారులు, వ్యవస్థల కంటే ప్రజల్లో ఉండటమే ఇష్టం : మాదిరిపురం సభలో మంత్రి పొంగులేటి



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఇచ్చిన మాట.. చెప్పిన పథకం అమలే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టుల దుస్థితికి కాళేశ్వరమే నిదర్శనమని, పైగా సిగ్గూ శరం లేకుండా ప్రాజెక్టులు కట్టామని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. తన చుట్టూ ఉండే అధికారులు, వ్యవస్థల కంటే ప్రజల్లో ఉండటమే తనకు ఎక్కువ ఇష్టమని తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగింటిని అమలు చేశామని చెప్పారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో తప్పులను మండల కార్యాలయాల్లో సరిచేసుకోవచ్చని సూచించారు. 200 యూనిట్లలోపు బిల్లు వచ్చే వారందరికీ ఇక కరెంట్ ఉచితమేనని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తెచ్చి రాజధాని చుట్టూ భూములను కొల్లగొట్టిందన్నారు. చిన్నచిన్న సమస్యలనూ పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని, లక్షలాది అర్జీలను పట్టించుకోలేదన్నారు. త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని చెప్పారు. మరో వారం పది రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానన్నారు. తాను హైదరాబాద్‌లో ఉన్నా.. అదీ రాష్ట్ర ప్రజల పని నిమిత్తమే అని వివరించారు. సభలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, ఎంపీపీ బాణోత్ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి చరణ్‌రెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు

మంత్రి దనసరి అనసూయ సీతక్క



నవతెలంగాణ - ములుగు

మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలియజేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు, మీడియా ప్రతినిధులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభినందనలు తెలిపారు. బుధవారం ములుగు జిల్లా బండారుపల్లి గిరిజన భవన్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్‌తో కలిసి మీడియా ప్రతినిధుల కృతజ్ఞతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జాతర విజయవంతంలో ప్రతి ఒక్కరి అనుభవాల అనుసారం పుస్తక రూపంలో పొందుపరిచి లోపాలను పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీడియా ప్రతినిధుల సలహాల మేరకు జాతర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు.

ములుగు కేంద్రంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి గిరిజన యూనివర్సిటీ తరగతులు, జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్లు ప్రారంభిస్తామని అన్నారు. గోదావరి నది జలాలు రామప్ప సరస్సు నుంచి లక్నవరం సరస్సులోకి మళ్లించే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ.. జాతర విజయవంతంలో కీలకపాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, దేవాదాయశాఖ అధికారి రాజేందర్, పౌర సంబంధాలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండీ రఫీక్, డీఎస్పీ రవీందర్, తహసీల్దార్ విజయభాస్కర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.